Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 179 Issue No : 179 | గురువారం Thursday | జూన్ 11, 2026 11 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



ప్రమాదవశాత్తు పేలిన

## గ్రెనేడ్..

**ఇద్దరు సైనికులు దుర్మరణం**

జమ్మూకాశ్మీర్ : ప్రమాదవశాత్తు గ్రెనేడ్ పేలి ఇద్దరు సైనికులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్లోగల కమాల్‌కోట్ సైనిక శిబిరంలో మంగళవారం చోటుచేసుకుంది. అధికారిక వర్గాల కథనం ప్రకారం.. శిబిరంలోని సైనికులు ఆయుధ పరికరాలను ఒకరి నుంచి మరొకరికి అప్పగిస్తున్న సమయంలో గ్రెనేడ్ అకస్మాత్తుగా పేలింది.

- మిగతా 2లో..

మృతుల కుటుంబాలకు

## కోటి పరిహారం ఇవ్వాలి



- ఆ కుటుంబంలో పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి
- లేని పక్షంలో మా ప్రభుత్వం ఏర్పడగానే మేము ఆ పని చేస్తాం
- నెల రోజుల్లోగా కోటి చొప్పున పరిహారం ఇస్తాం
- మృతుల కుటుంబాలకు రూ.1.72 కోట్లు వస్తాయని చెబుతున్నారు అది వారి హక్కు. ఇంకా వివిధ రూపాల్లో మరో రూ.1.45 కోట్లు
- అవన్నీ ఎలాగూ హక్కుగా వస్తాయి. మరి బోడి మీరిచ్చేది ఏమిటి?
- రాష్ట్ర ప్రభుత్వం తనంతట తానుగా ఏ సహాయం చేస్తోంది?
- విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడేందుకు అన్ని విధాలా కృషి చేశాం
- అందుకే ఆ 5 ఏళ్లలో ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయింది
- రెండుసార్లు ప్రధానికి లేఖ రాశాం. ప్రత్యక్షంగా విజ్ఞప్తి చేశాం
- అసెంబ్లీలో తీర్మానం కూడా చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాం స్టీల్ ప్లాంట్‌పై చంద్రబాబు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా?
- ఉంటే వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి
- చంద్రబాబు కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు శాపం
- గత మా ప్రభుత్వ హయాంలో సంస్థలో 28 వేల ఉద్యోగులు
- ఈ రెండేళ్లలో సంస్థలో 10 వేలకు పైగా ఉద్యోగులు తగ్గారు
- 6,500 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు
- బలవంతంగా వీఆర్ఎస్ ఇచ్చి 1800 మందిని పంపించేశారు మరో 2,500 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారు
- స్టీల్ ప్లాంట్‌ను కాపాడడం కోసం ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు ఉద్యోగులకు నాలుగున్నర నెలలుగా జీతాలు పెండింగ్
- ఈ రెండేళ్లలో ఏ ఒక్క ఆర్థిక, ఇతర సదుపాయం లేదు
- రూ.11,440 కోట్ల ప్యాకేజీపై గొప్పగా ప్రచారం చేశారు
- కానీ, ఒక్క రూపాయి కూడా సంస్థ బాగు కోసం పెట్టలేదు : వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఆ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కూడా ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఒకవేళ చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఆ పని చేయకపోతే, కొంచెం ఓపిక పట్టాలని, దేవుడి దయ వల్ల తమ ప్రభుత్వం ఏర్పడగానే, నెల రోజుల్లో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇస్తామని ఆయన వెల్లడించారు.

2 లో



అత్యధిక కాలం ప్రధానిగా

## మోడీ

**ముర్ము శుభాకాంక్షలు**

న్యూఢిల్లీ : జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును ప్రధాని మోడీ బ్రేక్ చేశారు. ప్రధానిగా నెహ్రూ 4,398 రోజులు కొనసాగారు. ప్రధాని మోడీ 4,3999 రోజుల్ని పూర్తి చేసుకున్నారు. భారతదేశంలో అత్యధిక కాలం పాటు అవిచ్ఛిన్నంగా సేవలందించిన ఎన్నికైన ప్రధాన మంత్రిగా మోడీ నిలిచినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. వరుస ఎన్నికల్లో ఓటర్లు మోడీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఇది నిదర్శనం.

- మిగతా 2లో..

ప్రధానిగా మోదీ సరికొత్త

## చరిత్ర..

**నెహ్రూ రికార్డు బ్రేక్**

- సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానిగా మోదీ సరికొత్త రికార్డు
- జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును అధిగమించిన మోదీ
- 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్డీఏ ప్రత్యేక సమావేశం
- ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న కార్యక్రమానికి అగ్రనేతల హాజరు
- మోదీకి అభినందనగా తీర్మానం ఆమోదించే అవకాశం

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయా ల్లో ఒక అరుదైన మైలురాయిని అందుకున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు నిరవధికంగా సేవలు అందించిన ప్రధానిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. బుధవారం నాటికి ప్రధానిగా 12 ఏళ్ల (4,399 రోజులు) పదవీకాలాన్ని మోదీ పూర్తి చేసుకున్నారు.



1952లో దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగిన తర్వాత నెహ్రూ పదవీకాలాన్ని (4,398 రోజులు) ఈ పోలికకు ప్రామాణికంగా తీసుకున్నారు. ఇందిరా గాంధీ 14 ఏళ్లకు పైగా ప్రధానిగా

2 పేజీలో..



500 మీటర్ల

## లోయలోకి పడిపోయిన కారు

**నలుగురు పర్యాటకులు మృతి**

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముస్సోరి - డెహ్రాడూన్ రహదారిపై వెళుతున్న కారు అదుపుతప్పి కొల్హుఖేత్ సమీపంలో 500 మీటర్ల లోతు లోయలో పడిపోయింది. దీంతో కారులో ఉన్న ఢిల్లీ - ఎన్‌సిఆర్‌కు చెందిన నలుగురు పర్యాటకులు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితులు మారుతి సెలెరియో వాహనంలో ఉత్తరకాశీ నుండి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొండ దిగువున ఏటవాలు మార్గంలో వెళ్తున్న కారు..

- మిగతా 2లో..

కుట్రలు తప్ప జగన్‌కు అభివృద్ధి

## పట్టదు

**రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

- అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారన్న కొల్లు రవీంద్ర
- రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని వెల్లడి
- ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శ



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.


స్వామి వారి దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ విచ్చలవిడిగా వ్యవహరిస్తూ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు.

రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కొల్లు రవీంద్ర తెలిపారు. "గడిచిన రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అత్యద్భుతంగా అభివృద్ధి చేశాం. కుట్రలు, కుతంత్రాలు చేయడం తప్ప జగన్‌కు రాష్ట్ర అభివృద్ధి అస్సలు పట్టదు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారు" అని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలందరికీ వివరించబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

## దక్షిణాఫ్రికాలో దుండగులు కాల్పులు

**12 మంది మృతి**

జోహెన్నెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికాలో హత్యలు జరగడం సర్వసాధారణం. అక్కడ రోజుకు 60 హత్యలు జరుగుతాయి. అందుకే ప్రపంచంలో అత్యధిక మరణాల రేటు ఉన్న దేశంగా దక్షిణాఫ్రికా నిలిచింది.



తాజాగా మంగళవారం సాయంత్రం గుడిసెలు వేసుకుని నివశిస్తున్న వారిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటన జోహెన్నెస్‌బర్గ్‌కు తూర్పున ఉన్న క్లీవ్‌ల్యాండ్‌లో జరిగింది. అనుమానితులు తెల్లటి టయోటా క్వాంటమ్‌లో వచ్చి అకస్మాత్తుగా గుడిసెల్లో ఉండేవారిపై తుపాకులతో కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ ఘటనలో 12 మంది మృతి చెందారు. 9 మంది గాయాలపాలయ్యారు. గాయపడిన వారికి అధికారులు ఆసుపత్రిలో చికిత్సనందిస్తున్నారు. అయితే ఈ దుండగులు ఈ కాల్పులు జరగడానికి గల కారణం తెలియరాలేదని పోలీసులు

2 పేజీలో..

విధ్వంసం నుంచి వికాసం దిశగా

## రాష్ట్రం పరుగులు

- రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమంలో కూటమి
- ప్రభుత్వం కొత్త అధ్యాయం
- చంద్రబాబు విజన్, పవన్ కళ్యాణ్ సహకారం, లోకేష్ పరుగులతో రాష్ట్రం అభివృద్ధి
- పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 1,150 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులు
- హోంమంత్రి వంగలపూడి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,పాయకరావుపేట : గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, అయితే సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం దిశగా పరుగులు పెడుతోందని హోంమంత్రి వర్గాలపూడి అనిత అన్నారు. చంద్రబాబు విజన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ చురుకైన కృషితో రాష్ట్రం అభివృద్ధి మార్గంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా

- మిగతా 2లో..





చమురు మంట,

## డాలర్ దెబ్బ..

- భారీగా పతనమైన బంగారం, వెండి
- పెరుగుతున్న ముడిచమురు ధరలు, బలపడుతున్న డాలర్ ప్రధాన కారణం
- ఢిల్లీలో తులం బంగారంపై రూ. 4,300 వరకు తగ్గుదల
- అంతర్జాతీయ మార్కెట్లలోనూ పడిపోయిన పసిడి, వెండి ధరలు
- పెట్టుబడి సాధనంగా బంగారం ఆకర్షణ కోల్పోతోందన్న నిపుణులు

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం, అమెరికా డాలర్ విలువ బలపడటంతో బుధవారం దేశీయ, అంతర్జాతీయ విపణిలో బంగారం, వెండి ధరలు భారీగా క్షీణించాయి.

- మిగతా 2లో..

అమరావతిలో సెంట్రల్

## సెక్రటేరియట్

**కేంద్ర కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండేలా నిర్మాణాలు**

- రూ.2,500 కోట్లతో ఐదు ఎకరాల్లో నిర్మాణానికి అనుమతి
- 17 ఎకరాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెసిడెన్షియల్ కాంప్లెక్స్
- కేంద్ర కేబినేట్ నిర్ణయం తీసుకుందన్న మంత్రి పెమ్మసాని

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించిన వివరాల ప్రకారం, అమరావతిలో రూ.2,500 కోట్ల విలువైన సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అమరావతి నిర్మాణానికి మరింత ఊతమివ్వనుంది. ప్రణాళిక ప్రకారం 5 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 23 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో అత్యాధునిక ఆఫీస్ కాంప్లెక్స్‌ను నిర్మించనున్నారు. ఇందులో రెండు భారీ టవర్లను ఏర్పాటు చేసి వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకుని రానున్నారు.

- మిగతా 2లో..



ప్రజాభూమి

గురువారం, జూన్ 11, 2026



## సంపాదకీయం

### 370 రద్దుతో ..నెహ్రూ రికార్డును

# అధిగమించిన మోడీ !

భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే మున్నెన్నడూ చూడని ఒక అరుదైన మైలురాయి ఆవిష్కృతం అయ్యింది. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పేరిట ఏడు దశాబ్దాలుగా చెక్కుచెదరకుండా ఉన్న అత్యధిక కాలం ఎన్నికైన ప్రధాని రికార్డును ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోడీ బద్దలు కొట్టారు. ఇక ప్రధానిగా మోడీ సాధించిన విజయాలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ కూడా భారతదేశ చరిత్ర గతిని తిప్పేవని చెప్పకోక తప్పదు. ప్రధానంగా నెహ్రూ 370 ఆర్టికల్ పెట్టి కశ్మీర్‌ను ఇండియాకు దూరం చేస్తే..అదే 370ని రద్దు చేయడం ద్వారా ప్రధాని మోడీ చారిత్రక నిర్ణయం తీసుకుని, కాశ్మీర్‌ను భారత్‌లో సంపూర్ణంగా విలీనం చేశారు. అలాగే కాశ్మీర్ ఇప్పుడు సంపూర్ణంగా విలీనం కావడంతో పాటు, అక్కడ వేర్పాటువాద, ఉగ్రవాద మూకలను క్రూకటి వేళ్లతో పెరివేశారు. మోడీ ధృఢ సంకాల్పినికి...చరిత్రాత్మక నిర్ణయానికి ఇది నిదర్శనంగా చూడాలి. పటేల్ తరహాలో దేశంలో ఐక్యత సాధించే యత్నాలను నేటికీ మోడీ కొనసాగించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2014 మే 26న ప్రమాణ స్వీకారం చేసిన మోడీ.. వరుసగా మూడు సార్లు అధికారంలోకి వచ్చి, సందిగ్ధ రాజకీయ పరిస్థితులను దాటుకుంటూ సగర్వంగా 4,399 రోజులు పూర్తి చేసుకోవడం చిన్న విషయం కాదు. తద్వారా దేశ రాజకీయాల్లో ఒకే ఒక్కడుగా కొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో భారత రాజకీయాల్లో జూన్ 10, 2026 ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా నిలిచిపోనుంది. ఆ రోజుతో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ చరిత్రలోనే అత్యధిక కాలం సేవలు అందించిన నేరుగా ప్రజలు ఎన్నుకున్న ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న 12 ఏళ్ల 14 రోజుల రికార్డును ప్రధాని మోడీ అధిగమించారు. అంతేగాకుండా అందరికీ దూరంగా,అంటరాని పార్టీగా ఉన్న బిజెపిని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఘనత కూడా మోడీదని చెప్పాలి. అందుకు ఆయనకు కుడిభుజంగా పనిచేస్తున్న అమిత్ షా వ్యూహాలను కూడా తక్కువ చేయలేం. ఈ ఇద్దరి జంట దేశంలో భారతీయ జనతాపార్టీ పునాదులను బలోపేతం చేసిందనడంలో సందేహం లేదు. ఇక మోడీ తీసుకున్న నిర్ణయాల్లో మరోటి అయోధ్య సమస్యకు చెక్ పెట్టడం. రావణ కాష్టంలా ఉన్న అయోధ్య సమస్యను సుప్రీం కోర్టు ముందుంచి పరిష్కరించగలగడం చారిత్రాత్మక విజయంగా చూడాలి. కోటానుకోట్ల హిందువుల గుండెల్లో ఇది చిరస్మరణీయ నిర్ణయంగా నిలిచిపోయింది. ట్రిపుల్ తల్లాక్ వంటి అనాగరిక చట్టాలను కూడా రద్దు చేయడం ద్వారా ముస్లిం మహిళలకు అండగా నిలబడ్డారు. ప్రధానంగా ఉమ్మడి పౌరస్మృతి కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తే.. భారత్‌లో విభజన రాజకీయాలకు చెక్ పడనుంది. అలాగే మహిళా బిల్లును గట్టెక్కించే ప్రయత్నంలో ఓ అడుగు పడింది. అంతేకాకుండా అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహించేలా ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం మోడీ ప్రతిభకు నిదర్శనంగా చూడాలి. అలాగే అనేక దేశాల్లో పర్యటించి భారత్ ప్రతిభను చాటడమే గాకుండా ఆయా దేశాలతో సంబంధ బాధంవ్యాలను బలోపేతం చేయడంలో అద్భుత విజయం సాధించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రధానిగా జవహార్‌లాల్ నెహ్రూ దేశంపై తనదైన ముద్ర వేశారు. ఆయన కూడా అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. తొలి ప్రధానిగా నెహ్రూపై దేశ పునర్నిర్మాణ బాధ్యత లు పడ్డాయి. అదే స్వతంత్ర భారతాన్ని పటిష్ఠమైన పునాదులతో పదిలంగా నిర్మించడం.. అంతేకాదు పేదరికంలో మగ్గిపోతున్న, శతాబ్దాల బానిసత్వంతో ఆత్మవిశ్వాసం కోల్పోయిన జాతిని సగర్వంగా తలెత్తుకు నిలిపేలా చేయడం. ఇవి మరే ప్రధానికీ ఎప్పుడూ ఎదురుకాని కఠిన సవాళ్లు అనడంలో సందేహం లేదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్ని సమర్థంగా నిభాయించిన నెహ్రూ.. దేశంపై చెరిగిపోలేని ముద్ర వేశారు. అందుకు ఆనాటి ఉప ప్రధాని పటేల్ చేదోడువాదోడుగా నిలిచారు. సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఐక్యంగా నిలబెట్టారు. అంతకుముందు స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన నెహ్రూ.. ఆ తర్వాత స్వతంత్ర భారత తొలి ప్రధానిగా.. అటు స్వయంత్ర సమరయోధుల ఆశయ సాధనకు, ఇటు దేశ ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ.. పాలన సాగించారనడంలో సందేహం లేదు. అయితే పదవీకాలం ప్రకారం ఇన్నాళ్లుగా చెక్కుచెదరని చారిత్రక రికార్డు నెహ్రూ పేరిట ఉండగా ప్రధాని మోడీ ఇప్పుడు దానిని అధిగమించారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో నెహ్రూ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజాప్రతినిధిగా ఎన్నికై దేశానికి ప్రధాన మంత్రిగా ప్రాతినిథ్యం వహించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి ఇప్పటిదాకా 15 మంది ప్రధాన మంత్రులు గా ప్రాతినిథ్యం వహించారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో బీజేపీ తరపున నరేంద్రమోడీ సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానమంత్రిగా అరుదైన రికార్డును కొన్నేళ్ల క్రితమే సొంతం చేసుకున్నారు. ఇప్పుడు నెహ్రూ రికార్డును అధిగమించారు. అలాగే కోట్లాది మంది భారతీయులకు ఆరాధ్యనేతగా ఎదిగారు. ఇది ఆషామాషీ విషయం కాదు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం మామూలు విషయం కాదు. ఇది దేశ చరిత్రలోనే ఓ అరుదైన మైలురాయిగా నిలిచిపోనుంది. 2014లో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్రమోడీ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు ఆయనను ప్రజలకు చేరువ చేస్తున్నాయి. 370 రద్దు, ట్రిపుల తలాక్ రద్దు, అయోధ్య, మహిళా బిల్లు వంటివన్నీ మోడీకి జననీరాజనం పట్టేలా చేసినవే. దేశంలో రాష్ట్రప్రభుత్వ అధినేతగా.. దేశాధినేతగా నరేంద్రమోడీది ఎవరికీ సాధ్యంకాని రికార్డు నెలకొల్పారు. గుజరాత్ ముఖ్యమంత్రి గా నరేంద్ర మోడీ దేశానికి రోల్ మోడల్ అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి మంత్రి పదవికి రాజీనామా చేసి దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు. సమర్థ నాయకత్వం..సుస్థిర పాలనతో భారత రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించారు. 25 ఏళ్ల రాజకీయ అనుభవంతో ప్రభుత్వ పాలనలో వివిధ రికార్డుల్ని బ్రేక్ చేశారు. సరికొత్త రికార్డులను నెలకొల్పి సంచలన నిర్ణయాలకు కారకులయ్యారు. సాంకేతికం గా చూస్తే నెహ్రూ మొత్తం ప్రధానిగా ఉన్న కాలం మోడీ కంటే కచ్చితంగా ఎక్కువే. కానీ నెహ్రూ మొదటి సారి 1947లో మధ్యంతర ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు తప్ప నేరుగా ప్రజల ద్వారా ఎన్నిక కాలేదు. కానీ, 2014 మే 26న మొదటిసారి నేరుగా ప్రజా బ్యాలెట్ ద్వారా ఎన్నికై ప్రధాని పీఠం అధిరోహించిన నరేంద్ర మోడీ, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా ప్రజామోదంతోనే ఈ రికార్డు సొంతం అయ్యింది.

## ప్రమాదవశాత్తు పేలిన గ్రెనేడ్..

ఈ పేలుడు ధాటికి ఇద్దరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం వెంటనే సైన్యానికి చెందిన 92 బేస్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కాగా, ఈ ఘటన పూర్తిగా ప్రమాదవశాత్తు మాత్రమే జరిగిందని, ఉగ్రవాదుల ప్రమేయం లేదని రక్షణ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ దురదృష్టకర సంఘటనపై సైన్యం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. మృతి చెందిన సైనికుల కుటుంబాలకు ఆర్మీ ఉన్నతాధికారులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నిబంధనల ప్రకారం బాధిత కుటుంబాలకు అందాల్సిన ఆర్థిక సాయాన్ని, ఇతర ప్రయోజనాలను సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రక్షణ శాఖ అధికారులు హామీ ఇచ్చారు.

## 500 మీటర్ల లోయలోకి

# పడిపోయిన కారు

బ్రేక్స్ ఫెయిల్ అవ్వడం వల్ల అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న లోయలో పడిపోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది అని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను సోనిపట్‌కు చెందిన సత్యప్రకాష్, 19 ఏళ్ల మనిత్, సవిత (48), సంగీత (46)లుగా గుర్తించారు. కాగా, ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారించేందుకు సమగ్ర దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు. వెహికల్ మెకానికల్ కండీషన్‌ను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇక ఈ ఘటనపై పుష్కర్‌సింగ్ దామి విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు.

# అత్యధిక కాలం ప్రధానిగా మోడీ

ఈ మైలురాయి కేవలం పదవిలో గడిపిన కాలానికి సంబంధించినది మాత్రమే కాదని, ప్రజలు ఆయనపై ఉంచిన విశ్వాసానికి కూడా సంబంధించినదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో గత పన్నెండేళ్లలో దేశంలో వివిధ రంగాల్లో భారీ మార్పులొచ్చాయని ముర్ము పోస్టులో పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి

సంస్థలో గతంలో జరిగిన ప్రమాదాల్లో బాధితులకు కనుక, తగిన సహాయం అంది ఉండకపోతే, వారిని కూడా ఆదుకుంటామని ఆయన చెప్పారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. తాడేపల్లి నుంచి నేరుగా విశాఖ చేరుకున్న వైయస్ జగన్ తొలుత సెవెన్‌హిల్స్ ఆస్పత్రికి వెళ్లి, అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం కిమ్స్ ఆస్పత్రికి చేరుకున్న ఆయన, అక్కడ కూడా స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులను, క్షతగాత్రులను పరామర్శించారు. వారి కుటుంబాలను ఓదార్చారు. బాధితుల పరామర్శ తర్వాత సెవెన్‌హిల్స్ ఆస్పత్రి వద్ద వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో స్టీల్ మెల్టింగ్ వర్క్‌షాప్‌లో జరిగిన ప్రమాదంలో ఇప్పటికే 9 మంది చనిపోయారు. ఇంకా వేర్వేరు ఆస్పత్రుల్లో మరో 5గురు చికిత్స పొందుతున్నారు. వారిలో ఒకరి పరిస్థితి చాలా విషమంగా ఉంది. దాదాపు 95 శాతం బర్న్స్.నేను ఇవాళ కొన్ని ప్రశ్నలు సూటిగా అడుగుతున్నాను. మానవత్వం ఏ మాత్రం ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి, మంచి చేయండి. అలాగే అందరూ ఆలోచించాలి. స్టీల్ ప్లాంట్‌లో కార్మికులు ఎలా బ్రతుకుతున్నారు? వారి పరిస్థితి ఎలా ఉంది? అనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. 2024 వరకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో కార్మికులు ఎలా ఉన్నారు? ఇప్పుడు వారి పరిస్థితి, టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఎలా ఉంది? అన్నది అందరూ బేరీజు వేసుకోవాలి. అప్పట్లో ఇదే ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రస్తావన వస్తే, అప్పుడు మా ప్రభుత్వం గట్టిగా ఆపింది. ఆ మేరకు 2021 ఫిబ్రవరి 6న ప్రధానిగారికి ఒక లేఖ రాశాం. ఏ రకంగా ఈ ప్లాంట్‌ను ఎలా నిలబెట్టాలో అందులో చాలా వివరంగా ప్రస్తావించాం. ఆ తర్వాత నెల రోజుల తర్వాత, 2021 మార్చి 9న మరో లేఖ రాశాం. ఇంకా ఆ తర్వాత, 2021, మే నెలలో అసెంబ్లీలో తీర్మానం కూడా చేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించవద్దని, దాన్ని ఎలా నడపవచ్చో కూడా చాలా స్పష్టంగా చెప్పాం. ఆ మేరకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, అన్ని వివరాలతో కేంద్రానికి కూడా పంపాం. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ఆ విధంగా అన్ని విధాలుగా కృషి చేశాం. అలా సంస్థను, ఉద్యోగులను కాపాడగలిగాం.

అంతే కాకుండా 2022, నవంబరు 12న ప్రధానిగారు విశాఖ వచ్చినప్పుడు జరిగిన సభలో, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ఆ సభలోనే ప్రధాని గారిని కోరాం. మా పార్టీ అంత గట్టిగా నిలబడింది కాబట్టి, ఉద్యోగులకు తోడుగా నిలబడింది కాబట్టి, సంస్థ ప్రైవేటీకరణ జరగలేదు. ఆరోజు మా ప్రభుత్వ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులంతా కలిసి 28 వేల మంది పని చేయగా, ఈ రెండేళ్లలో 10,500 మందికి పైగా ఉద్యోగులు తగ్గారు. 6,500 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా తొలగించారు. వీఆర్ఎస్ ప్రకటించి బలవంతంగా 1800 మందిని తప్పించగా, మరో 2,500 మంది పదవీ విరమణ చేశారు. దీంతో ఈరోజు సంస్థలో కేవలం 16 వేల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇప్పుడు ఉన్న ఉద్యోగుల పరిస్థితి దారుణం. వారికి నాలుగున్నర నెలల జీతాలు పెండింగ్. ఎప్పుడూ చూడని విధంగా, దేశంలో ఎక్కడా జరగని విధంగా, తొలిసారిగా ఉద్యోగస్తుల జీతాలు.. ప్రొడక్షన్‌తో లింక్ పెట్టారు. అంటే ఉత్పత్తి ఆ స్థాయిలో ఉంటేనే జీతాలు. లేకపోతే లేదు అన్న నిబంధన వ్యిధించారు. దేశంలో ఎక్కడా, ఏ సంస్థలో ఇలాంటి విధానం లేదు. ఇంకా ఉద్యోగుల క్వార్టర్లకు గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో విద్యుత్ వినియోగంలో యూనిట్‌కు కేవలం 50 పైసలు మాత్రమే వసూలు చేయగా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు బిల్లు యూనిట్‌కు ఏకంగా రూ.8.50కి పెంచారు. ఆ విధంగా వారిపై ఒత్తిడి తెచ్చి, క్వార్టర్లు ఖాళీ చేయించే కుట్ర చేశారు. ఉద్యోగులకు ఇప్పటి వరకు ఈ రెండేళ్లలో నో బోనస్. నో మెడికల్ ఫెసిలిటీస్. నో హెచ్చార్ఏ. నో ఎల్‌టీసీ. నో ఎల్ఎల్‌టీసీ. నో లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్. నో ఇన్సెంటివ్స్. ఈ మాదిరిగా ఉద్యోగులు దారుణ పరిస్థితిలో పని చేస్తున్నారు.

ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి రూ.11,440 కోట్ల ప్యాకేజీ సాధించామని చంద్రబాబుగారు, ఆయన కుమారుడు, మంత్రులు గొప్పగా చెప్పుకున్నారు. నిజానికి ఆ ప్యాకేజీ ఇక్కడ నిర్వహణ కోసమో, భద్రత మెరుగపర్చడం కోసమో, సామర్థ్యం పెంచడం కోసమో కాకుండా, కేవలం ఉద్యోగులకు వీఆర్ఎస్ అమలు, జీఎస్టీ బకాయిల చెల్లింపు, ఇంకా బ్యాంక్ రుణాలు కొంత తీర్చడం కోసం వాడారు.

**తప్పిదం లేకపోయినా కార్మికులు బలయ్యారు. :** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇప్పుడు జరిగిన ప్రమాదం అత్యంత బాధాకరం. ఈ ఘటనలో ఉద్యోగులు, కార్మికుల తప్పిదం ఏ మాత్రం లేదు.లిక్విడ్ మెటల్ పొంగి, బ్లాస్ట్ అయింది. అలా ఎందుకు జరిగిందంటే.. మిక్స్ సరిగ్గా చేయకపోవడం, రా మెటేరియల్ సరిగ్గా కలపకపోవడం, రా మెటేరియల్‌లో నాణ్యత లోపించడం కారణం.

**అందుకే ఈ ప్రమాదంలో ఎక్కడా ఉద్యోగుల తప్పిదం లేదు. :** ఇక్కడ మానవత్వం చూపాల్సిన చోట.. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తున్న తీరు అమానవీయం. నా పక్కనే.. భాగ్యశ్రీ అనే బాధితురాలు ఉంది. ఆమె తండ్రి పేరు పెంటయ్య. 14 నెలల క్రితం ఇక్కడే, ఇదే సంస్థలోనే ఈ మాదిరిగానే ప్రమాదం జరిగి, పెంటయ్య చనిపోయాడు. ఆయన పర్మినెంట్ ఉద్యోగి. మాస్టర్ టెక్నీషియన్. 2025, ఏప్రిల్ 1న ప్రమాదంలో చనిపోయాడు. ఆయన కూతురు భాగ్యశ్రీ. ఆయనకు ఇంకా ఇద్దరు కొడుకులు. నవీన్, ప్రసాద్. వారి తండ్రి చనిపోయినప్పుడు పిల్లలు ఇద్దరికి నెలలోనే ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఆ ఉద్యోగాలు ఇవ్వలేదు సరికదా, చివరకు పరిహారం కూడా చెల్లించలేదు. ఇది దారుణం.

**అవి వారి హక్కు. 'బోడి' మీరిచ్చేదేమిటి?: :** ప్రమాద బాధితులకు పరిహారం విషయంలో మంత్రి నారా లోకేష్ చాలా విచిత్రంగా మాట్లాడాడు. ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు మొత్తం రూ.1.72 కోట్లు వస్తాయని చెబుతున్నావు. అది రెగ్యులర్‌గా వచ్చేది. 'బోడి' మీరిచ్చేది ఏమిటి? మరి ప్రభుత్వం నుంచి ఏం ఇస్తున్నట్లు? ఆ రూ.1.72 కోట్లు అది వారి హక్కు. ఇంకా ఉద్యోగులకు రావాల్సిన గ్రూప్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, రిస్క్ ఇన్సూరెన్స్.. అన్నీ కలిపి రూ.1.45 కోట్లు వస్తాయి. మరోవైపు సంస్థ తన వంతుగా రూ.25 లక్షలు ఇస్తుంది. ఇంకా ప్రధాని సహాయనిధి నుంచి రూ.2 లక్షల చొప్పున వస్తుంది. మరి 'బోడి' రాష్ట్ర ప్రభుత్వం ఏమిస్తోంది. మీకు మీరుగా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. వాళ్లకు హక్కుగా వచ్చేది వస్తోంది తప్ప, రాష్ట్ర ప్రభుత్వంగా మీరు ఇస్తున్నది ఏమీ లేదు.

**నాడు తొలిసారిగా కోటి చొప్పున ఇచ్చాం :** గతంలో ఇదే విశాఖలో ఎల్‌జీ పాలిమర్స్‌లో గ్యాస్ లీక్ వల్ల 14 మంది చనిపోతే, మా ప్రభుత్వం చాలా వేగంగా స్పందించింది. కోటి రూపాయల చొప్పున పరిహారం ప్రకటించడమే కాకుండా, నేనే స్వయంగా ఇక్కడకు వచ్చి చనిపోయిన వారి కుటుంబాలకు కోటి చొప్పున ఇచ్చాం. గతంలో దేశంలో ఎక్కడా అలా జరగలేదు. ఆ కుటుంబాలకు తోడుగా నిలబడ్డాం. ఆ కుటుంబాల్లో పిల్లలకు ఉద్యోగాలు వచ్చేలా చూశాం.కాగా, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం చాలా దారుణంగా ఉంది. కార్మికులకు రావాల్సినవే వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా సహాయం చేయాలి. నాడు మా ప్రభుత్వంలో ఇచ్చినట్లు, ఇప్పుడు కూడా ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాం. నాడు మేము చేసింది, ఇప్పుడు మీరు చేయాలని కోరుతున్నాం.

సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నాం. చిత్తశుద్ధి చూపండి. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు తోడుగా నిలబడండి. సంస్థ ప్రైవేటీకరణ వద్దంటూ మా మాదిరిగానే అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపండి. ఒకవేళ చంద్రబాబు ప్రభుత్వం కనుక ఇప్పుడు, ఆ సహాయం చేయకపోతే, బాధ పడకండి. కొంచెం ఓపిక పట్టండి. మా ప్రభుత్వం ఏర్పడగానే, నెలలోపు ఆ సహాయం చేస్తాం. అలా కోటి రూపాయల చొప్పున పరిహారం అందజేస్తామని వైయస్ జగన్ ప్రకటించారు. అందుకే ప్రభుత్వం ఇకనైనా మానవత్వం చూపి, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

# చమురు మంట, డాలర్ దెబ్బ..



అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు నెలకొనడంతో చమురు ధరల ఒక్కసారిగా పుంజుకున్నాయి. ఇది ద్రవ్యోల్బణం భయాలను రేకెత్తించడంతో, సురక్షిత పెట్టుబడిగా పరిగణించే బంగారంపై ప్రతికూల ప్రభావం పడింది. ఢిల్లీ మార్కెట్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర పన్నులతో కలిపి రూ. 4,300 మేర తగ్గి రూ. 1.56 లక్షలకు చేరుకుంది. అదేవిధంగా, కిలో వెండి ధర సుమారు రూ. 10,000 పతనమై రూ. 2.45 లక్షలకు దిగివచ్చింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు దాదాపు 90 డాలర్లు క్షీణించి 4,168 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. వెండి ధర కూడా 2.24 శాతం మేర తగ్గి ఔన్సుకు 63.87 డాలర్లుగా నమోదైంది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో, హార్ముజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాకు ఆటంకం కలగవచ్చనే ఆందోళనలతో క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 90 డాలర్ల మార్కును దాటింది. ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచుతుందని, తద్వారా వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీంతో వడ్డీ ఆదాయం లేని పసిడి, వెండి వంటి ఆస్తులపై పెట్టుబడిదారుల ఆసక్తి సన్నగిల్లింది. అదే సమయంలో డాలర్ విలువ బలపడటం కూడా బులియన్ మార్కెట్‌పై ఒత్తిడిని మరింత పెంచింది.

# విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు

పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు ఫోటోలు ముద్రించి వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆమె, రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పాయకరావుపేట నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో "తల్లికి వందనం" పథకం ద్వారా రూ.49 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. "ఎన్టీఆర్ భరోసా పింఛన్లు" కింద అవ్వలు, తాతలు, వితంతువులు, మత్స్యకారులు, దివ్యాంగుల సంక్షేమం కోసం మొత్తం రూ.501 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. "అన్నదాత సుఖీభవ" పథకం కింద రైతులకు రూ.73 కోట్లు అందించామని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, సముద్రంపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకార కుటుంబాల కోసం రూ.32 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అలాగే ఆటో కార్మికుల సంక్షేమం కోసం "ఆటో డ్రైవర్ సేవలో" పథకం కింద రూ.2.55 కోట్లు, అత్యవసర వైద్య సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.81 కోట్లు అందించినట్లు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 871 పనులకు రూ.118 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో భాగంగా 172 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించినట్లు చెప్పారు. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో 36 పనులకు గాను 137 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి కోసం రూ.130 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ కింద రూ.66 కోట్ల వ్యయంతో 244 పనులు చేపట్టినట్లు తెలిపారు. సాగునీటి రంగంలో 92 పనుల కోసం రూ.16 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం కింద నియోజకవర్గంలోని 2,513 పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్ అందించే లక్ష్యంతో రూ.18 కోట్లు వ్యయం చేసినట్లు పేర్కొన్నారు.పెట్టుబడులు, ఉపాధి కల్పనలో కూడా ప్రభుత్వం ముందంజలో ఉందని హోంమంత్రి తెలిపారు. ఏఎన్ఎంఎస్ స్టీల్ ప్లాంట్‌కు రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో శంకుస్థాపన జరిగిందని, దీని ద్వారా 55 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. అలాగే 4,500 ఎకరాల్లో రూ.11 వేల కోట్ల పెట్టుబడితో 70కి పైగా ఫార్మా కంపెనీల స్థాపనకు బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల కోసం ప్రత్యేకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, నక్కపల్లి మండలం రాజయ్యపేటలో రూ.24.77 కోట్లతో, దొండవాకలో రూ.23.90 కోట్లతో రెండు ప్రధాన మత్స్యకార జెట్టీల నిర్మాణం జరుగుతోందన్నారు. రాయవరం మండలం సోముదేవుపల్లి వద్ద వరహానది ఉధృతి నుంచి గ్రామాలు, పంట పొలాలను రక్షించేందుకు రూ.9.95 కోట్లతో రక్షణ గోడ నిర్మిస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాలుగా రవాణా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం పందూరు వంతెనను రూ.5.75 కోట్లతో, జల్లూరి వంతెనను రూ.4.25 కోట్లతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఆధ్యాత్మిక పర్యాటకాభివృద్ధిలో భాగంగా ఉపమాక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.5.46 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు తెలిపారు. పాయకరావుపేట పట్టణ ప్రధాన రహదారి అభివృద్ధి కోసం రూ.3.5 కోట్లు మంజూరు చేసినట్లు, అలాగే రూ.61 లక్షల వ్యయంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. ఎస్.రాయవరం మండలం పెనుగొల్లులో రూ.54.70 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నక్కపల్లిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, దీనివల్ల స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, ఎలమంచిలి నియోజకవర్గంలోని మూడు మండలాలను కలిపి అడ్డురోడ్డులో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. న్యాయ సేవల విస్తరణలో భాగంగా నక్కపల్లిలో సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) ఏర్పాటు కోసం ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని, ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఇప్పటికే జారీ అయినట్లు చెప్పారు. విద్యారంగంలో మెగా డీఎస్సీ ద్వారా పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన 147 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని,పాయకరావుపేట నియోజకవర్గం కూడా అభివృద్ధి ఫలాలను వేగంగా అందుకుంటోందని ఆమె స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కొన్ని విషయాలు కావాలని రాజకీయం చేస్తున్నారన్నారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన చోరీ విషయంలో 48 గంటల్లోనే నిందితులను పట్టుకున్నారని అన్నారు. దొంగ ఎవ్వరైనా దొంగేనని, దొంగకు కులాలు, మతాలు, పార్టీలు ఉండవని అన్నారు.

## ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర..

పనిచేసినప్పటికీ, ఆమె పదవీకాలం నిరంతరాయంగా కొనసాగలేదు.

దీంతో 2014, 2019, 2024లలో వరుసగా మూడుసార్లు చారిత్రక విజయం సాధించి, నిరవధికంగా ప్రధానిగా కొనసాగుతున్న నేతగా మోదీ నిలిచారు.ఈ చారిత్రక ఘనతను, ఎన్డీఏ ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకోవడాన్ని పురస్కరించుకుని బుధవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు 22 ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, మిత్రపక్షాల నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి అభినందనలు తెలుపుతూ ఎన్డీఏ ఒక తీర్మానాన్ని ఆమోదించనున్నట్లు సమాచారం. ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ విధానాలు, రాజకీయ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. మోదీ హయాంలో కొత్త పార్లమెంట్ భవనం, సెంట్రల్ విస్టా, కర్తవ్య పథ్, వందే భారత్ రైళ్లు, స్టాట్యూ ఆఫ్ యూనిటీ, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే.

## దక్షిణాఫ్రికాలో దుండగులు కాల్పులు

అభిప్రాయపడ్డారు. పరారైన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తు ప్రారంభించారు.కాగా, జోహెన్నెస్‌బర్గ్ దాని పరిసర ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ ముఠాలు ఉన్నట్లు తెలుస్తోంది. క్లీవ్‌ల్యాండ్‌లో కూడా అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతాయి. బహుశా ఈ ముఠాలే సొంతంగా ఇళ్లులేని నివాసితులపై కాల్పులు జరిపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్

అలాగే 1,800 కార్లకు పార్కింగ్ సదుపాయాన్ని కల్పించేలా ఆధునిక మౌలిక వసతులతో ఈ కార్యాలయ సముదాయాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఇదే ప్రాజెక్టులో భాగంగా రూ.1,234 కోట్ల వ్యయంతో 17 ఎకరాల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌ను కూడా నిర్మించనున్నారు. 11 టవర్లలో మొత్తం 1,568 నివాస క్వార్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పెమ్మసాని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ వినియోగం, కమ్యూనిటీ హాల్స్, ఆధునిక సదుపాయాలతో కూడిన గేటెడ్ కమ్యూనిటీగా ఈ నివాస సముదాయాన్ని అభివృద్ధి చేయనున్నారు. 2018లో తొలిసారిగా ప్రతిపాదించబడిన ఈ ప్రాజెక్టు పలు కారణాలతో ముందుకు సాగకపోయినా, 2024 తర్వాత వేగం పుంజుకుని ప్రస్తుతం ఆమోద దశకు చేరుకుంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, కేంద్ర ఆర్థిక శాఖల సమన్వయంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులు లభించినట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం వల్లే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు సాధ్యమైందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అమరావతిలో పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు రాజధాని అభివృద్ధికి కొత్త ఊపు లభించనుందని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి సమావేశమైంది. ఈ సమావేశంలో రాజధాని అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించారు. అమరావతిలో రూ.2,500 కోట్ల విలువైన సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టుకు ఆమోద ముద్ర పడిందని వివరించారు.

# అక్రమాల్ని తుడిచేస్తాం..
# మైనింగ్ కు పూర్వవైభవం తెస్తాం



## గుడిపాల గ్రానైట్ క్వారీని పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర

## కూటమి పాలనలో మైనింగ్ రంగానికి సరికొత్త జవసత్వాలు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రంలో మైనింగ్ ఆదాయాన్ని పెంచడమే ధ్యేయంగా, పరిశ్రమలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం చిత్తూరు జిల్లా గుడిపాల మండలం కుప్పిగానిపల్లిలోని గ్రానైట్ క్వారీని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా క్వారీ, కటింగ్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో ప్రత్యేకంగా సమావే శమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విలువ ఆధారిత పరిశ్రమలకే ప్రాధాన్యంరాష్ట్రంలోని మైనింగ్ లీజులన్నింటినీ పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకురావడానికి ప్రభుత్వం ముమ్మరంగా కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మైనింగ్ రంగంలో 'విలువ ఆధారిత పరిశ్రమల' (Value-Added Industries) ఏర్పాటుకు తాము అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.గత వైసీపీ హ యాంలో మైనింగ్ రంగాన్ని పూర్తిగా దోచుకుని, వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టారు.- కొల్లు



రవీంద్ర, గనుల శాఖ మంత్రిపరిశ్రమలపై కక్షసాధింపులకు చెక్‌గత ప్రభుత్వం పరిశ్రమ లపై కక్షగట్టి, ఇష్టారాజ్యంగా పెనాల్టీలు వేస్తూ, తప్పుడు కేసు లతో మైనింగ్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని మంత్రి ధ్వజమెత్తారు.

కానీ, ప్రస్తుత కూటమి పాలనలో మైనింగ్ రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చామని, పరిశ్రమలు భయం లేని వాతావ రణంలో పనిచేసుకునేలా భరోసా కల్పి స్తున్నామని ఆయన పేర్కొ న్నారు.

ముఖ్య విశేషాలు:లక్ష్యం: నిరుపయోగంగా ఉన్న మైనింగ్ లీజులన్నింటినీ త్వరలోనే వినియోగంలోకి తేవడం.యాక్ష న్ ప్లాన్: అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేసి, ప్రభుత్వ ఆదా యాన్ని పెంచడం. పెనాల్టీలు, వేధింపులు లేని పారదర్శక విధానం అమలు చేస్తామని తెలిపారు.



# యోగాతోనే ఆరోగ్య భారతం

**గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో అట్టహాసంగా యోగాంధ్ర–2026**

**లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్ థీమ్‌తో భారీ సామూహిక ప్రదర్శన**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జాయింట్ కలెక్టర్ నవీన్**

**రోగం వచ్చాక వైద్యం చేయించుకోవడం కంటే... అసలు రోగమే రాకుండా చూసుకోవడం ముఖ్యం.**

**యోగా ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి.**

**డీకే బాలాజి, జిల్లా కలెక్టర్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవ వేడుకల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర–2026 కార్యక్ర మం లో భాగంగా బుధవారం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియం జనసంద్రమైంది. లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్ ఇతివృత్తంతో (థీమ్) నిర్వహించిన ఈ భారీ సామూహిక యోగా ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, స్థానిక శాసనసభ్యుడు వెనిగండ్ల రాము, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై కలెక్టర్ ఫోకస్‌సభా ప్రాంగణంలో కలెక్టర్ డీకే బాలాజి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో రెండు కీలక విధానాలు ఉన్నాయన్నారు:క్యూరేటివ్ హెల్త్ కేర్: వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించడం.ప్రివెంటివ్ హెల్త్ కేర్: వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం.ప్రభుత్వం ప్రివెంటివ్ హెల్త్ కేర్‌కు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే వరుసగా రెండో ఏడాది కూడా 'యోగాంధ్ర'ను విజయవంతంగా నిర్వహి స్తున్నామని చెప్పారు. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల మధుమేహం, రక్తపోటు (బీపీ), గుండె జబ్బులు వంటి నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులు దూరమవుతాయన్నారు. కనీసం 10 నుండి 15 రోజుల పాటు క్రమం తప్పకుండా సాధన చేస్తే యోగా నిత్య అలవాటుగా మారు తుందని, దీనివల్ల భవిష్యత్తులో వైద్య ఖర్చులు తగ్గి లక్షలాది రూపాయలు ఆదా అవుతాయని కలెక్టర్ సూచించారు. సీఎం చంద్రబాబు, పీఎం మోదీలే మనకు స్ఫూర్తి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాముగుడివాడ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము మాట్లాడు తూ, యోగా ఆరోగ్యవంతమైన జీవనానికి రాజమార్గమని కొనియాడారు.రోజు వారీ దినచర్య: మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిత్యం యోగాతోనే తన రోజును ప్రారంభిస్తారని, ఆయన ఇంత వయసులోనూ అంత చురుగ్గా ఉండటానికి యోగానే కారణమన్నారు.ప్రపంచ వ్యాప్త గుర్తింపు: ప్రధాని నరేంద్ర మోదీ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకుని, భారతదేశ గొప్పదనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పారని గుర్తుచేశారు.ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గుడివాడ ప్రజలకు, ఉద్యోగులకు, డ్రైవర్ల సంఘాల ప్రతినిధులకు



ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.పకడ్బందీ ఏర్పాట్లు - ఆకట్టుకున్న ప్రదర్శనలుసౌకర్యాలు & సేవల వివరాలుప్రత్యేక ఆకర్షణలు మైదానమంతా పచ్చని తివాచీల యోగా శిక్షకు లు రెబ్బా పోతన శాస్త్రి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆసనా ల ప్రదర్శనరాగిజావ, అల్పాహారం, తాగు నీటి సరఫరా పురిటిగడ్డ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులచే అద్భుతమైన 'యోగా నృత్య ప్రదర్శన' ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శిక్షకురాలు కే. చందు ప్రత్యేక యోగా విన్యాసాలుఘన సత్కారం: అద్భుత ప్రదర్శనలతో అబ్బురపరిచిన యోగా శిక్షకులు శేష ప్రసన్న, నాగరాజు, కే. చందులను కలెక్టర్, ఎమ్మెల్యేలు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో జి. బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ రావు, ఎన్టీఆర్ స్టేడి యం కమిటీ మాజీ చైర్మన్ లంకా దాసరి ప్రసాద్, ఆయుష్ అధికారి డా వాహిని, పర్యాటక శాఖ అధికారి రామ్ లక్ష్మణరావు, సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు షేక్ షాహిద్ బాబు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, లారీ-ఆటో డ్రైవర్ల సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే సుందర బందరుగా తీర్చిదిద్దగలం

**ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్. వి.వి.ఎస్. బాపిరాజు**

**45వ డివిజన్‌లో ముమ్మర తనిఖీలు.. స్వయంగా రంగంలోకి దిగిన అధికారులు**

**మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి సహకారంతో నగర రూపురేఖలు మారుస్తాం పి.వి. ఫణి కుమార్**




మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో అగ్రస్థానంలో నిలపాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్. వి.వి.ఎస్. బాపిరాజు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని 45వ డివిజన్‌లో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా ఆయన ఆకస్మికంగా శానిటేషన్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను స్వయంగా దగ్గరుండి ఎత్తించారు. అనంతరం ప్రజలకు, విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.పరిశుభ్రత అనేది ఒక పని కాదు.. అదొక మంచి అలవాటు కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ, గత 17 రోజులుగా నగరంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ముమ్మరంగా సాగుతోందన్నారు. రోడ్ల పక్కన చెత్తను తొలగించడంతో పాటు డ్రైనేజీల్లో పూడికతీత పనులు వేగవంతం చేశామని తెలిపారు.పరిశుభ్రత అనేది ఒక రోజు చేసే పని కాదు, అది మన జీవితంలో ఒక మంచి అలవాటుగా మారాలి. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, కుళ్ళిపోయిన వ్యర్థాలను వేయడం వల్ల వ్యవస్థ దెబ్బతింటుంది. ప్రజలు స్వచ్ఛందంగా అవగాహన పెంచుకోవాలి.సిహెచ్. వి.వి.ఎస్. బాపిరాజు, మున్సిపల్ కమిషనర్ఈ పారిశుధ్య మహాయజ్ఞంలో ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొనడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ ఇళ్లలోని పెద్దలకు కూడా పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే, గ్లౌజులు లేకుండా పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందిని గమనించిన కమిషనర్.. ఆరోగ్యం ముఖ్యం కాబట్టి తప్పనిసరిగా గ్లౌజులు ధరించే విధులు నిర్వహించాలని సూచించారు.గతంలో దోపిడీ.. నేడు ప్రజాసేవ: పి.వి. ఫణి కుమార్బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, 45వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్ మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం ప్రజలపై 'చెత్త పన్ను' వేసి నిలువునా దోచుకుందని మండిపడ్డారు. కానీ నేటి కూటమి ప్రభుత్వంలో నగర మున్సిపల్ అధికారులు ప్రతిరోజూ చెత్తను ఎప్పటికప్పుడు తరలిస్తూ, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తీరును నగర ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుల ప్రత్యేక సహకారంతో మచిలీపట్నంలోని డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఫణి కుమార్ స్పష్టం చేశారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెత్తబుట్టల్లో సేకరించి శానిటేషన్ సిబ్బందికి అందించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:ఈ పారిశుధ్య తనిఖీలు, అవగాహన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, డివిజన్ స్వచ్ఛ సైనికులు గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను ప్రసాద్, ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు, డివిజన్ సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ మాచవరపు మానస, సచివాలయ సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# మచిలీపట్నంలో సరికొత్త విప్లవం

**వంటింటి వ్యర్థాల నుండి సహజ ఎరువుల తయారీ కేంద్రం ప్రారంభం**

**మున్సిపల్ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**మచిలీపట్నం నగర పాలక సంస్థ, వసుధ జీవ వైవిధ్య సంస్థల సంయుక్త భాగస్వామ్యం**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో సరికొత్త అధ్యాయం మొదలైంది. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ రామానాయుడు పేటలో, మున్సిపాలిటీ మరియు 'వసుధ జీవ వైవిధ్య' సంస్థల ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (PPP)తో ఏర్పాటు చేసిన వంటింటి వ్యర్థాల నుండి సహజ ఎరువుల (కంపోస్ట్) తయారీ కేంద్రం బుధవారం ఘనంగా ప్రారంభమైంది.ప్రముఖుల సమక్షంలో ఘన ప్రారంభం..ఈ ప్రతిష్టాత్మక కేంద్రాన్ని మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు, అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాలరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎం. బాబా ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ సుధాకర్, మరియు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దుర్జేటి ఫణి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు.చెత్త నుండి సిరులు.. ఎలాగంటే? ఈ ప్రాజెక్ట్ నగర పారిశుద్ధ్య రూపురేఖలను మార్చడమే కాకుండా, వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణకు అద్భుతమైన మార్గమని అధికారులు కొనియాడారు. దీని పనితీరు ఇలా ఉండబోతోంది నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికులు ఇళ్ల నుండి సేకరించిన తడి చెత్తను నేరుగా ఈ కేంద్రానికి తరలిస్తారు.భాగస్వామ్యం ఈ తడి చెత్తను వసుధ జీవ వైవిధ్య సంస్థ ప్రతినిధి మణిరత్నం మరియు వారి సాంకేతిక సిబ్బందికి అందజేస్తారు.ఉత్పత్తి: అధునాతన పద్ధతుల్లో ఈ తడి చెత్తను నాణ్యమైన కంపోస్ట్ (సహజ) ఎరువుగా మారుస్తారు.అధికారుల పిలుపు: తడి-పొడి చెత్తను వేరు చేయండిఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నగరాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలక మని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలోనే తడి చెత్తను, పొడి చెత్తను విడివిడిగా వేరు చేసి ము న్సిపల్ సిబ్బందికి అందించాలని, తద్వారా ఈ ప్రాజెక్ట్ విజయవంతానికి సహకరించాలని కోరారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అడపా సుబ్రహ్మణ్యం, శానిటరీ ఇనస్పెక్టర్ శివప్రసాద్, స్వర్ణ వార్డు సిబ్బంది, వసుధ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సత్రవపాలెం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ

**ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలకు పంపాలి : టీచర్ కర్రే సీతారత్నం**



మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

బందరు ఐసీడీఎస్ ప్రాజెక్టు తాళ్లపాలెం సెక్టార్ పరిధిలోని సత్రవపాలెం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారి పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించడంతో పాటు, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరిగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు (పబ్లిక్ స్కూల్స్) పంపించేలా అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామంలో చిన్నారులు, వారి తల్లులతో కలిసి పెద్ద ఎత్తున ప్రచార ర్యాలీ నిర్వహించారు. విద్యా ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేశారు. ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని, అలాగే అర్హులైన పిల్లలను ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ వినూత్న కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కర్రే సీతారత్నం సెక్టార్ ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బీఎల్ఏల అవగాహన సమావేశం

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



ఎన్నికల నిర్వహణకు సంబంధించిన 'SIR' కార్యక్రమం నేపథ్యంలో మచిలీపట్నం రూరల్ పార్టీ కార్యాలయంలో బూత్ లెవల్ ఏజెంట్ల (BLA) అవగాహన సమావేశం ఘనంగా జరిగింది. రాబోయే ఎన్నికల ప్రక్రియ కు సంబంధించిన పలు కీలక అంశాలపై పార్టీ ముఖ్య నాయకులు బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు.సమావేశం ప్రధానాంశాలు:ఓటర్ల చైతన్యం: ఓటర్లకు 'SIR' కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలి.జాబితాల పరిశీలన: ఓటరు జాబితాల క్షేత్రస్థాయి పరిశీలన, అవసరమైన పత్రాల సమర్పణపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి.నిబంధనల అమలు: ఎన్నికల నిబంధనలను ప్రజలకు వివరిస్తూ వారిని భాగస్వాములను చేయాలి.సమన్వయం: పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు పూర్తి సమన్వయంతో పనిచేసి, ప్రతి అర్హులైన ఓటరుకు సమాచారం చేరేలా కృషి చేయాలి.ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకం. ప్రతి ఓటరును చైతన్యపరచడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలి.పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణతో పాటు సీనియర్ టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కుంచే నాని, కాగిత వెంకటేశ్వరరావు, లంకె శేషగిరిరావు, తలారి సోమశేఖర్, కాగిత గోపాలరావు, శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై

# ఉంగుటూరులో టీడీపీ విస్తృత సమావేశం



ఉంగుటూరు

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేములపల్లి సుధీర్ అధ్యక్షతన ఉంగుటూరు మండల టీడీపీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉంగుటూరు టీడీపీ ఇన్‌చార్జ్, డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఉంగుటూరు నియోజకవర్గ పరిశీలకుడు కె. ఆశిష్ లాల్ హాజరయ్యారు.సమావేశంలో ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జులు, గ్రామ టీడీపీ అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, అలాగే పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చాలి.. సంబరాలు కాదు: ఏఐఎస్ఎఫ్



ఏలూరు

విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం సరికాదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సాయి కుమార్ విమర్శించారు.ఏలూరులోని స్ఫూర్తి భవన్‌లో జులై 1 నుంచి 4 వరకు కర్నూలులో నిర్వహించే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెం.77ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం అందిస్తున్నారని ఆరోపించారు. వైద్య విద్య ప్రైవేటీకరణను అరికట్టాలని, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు.జులై 1 నుంచి 4 వరకు జరిగే రాష్ట్ర శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. శివకుమార్, జిల్లా కార్యదర్శి కె. సిద్దు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన పాలతో జ్యూసులు తయారీ.. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

ప్రజాభూమి - ఏలూరు



వన్‌టౌన్‌లోని తాజ్ సూపర్ కూల్‌డ్రింక్స్ అండ్ ఫ్రూట్ జ్యూస్ షాపుపై ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా జ్యూస్, టీ షాపుల్లో విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో కాలం చెల్లిన పాల ప్యాకెట్లతో జ్యూసులు, శీతల పానీయాలు తయారు చేస్తున్నట్లు గుర్తించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి కోన వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే విక్రయిస్తున్న కొన్ని పదార్థాలు ప్రజారోగ్యానికి హానికరంగా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు.దుకాణం నుంచి సేకరించిన నమూనాలను పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపినట్లు వెల్లడించారు. ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ఏలూరు తాగునీటి అవసరాలకు ముందస్తు చర్యలు

ఎస్ ఎస్ ట్యాంక్ లోకి గోదావరి జలాలు




ప్రజాభూమి - ఏలూరు

రానున్న వేసవికాలంలో నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎస్ఎస్ ట్యాంక్‌లోకి గోదావరి జలాలను నింపే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్.ఎం.ఆర్. పెదబాబు తెలిపారు. దెందులూరు సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద మోటార్లకు పూజలు నిర్వహించి నీటి పంపింగ్‌ను ప్రారంభించారు.గత వేసవిలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందుగానే ప్రణాళికలు రూపొందించామని ఆయన చెప్పారు. నగర ప్రజల సహకారంతో ఈ ఏడాది రెండు పూటలా శుద్ధి చేసిన తాగునీటిని అందించగలిగామని పేర్కొన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని కొత్త ట్రాన్స్‌ఫార్మర్, మోటార్లు, పైప్‌లైన్లు తదితర మౌలిక వసతులను శాశ్వతంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నగరపాలక సంస్థ పరిధిలోని 25 రిజర్వాయర్ల ద్వారా 65 వేల కులాయి కనెక్షన్లకు రెండు పూటలా తాగునీరు అందించేందుకు ఇప్పటి నుంచే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛపథం విజయవంతానికి ప్రజల భాగస్వామ్యం అవసరం

పోతవరప్పాడులో స్వచ్ఛపథం కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



గ్రామాల పరిశుభ్రత, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణలో ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని ఆగిరిపల్లి మండల ఎంపీడీఓ అబ్దుల్ సలాం పేర్కొన్నారు. స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా పోతవరప్పాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు డిప్యూటీ ఎంపీడీఓ ఆనందబాబు, ఉమాకాంత్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించి నిర్వహణపై పలు సూచనలు చేశారు. అలాగే స్వచ్ఛ రథం వినియోగం, ఇంటింటి చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి కోట్లాది నిధులు - ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

### ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు

ఏలూరు నగరంలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తూ, నగరానికి ధీటుగా ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. స్థానిక 5వ డివిజన్ వినాయక్ నగర్ వాటర్‌ట్యాంక్ రోడ్డు ప్రాంత ప్రజలు ఇటీవల తమ ప్రాంతంలోని రహదారులు, డ్రైన్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరగా, బుధవారం ఆయన ఆ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల



ను పరిశీలించారు.ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే చంటి స్థానికులతో మమేకమై వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్య లు, తాగునీటి ఇబ్బందులను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలను వెంటనే ప్రారంభించాలని సూచించారు.ప్రజల విజ్ఞప్తి మేరకు వినాయక్‌నగర్ ప్రాంతంలో ఒక ముఖ్యమైన రహదారి నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే ప్రకటించారు.అలాగే డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.1.43 కోట్ల వ్యయంతో నీటి ట్యాంకుల నిర్మాణ పనులు చేపట్టి, 2027 డిసెంబర్ నాటికి ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా గోదావరి జలాలను అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ప్రజల అవసరాలే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని, విలీన గ్రామాల అభివృద్ధిలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి 5వ డివిజన్ ఇన్‌చార్జి, ఏపీ మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,కూటమి నాయకులు పూజారి నిరంజన్, మాకాల రమేష్, రెడ్డి ఈశ్వరరావుతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగా ద్వారా ఏకాగ్రత ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ కె.వై త్రీ సెల్వి

ఏలూరు

యోగ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక వట్లూరులోని టిటిడిసి లో బుధవారం ఉదయం యోగా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పొందవచ్చునని, ప్రతీ ఒక్కరూ యోగా ను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. ఈనెల 21 వతేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయం పరిధిలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహి



స్తున్నామన్నారు.

ఇప్పటికే 200 మందికి పైగా మాస్టర్ ట్రైనీలతో ట్రైనర్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ప్రతి గ్రామ/ వార్డు సచివాలయం పరిధిలోనూ యోగా ట్రైన ర్ల ద్వారా స్థానిక ప్రజలకు యోగా పై శిక్షణ ఇస్తున్నామన్నారు. . జిల్లాలో పలు ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వస్థామని, ఈనెల 11 వ తేదీన ద్వారకాతిరుమల లోను, ఈనెల 19వ తేదీన పోలవరం మండలం పట్టిసీమలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ఏలూరు నగరంలో వెయ్యి మందికి పైగా ప్రజలకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలియజేసారు. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన యోగా ప్రక్రియను ప్రతీ ఒక్కరూ పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ మల్లికార్జునరావు, డి ఆర్ డి ఏ పీడీ విజయలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

## నేటి నుండే కే.ఎస్.రామారం కళ్ళ చెరువు మీదుగా బస్సు సర్వీస్ ప్రారంభం



ప్రజాభూమిప్రతినిధి - కామవరపుకోట

శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కృషితో బస్సు సర్వీస్ పునరుద్ధరణ నేటి నుండి జరుగుతుందని ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే నిరంతర కృషి తో కామవరపుకోట మండలం కళ్లచెరువు గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేర ఉంది. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ప్రత్యేక చొరవతో సుమారు 15 సంవత్సరాల క్రితం నిలిచిపోయిన బస్సు సర్వీస్ తిరిగి ప్రారంభం కానుంది. జంగారెడ్డిగూడెం -- ఏలూరు బస్సు సర్వీస్ అంకాలంపాడు, కె.ఎస్.రామవరం, కళ్లచెరువు మీదుగా తడికలపూడి మీదుగా ఏలూరు వరకు ఈ బస్సు గురువారం నుంచి పునరుద్ధరించబడుతుంది. ఈ సందర్భంగా నిర్వహించనున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ రేపు ఉదయం 7:30 ని లకు కామవరపుకోట మండలం కళ్లచెరువు గ్రామంలో జెండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభించనున్నారు. ఈ సదావకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, పునరుద్ధరించబడిన బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నాము.

# కలిదిండిలో ఘనంగా రెండో రోజు ఎఫ్.జి.సి.ఐ ఉజ్జీవ సువార్త సభలు

- కన్నీటి ప్రార్థనతోనే సంఘానికి ఉజ్జీవం పాస్టర్ ఎజ్రా
- ఆధ్యాత్మిక చింతనతో సాగిన వాక్యోపదేశం
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా కలిదిండి మండల కేంద్రంలో ఫుల్ గాస్పల్ చర్చిస్ ఆఫ్ ఇండియా చర్చి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో రోజు ఉజ్జీవ సువార్త సభలు అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ సభలకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు, క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సభల ప్రారంభం లో స్థానిక చర్చి క్వయర్ (గాయక బృందం) వారు ఆలపించిన దైవ కీర్తనలు, భక్తిపాటలు విశ్వాసులను ఎంతగానో అలరించాయి. సభా ప్రాంగణమంతా ఆధ్యాత్మిక భక్తిభావంతో మురిసిపోయింది. ఈ సభలో మొదటి వర్తమానాన్ని అందించిన పాస్టర్ ఎజ్రా మాట్లాడుతూ.. సంఘం ఆత్మీయంగా ఉజ్జీవింపబడాలంటే ప్రతి ఒక్కరూ కన్నీటితో ప్రార్థన చేయాలని పిలుపునిచ్చారు. ప్రార్థన ద్వారానే దేవుని కృపను, అద్భుతాలను పొందగలమని ఆయన తన సందేశంలో వివరించారు. బెంగళూరు ప్రాంతం నుండి విచ్చేసిన ప్రముఖ దైవజనులు ప్రశాంత్ జోష్ రెండో సందేశాన్ని అందించారు. బైబిలు గ్రంథంలోని పలు ముఖ్య అంశాలను ప్రస్తావిస్తూ.. పాతవి గతించిపోయి సమస్తము కొత్తవాయెను అనే వాక్యంపై ఆయన లోతుగా మాట్లాడారు. లోక రాజ్యానికి, దైవ రాజ్యానికి ఉన్న వ్యత్యాసాన్ని విశ్వాసులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. పాత నిబంధన కాలంలో దేవుడు ప్రవక్తల ద్వారా, వివిధ రూపాల్లో ప్రజల



తో ఏ విధంగా మాట్లాడారు.. ప్రస్తుత కొత్త నిబంధన కాలంలో దేవుడు మనతో ఏ విధంగా మాట్లాడుతున్నారు అనే విషయాలను ఆయన చక్కటి ఉదాహరణలతో బోధించి, భక్తులలో ఆత్మీయ చైతన్యాన్ని నింపారు. ఈ సువార్త కూడికలలో అనేకమంది దైవజనులు, భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సభల అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులం దరికీ కమిటీ సభ్యులు ప్రేమ విందు (భోజన వసతి) ఏర్పాటు చేశారు. ఈ సభలు భక్తులకు ఎంతో ఆశీర్వాదకరంగా నిలిచాయని నిర్వాహకులు స్థానిక సేవకులు ఎం చంద్రశేఖర్ తెలిపారు.

# ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఆధ్వర్యంలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీకె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు, ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ టు పోలీస్ ఆఫీసర్స్ అండ్ బాండెడ్ లేబర్ సిస్టం అండ్ లీగల్ ప్రొవిజన్స్ అనే అంశాలలో ఐ జె ఎం. పి ఓ డేవిడ్, క్రాఫ్ట్ ఎన్జీవో డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి, ఐజెఎం స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతి రావు ఆధ్వర్యంలో ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మంది ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులు లతో ఒక్క రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ అధికారులందరికీ ఈ






అంశంపై అవగాహన కల్పించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాండెడ్ లేబర్ (వెట్టిచాకిరీ) సిస్టం, దానికి సంబంధించిన చట్టపరమైన నిబంధనలు మరియు హ్యూమన్ ట్రాఫికింగ్ (మానవ అక్రమ రవాణా) నిర్మూలనలో పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్( ఐజేయం) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రింది ప్రతినిధులు పాల్గొని పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. డేవిడ్ ఐజేఎం పిఓ ప్రోగ్రామ్ ఆఫీసర్. ఫ్రాన్సిస్ తంబి (క్రాఫ్ట్) ఎన్జీవో డైరెక్టర్. తిరుపతి రావు ఐజేయం స్టేట్ కోఆర్డినేటర్. ఈ అవగాహన సదస్సులో ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగానికి చెందిన కీలక అధికారులు పాల్గొన్నారు. వెట్టిచాకిరీ నిరోధక చట్టాలపై పోలీసు సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించడం. హ్యూమన్ ట్రాఫికింగ్‌ను (మానవ అక్రమ రవాణా) అరికట్టడంలో పోలీసులు అనుసరించాల్సినమెరుగైన పద్ధతులు, దర్యాప్తు ప్రక్రియ, బాధితులకు అందించాల్సిన సహాయంపై వక్తలు వివరించారు. ఎన్జీవోలు, పోలీసుల మధ్య సమన్వయం పెంచుకోవడం ద్వారా బాధితులను గుర్తించి, వారిని ఆదుకోవాలని సూచించారు. డి. శ్రావణ్ కుమార్ ఏలూరు డీఎస్పీ, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు, ఏలూరు పోలీస్‌కాని కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ అఖిల్ జామ, ఎస్సైలు, మహిళా ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట రుణాల మంజూరులో కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### బ్యాంకర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి





ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో రుణాల అర్హత కార్డులు కలిగిన ప్రతీ కౌలు రైతుకు సాగుకు రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బ్యాంకర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం జిల్లా బ్యాంకర్ల సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 65 వేల మందికి పైగా కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు జారీ చేశామని, వీరిలో కేవలం 23 వేల మంది కౌలు రైతులకు మాత్రమే 375 కోట్ల రూపాయల రుణాల మంజూరు లక్ష్యానికి గాను కేవలం 124 కోట్ల రూపాయలు మాత్రమే మంజూరు చేయడంపై బ్యాంకర్ల పనితీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, సాగులో 90 శాతానికి పైగా ఉన్న కౌలు రైతులకు పరపతి సౌకర్యాన్ని విరివిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. కౌలు రైతులకు పంటరుణాలు మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని, ఇందులో ఎటువంటి రాజీకి అవకాశం లేదన్నారు. మిగిలిన కౌలు రైతులకు కూడా సాగు రుణాలు అందించి లక్ష్యాలను సాధించాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళికలో ప్రాధాన్యతా రంగాలలో వ్యవసాయ అనుబంధ రంగాలకు 13 వేల 845 కోట్ల రూపాయల రుణాల లక్ష్యానికి గాను, 18 వేల 065 కోట్ల రూపాయలు రుణాలు అందించి లక్ష్యాలను సాధించారన్నారు. ఎంఎస్ఎంఈ లకు సంబంధించి 3,343 కోట్ల రూపాయల రుణాల లక్ష్యాలకు గాను కేవలం 2762 కోట్ల రూపాయలు మాత్రమే లక్ష్యాలను సాధించారని, లక్ష్య సాధన చేయని బ్యాంకర్లు తమ కేటాయించిన లక్ష్యాల మేర సాధించాలని కలెక్టర్ చెప్పారు. రుణ అర్హత కలిగిన రైతులు, పాడిరైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో సంబంధిత అధికారులు, బ్యాంకర్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రుణాల మంజూరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బ్యాంకర్లు తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దిశగా బ్యాంకర్లు, అధికారులు కృషిచేస్తే వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను త్వరితగతిన సాదించేందుకు వీలుకలుగుతుందన్నారు. జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఎంతో అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని, పారిశ్రామిక ప్రగతికి దోహదపడే విధంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను స్థాపించే వారిని ప్రోత్సహించేవిధంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు, రుణాల మంజూరులో సమస్యల పరిష్కారానికి లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.

**సైబర్ మోసాలపై ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

ఇటీవల సమాజంలో బాగా పెరిగిన సైబర్ మోసాలపై వాటి బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలపై గ్రామస్థాయిలో రైతులు, డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురై తమ డబ్బులను పోగొట్టుకుంటే వాటిపై వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేసేలా వారిలో అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ సత్యనారాయణరెడ్డి ఆర్బీఐ ప్రతినిధి డి. కిరణ్ కుమార్, ఎల్డిఎమ్ నీలాద్రి, నాబార్డ్ డిసిఎం అనిల్ కాంత్, ట్రాన్స్కో ఎస్ఈ బి.ఎం. అంబేద్కర్ , డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ అధికారి విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జీఎం. వెంకటరావు, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖల జేడీలు హబీబ్ భాష, రాజ్ కుమార్, గోవింద రాజులు, ఉద్యానవనశాఖ డిడి షాజా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ముక్కంటి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి జితేంద్ర బాబు, మెప్మా పీడీ రాజబాబు, వివిధ బ్యాంకులు ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రామిక శ్రమకు గౌరవం : మంత్రి మంత్రి నిమ్మల

## వెలివెలలో ఉపాధి హామీ శ్రామికులకు భోజనాలు ఏర్పాటు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు
పేదల సేవే పరమావధిగా భావిస్తూ పాలకొల్లు నియోజకవర్గంలో ఉపాధి హామీ శ్రామికుల శ్రమను గుర్తించి గౌరవించడం తన బాధ్యతగా తీసుకున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలో 45 రోజులుగా మండుటెండలో కష్టపడి పనిచేసిన శ్రామికులకు కార్యక్రమం ముగింపుగా ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసి వారితో సమయం గడిపారు. ఈ సందర్భంగా శ్రామికులతో మమేకమై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి, లక్కీ డ్రా ద్వారా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే మంత్రి ఇచ్చిన పిలుపుతో దాతల సహకారంతో గత 45 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చుతూ మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే పెన్షన్లను పెంచి అందజేస్తున్నామని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేల, రూ.10 వేల, రూ.15 వేల వరకు పెంపు అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో పలుగున్ననాయకులు, ఎంపీడీఓ ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు,ఎం ఈ ఓ వీర స్వామి, పాముల రజని కుమార్, బోడపాటి వెంకటరమణ, కందుల వెంకటేశ్వరరావు, దొమ్మేటి యేసుదాసు, కోటి రాశీబాబు, కండి బోయిన నాగరాజు, తోకల సునీల్ బాబు, కందిబోయిన నాగేశ్వరావు, బందే ల ఆశీర్వదం, పెద్దింటి శ్రీను వాసు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కునూరు మండలంలో ఘనంగా ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ



ప్రజాభూమి - కుకునూరు
కుకునూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని ఓటరు జాబితాలను పరిశీలన నమోదు మరియు సవరణ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ములిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి అర్హుడైన పౌరుడు ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో ముఖ్యమని అన్నారు. ఓటర్లందరూ తమ వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మహిళ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విజ్ఞాని విహారి విద్య సంస్థ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు
ప్రభుత్వ నిబంధన పాటించకుండా జీవో నెంబర్ ఒకటి విరుద్ధంగా విజ్ఞాని విహారి విద్య సంస్థల యాజమాన్యం వారు పాఠ్యపుస్తకాల పేరుతో అధిక ఫీజులకు తెరలేపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్ మాట్లాడుతూ నూజివీడు మండలం మోరసపూడి పరిధిలో ఉన్న విజ్ఞాని విహారి విద్యాసంస్థల యాజమాన్యం వారు పాఠ్య పుస్తకాలు పేర్లతో విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులకు వసూలు చేస్తున్నారని, ఎవరైనా ఇది తప్పు అని అడిగేటువంటి వ్యక్తులపై దాడికి పాల్పడుతున్నారని అన్నారు, చర్యలు తీసుకోలేని పక్షంలో ఏఐఎస్ఎఫ్,ఏలూరు జిల్లా నాయకత్వ ఆధ్వర్యంలో ఆందోళనకు స్వీకారం చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా కార్యదర్శి కె. సిద్దు, నూజివీడు టౌన్ నాయకులు సంతోష్, రవి పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా అన్ని పత్రాలు కలిగి ఉండాలి



ఏలూరు ట్రాఫిక్ సిఐ లక్ష్మణరావు

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా.
ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్‌కుమార్ ఆదేశాలపై ఏలూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు తన సిబ్బందితో కలిసి నగరంలో పలు కీలక చర్యలు చేపట్టారు. ఏలూరు ప్రధాన కోడళ్ళలో వాహన తనిఖీలను నిర్వహించి. పలు కీలక సూచనలు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. పత్రాలను భౌతిక రూపంలోనే కాకుండా, డిజీలాకర్ లో ఉన్న డిజిటల్ కాపీలను కూడా పోలీసు అధికారులు అంగీకరిస్తారని స్పష్టం చేశారు. పత్రాలు లేని పక్షంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాద సమయాల్లో ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని అవగాహన కల్పించారు.

**ట్రాఫిక్ ఆక్రమణల తొలగింపు :** శాంతినగర్ జంక్షన్ నుండి సౌభాగ్యలక్ష్మి గుడి వరకు ఉన్న ప్రధాన రహదారిని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పరిశీలించారు. రోడ్డు పక్కన మరియు ఫుట్‌పాత్‌లపై తోపుడు బండ్లు, దుకాణాల వల్ల ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతుండటంతో, వారిని క్రమబద్ధీకరించాలని సూచించారు. రోడ్డు ఆక్రమణల వల్ల వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారులకు కఠిన హెచ్చరికలు, తగిన సూచనలు జారీ చేశారు. ప్రైవేటు స్కూల్ మరియు కాలేజీ బస్సుల డ్రైవర్లు, యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. బస్సులను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ బస్సులను ఆపకూడదని ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా బస్సులను నిబంధనలకు అనుగుణంగానే నడపాలని, నిర్దేశించిన షరతులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను హెచ్చరించారు. ఈ తనిఖీలు, అవగాహన కార్యక్రమాల ద్వారా నగరంలో ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరచడానికి మరియు ప్రమాదాలను నివారించడానికి ఏలూరు ట్రాఫిక్ పోలీసులు కృషి చేస్తున్నారు.

## మానవత' నూతన అధ్యక్షునిగా 'ముత్యాల రామారావు'

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు
పాలకొల్లు మండల మానవత శాఖకు 2026-27 సంవత్సరానికి అధ్యక్షుడిగా ముత్యాల రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక రోటరీ క్లబ్ భవనములో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ముత్యాల రామారావు పాలకొల్లు మండల శాఖ ఏర్పాటు నుంచి డైరెక్టర్స్ బోర్డ్ కన్వీనర్‌గా వ్యవహరిస్తూ, సేవాకార్యక్రమాలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతేకాక గత 28 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్‌లో వివిధ హోదాలలో సేవలందించారు. ప్రస్తుత అధ్యక్షుడు బొక్క రమాకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షునిగా ధనాని సూర్యప్రకాష్, కార్యదర్శిగా ఇంటి శివరామగోపాల్, సహాయ కార్యదర్శిగా శిద్ధిరెడ్డి వేణుగోపాలస్వామి, కోశాధికారిగా దేవళ్ల రవికిరణ్, కార్యవర్గ సభ్యులుగా జక్కంపూడి రామప్రసాద్, షేక్ పీర్ సాహెబ్, గుడాల హరిబాబు, ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్ ఎన్నికయ్యారు. మండల డైరెక్టర్స్ బోర్డ్ చైర్మన్ డా॥ కె.ఎస్.పి.ఎన్. వర్మ, జిల్లా కమిటీల డైరెక్టర్స్ ముత్యాల శ్రీనివాస్, పి.ఎస్. ప్రతాపరాజు, మద్దాల శ్రీనివాసరావు (వాసు), కార్యదర్శి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, ఇంకా పలువురు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ విద్యాసంస్థల



అదినేత మద్దాల శ్రీనివాసరావు (వాసు) 10 వేల రూపాయలు విరాళం అందించారు.

## బాల కార్మికులు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రజాభూమి - కుకునూరు
బాల కార్మికులు, బాల్య వివాహాలు లేని బాలల స్నేహపూర్వక గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల సంరక్షణ విభాగం చైల్డ్ ఫండ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు .ఈ సందర్భంగా గాంధీ బాబు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులు బాలల వ్యవస్థలపై సమస్యలపై నిరంతరం సమీక్షల నిర్వహించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం సంబంధిత శాఖల



సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మిర్చి తోటల వంటి ప్రాంతాల్లో బాల కార్మికులు పనిచేసే అవకాశం ఉన్నందున గ్రామ మండల స్థాయి కమిటీలు తరచూ తనిఖీలు నిర్వహించాలని బాల కార్మికులను గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. బాలల విద్య ,ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని బాల కార్మికులు లేని సమాజ నిర్మాణమే అందరి లక్ష్యంగా ఉండాలని గాంధీ బాబు పిలుపునిచ్చారు. మండలంలోని వలస ఆదివాసి పిల్లల విద్యాభ్యాసానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలల్లో ఉండేలా అవసరమైన ధ్రువపత్రాలు అందించి వారిని చేర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని రామాపురం గొట్టపుతోగు రేగుల చెరువు గ్రామాలకు చెందిన వలస ఆదివాసీలు తమ పిల్లలకు ఆధార్ కార్డులు మంజూరు చేయాలని గాంధీ బాబు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు డిప్యూటీ తహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో కే సి హెచ్ నాగరాజు, సిడిపిఓ అనంతలక్ష్మి ,చైల్డ్ ఫండ్ ఇండియా భద్రాచలం ఫీల్డ్ ఆఫీసర్ బుచ్చిబాబు, జిల్లా బాలల సంరక్షణ విభాగం సభ్యులు రాజ్ కుమార్, రాజేష్ , ఎంఈఓ 2 గిరి భగవాన్ దాస్, ఓఎఫ్ఐ ప్రతినిధి ,మని గోపాల్, చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రుక్మిణి, మయూరి పంచాయతీ సెక్రటరీ, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు ,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణలో ఎల్ టి ఆర్ భూములను చేర్చవద్దు. అఖిల భారత రైతు-కూలీ సంఘం ( ఏ ఐ కే ఎం ఎస్) డిమాండ్

ప్రజాభూమి - బుట్టాయగూడెం
పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం చేస్తున్న భూసేకరణలో ఆదివాసి, గిరిజనుల సాగులో ఉన్న భూములను చేర్చవద్దని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుట్టాయిగూడెంలో న్యూ డెమోక్రసీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కే ఎస్) జిల్లా నాయకుడు కారం రాఘవ, అఖిలభారత ఆదివాసి వేదిక ( ఏ ఐ టీ ఎఫ్) జాతీయ కన్వీనర్ ఎస్ రామ్మోహన్, ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్) జిల్లా కన్వీనర్ తగరం బాబురావు లు మాట్లాడుతూ గతంలో 1/70 యాక్ట్ పరిధిలో ఉన్న ఎల్ టి ఆర్ భూములను ఆదివాసి గిరిజనులు 25 సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను, పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ అధికారులు గిరిజనేతర రైతులకు హక్కులు




కల్పించి ప్యాకేజీ కోసం సేకరించడం రెవెన్యూ యంత్రాంగానికి తగదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ భూసేకరణపై సిబిసిఐడి ద్వారా సమగ్ర విచారణ చేసి, అక్రమదారులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజనులు పోరాడి సాధించుకున్న 1/70 చట్టం, పిసా చట్టం, గ్రామసభలను అధికారులు దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. గతంలో ఎల్.టి.ఆర్ పరిధిలో ఉన్న భూములను ప్రభుత్వమే ఆదివాసి గిరిజనులకు పంపిణీ చేసిందని అలాంటి భూమికి నేడు రెవెన్యూ యంత్రాంగం ఆర్ అండ్ ఆర్ భూసేకరణ అధికారులు కలసి పెద్ద ఎత్తున అక్రమణాలకు, దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. తరతరాలుగా భూమిని నమ్ముకుని, భూమిపై ఆధారపడి జీవిస్తున్న వీరిపై పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ భూసేకరణ పేరుతో ఆదివాసీలను తీవ్ర మోసం చేస్తున్నారని, ఆదివాసీల సాగులో ఉన్న భూములను ప్యాకేజీలోకి తీసుకొని వారి జీవితాలను ఛిద్రం చేస్తున్నారని అన్నారు. ఈ ధర్నాలో పిడిఎస్ యు నాయకులు ఇ. భూషణం, బి.వినోద్, మడకం శాంత కుమారి, మడకం దుర్గమ్మ, యు వెంకమ్మ, అవ్వాసు దుర్గారావు, సవలం లక్ష్మి, బుద్దుల రవి, మడకం వీరమ్మ, కట్టం రామమ్మ, మడకంకేసయ్య, ధర్మల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం వారి పెళ్లిలో పాల్గొన్న జగన్మోహన్ రెడ్డి

### చింతలపూడి నియోజకవర్గ నుండి వందలాదిగా తరలి వెళ్లిన అభిమానులు



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట
చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, మన కామవరపుకోట వాస్తవ్యులు కంభం విజయరాజు కుమారుడి వివాహం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. చింతలపూడి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయ రాజు ఆహ్వానం మేరకు ఈ రోజు మంగళగిరిలోని ఎస్ కన్వెన్షన్ సెంటర్లో ఆయన కుమారుడు గౌతమ్ (ఐపీఎస్) - కీర్తిరావు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం చేశారు. కామవరపుకోట మండలంలోని వైఎస్ఆర్సిపి అభిమానులు ర్యాంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. జిల్లా నలుమూల నుండి వైఎస్ఆర్సిపి తరలి వెళ్లారు.

## మోడీ పాలన భారత దేశపు తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మైలురాయిని అధిగమించారు

### ఎంపీ పాకా వెంకట సత్య నారాయణ



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు
భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాని మోదీ నాయకత్వంలో పరిష్కరిస్తూ వాటిని అధిగమించాలని.. భారత దేశ అభివృద్ధి ఆయన నేతృత్వంలో పురోగమించాలని ఆకాంక్షిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాల విజయవంతమైన పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం రాజ్య సభ సభ్యులు పాకా సత్య నారాయణ పాలకొల్లు క్షీరరామం శివాలయంలో ప్రత్యేక శివపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆలయ గాలిగోపురం ద్వారం వద్ద ఆలయ పాలకవర్గంలో పాటు బిజెపి నాయకులు కూడా రాజ్యసభ సభ్యునికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ఆయనకు సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానించారు. ముందుగా వినాయకుడిని దర్శించుకున్నారు. వేదమంత్రాలతో పూజలు చేశారు అనంతరం పంచారామ క్షేత్ర క్షీరా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం గత 12 ఏళ్లలో ఏమైనా గణనీయమైన పురోగతిని సాధిస్తుందన్నారు .. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచ స్థాయికిపురోగమించిందన్నారు..12 ఏళ్ల మోడీ పాలన భారత దేశపు తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మైలురాయిని అధిగమించిందని, రాబోయే రోజుల్లో దేశం అగ్రస్థాయికి వెళుతుందని ఆకాంక్షిస్తూ శివుడిని ప్రార్థించినట్లుచెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మీసాల రాము ఉన్నమట్ల కబర్ది, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్,వేరుకొండ దుర్గాప్రసాద్,మల్లవోలు సురేష్,తొలేటి చంటి,రమేష్,దొంగ కుమార్,నాళం బాబీ,సురేఖ,శ్యామల గౌరీ,సలది రామచంద్రరావు,కొణిజేటి గుప్తా,చేగొండి బాబీ,బెల్లంకొండ నరసింహారావు,కోరాడ సూరిబాబు,పడవల ఉమా శ్రీనివాస్,వల్లభు దుర్గాప్రసాద్,కోట మల్లేశ్వరరావు ,ఈ ఓ ముచ్చర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రావిచర్లలో ఘనంగా నటసింహం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు
రావిచర్ల గ్రామంలోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద హిందూపురం ఎమ్మెల్యే, నటసింహం శ్రీ నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను అభిమానులు కార్యకర్తలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేకును నూజివీడు ఏ ఎం సి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు స్కూల్ పిల్లల్లతో కలిసి కట్ చేయడం జరిగింది... అనంతరం స్కూల్ పిల్లలకు ఉచిత పుస్తక, పెన్నులు పంపిణి కార్యక్రమం జరిగింది... ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లావు ప్రసాద్, తెలుగు పార్టీ అధ్యక్షులు లావు మురళి కృష్ణ మాజీ గ్రామ ఉప సర్పంచ్ ముల్లంగి మోషే మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి నాయకులు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది...

## ప్రతిభకు ప్రోత్సాహం.. విద్యార్థుల అభినందన సభ



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి
ఆగిరిపల్లి మండలంలోని సగ్గూరు గ్రామంలో ప్రతిభావంతులైన విద్యార్థుల అభినందన సభ నిర్వహించి, 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను నగదు బహుమతులు, జ్ఞాపికలు, పెద్దబాలశిక్ష పుస్తకాలతో సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులకు విద్య, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత లక్ష్యాల సాధనపై సూచనలు అందించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయగా, గ్రామంలో గత 27 ఏళ్లుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, యువజన సంఘ సభ్యులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మ్ ఈ ఓ సిలారపు హేబేలు, ఉప్పులూరి టైటాస్ పాల్, గంట సత్యనారాయణ-ఇందిరా దేవి, కె వి నారాయణ, చౌటపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవడగూరు, యాడికి మండలాలలో ఉపాధి హామీ కూలీలకు మహిళలు, చిన్న పిల్లల భద్రతపై అవగాహన

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



పెద్దవడగూరు మండల పరిధిలోని కిష్టపాడు, కొండుపల్లి, యాడికి మండలం 85 నిట్టూరు గ్రామాలలో ఆయా సి.ఐ, ఎస్సైలు బుధవారం విస్తృతంగా పర్యటించి ఉపాధి హామీ ఎం ఎన్ ఆర్ ఈజీఎస్ పనులు జరుగుతున్న ప్రదేశాలకు స్వయంగా వెళ్లారు. అక్కడ పనుల్లో నిమగ్నమై ఉన్న ఉపాధి కూలీలను కలిసి, వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సి.ఐ, ఎస్సైలు మాట్లాడుతూ రోజువారీ పనుల నిమిత్తం ఉపాధి హామీ క్షేత్రాలకు వచ్చే మహిళా కూలీలు, వారి వెంట వచ్చే చిన్న పిల్లల రక్షణ, భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆధునిక నేరాలు, సాంకేతికతపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మహిళా కూలీలందరూ తమ మొబైల్ ఫోన్లలో 'శక్తి యాప్' ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో ఈ యాప్ మహిళలకు రక్షణ కవచంలా పనిచేస్తుందని వివరించారు. అలాగే మహిళల భద్రత, హక్కుల కోసం ప్రభుత్వం అందిస్తున్న 'స్త్రీ రక్ష పోర్టల్' గురించిన వివరాలను కూలీలకు అవగాహన పరిచారు. ?ఎలాంటి ఆపద లేదా అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే 'డైల్ 100' లేదా జాతీయ అత్యవసర నంబర్ '112' కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. చిన్నపిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరిస్తూ, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే '1098' చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. పిల్లలను పనులకు కాకుండా బడులకు పంపాలని పిలుపునిచ్చారు.?యువత, విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. గ్రామాల్లో గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని, సమాచారం తెలిస్తే పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రస్తుత రోజుల్లో ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాల పట్ల కూలీలు జాగ్రత్తగా ఉండాలన్నారు. గుర్తుతెలియని లింకులు నొక్కవద్దని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురై డబ్బులు పోగొట్టుకుంటే, వెంటనే '1930' నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్లు) ఆయా గ్రామాలకి చెందిన పలువురు మహిళా ఉపాధి కూలీలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణం పనులు పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని చలివెందుల మచ్చగిరి కొండపై జరుగుతున్న దేవాలయ పునర్నిర్మాణ పనులను బుధవారం స్థానిక నాయకులు పరిశీలించారు. 300 వందల సంవత్సరాల అతిపురాతనమైన, అత్యంత శక్తివంతమైన గవి రంగనాథస్వామి దేవాలయ పునర్నిర్మాణం సందర్భంగా హరికిషోర్ రెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి సహకారంతో కొండూరు బ్రహ్మానంద రెడ్డి, చలివెందుల లక్ష్మీనారాయణ రెడ్డి, రవీంద్రా రెడ్డి, నాగభూషణ రెడ్డి, చిన్నారెడ్డిల పర్యవేక్షణలో జరుగుతున్న అద్భుతమైన నిర్మాణ పనులను దైవ దర్శనానికి వెళ్లిన హిందూపురం సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. మహోన్నతమైన ఆలయ పునర్నిర్మాణానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపి హనుమంత రెడ్డి, హిందూపురం పట్టణ మాజీ అధ్యక్షులు సాదిక్, ఫుడ్ మార్ట్ మంజునాథ్ రెడ్డి, సరోజమ్మ, వైసిపి నాయకులు రాచపల్లి మహేంద్రనాథ్ రెడ్డి, గుడ్డంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చలివెందుల అజయ్ రెడ్డి, గోవింద రెడ్డి, జయ రంగప్ప, శ్రీరామి రెడ్డి, సడ్లపల్లి బుస్సా శ్రీనివాస్ రెడ్డి, వడ్డిపల్లి శీన తదితర పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగా అభ్యసనం చేయాలి

### -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను అభ్యసనం చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వి.క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో యోగా అభ్యసనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యోగా వల్ల మానసికంగా, శారీరకంగా అందరూ ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి రోజు ప్రజలందరూ యోగా చేసి ఆరోగ్యకరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ బద్రినాథ్, సంయుక్త కార్యదర్శి రమేష్, కోశాధికారి రవిశంకర్, యోగా కేంద్రం ప్రతినిధి మహేంద్ర, యోగా టీచర్లు, మున్సిపల్ డి ఈఈలు లోకేష్, మదన్ కుమార్, ఆర్.ఐ. షావలి, టీఎంసీ గంగులయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 16 నుండి కైవారం తాతయ్య ఉత్సవాలు

### -కరపత్రాల విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుండి రెండు రోజుల పాటు కైవారం తాతయ్య జీవ సమాధి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యోగి నారాయణ సేవా సమితి అధ్యక్షులు రవిశంకర్ మాట్లాడుతూ, శ్రీ క్షేత్ర కైవారంలో తాతయ్య జీవ సమాధి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు నలమూలల నుండి ఎంతోమంది గురువుల విచ్చేస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తాతయ్య భక్తులు పాల్గొని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ప్రతినిధులు సంతేబిదనూరు రాజప్ప, కడగత్తూరు సూర్యనారాయణ రెడ్డి, హనుమంతప్ప, వెంకటరాముడు, రామకృష్ణ, మెకానిక్ బసవరాజు, బాబన్న, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఫెడ్ కాన్ నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం రూరల్ ప్రాంతంలోని ఫెడ్ కాన్ క్రాకర్స్ నిల్వ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ సందర్శించి అక్కడ భద్రపరిచిన నిలువల వివరాలు చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించారు. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధన మేరకు ఫెడ్ కాన్ కార్యకలాపాల నిర్వహణ రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం అక్కడే పని చేస్తున్న ఉద్యోగ సిబ్బంది పనితీరుపై అరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రంలో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ప్రమాద సంఘటనలు జరగకుండా గట్టి నిఘాతో పాటు వర్షాకాల పరిస్థితుల్లో పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా విషయంలో ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అలాగే అగ్నిమాపక పొల్యూషన్ కంట్రోల్ అధికారుల ఆధ్వర్యంలో కూడా పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న స్టాక్ నిర్వహణ ప్రమాణాలు భద్రత చర్యలపై జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల సమన్వయంతో సమస్యలు లేకుండా ఫెడ్కాన్ క్రాకర్స్ కేంద్రంలో జాగ్రత్తగా నిర్వహణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ తాసిల్దార్ ఉదయ భాస్కర్, ఆర్ ఐ సందీప్ కృష్ణ, ఫెడ్కాన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ సందర్శించిన: ఎంపీ అంబిక

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురంలోని బీసీ స్టడీ సర్కిల్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడి మౌలిక వసతులు, శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాను. జిల్లాలో ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో బీసీ స్టడీ సర్కిల్ కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు, సిబ్బందితో చర్చించాను. బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి లైబ్రరీ, తరగతి గదులు, వాష్‌రూమ్స్‌తో పాటు ఇతర వసతులను పరిశీలించి, స్టడీ సర్కిల్‌ను ఆధునికీకరించేందుకు అవసరమైన మరమ్మతులు మరియు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. మన బీసీ యువతకు మెరుగైన శిక్షణ, ఆధునిక వసతులు కల్పించి మరింత మంది ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా బీసీ స్టడీ సర్కిల్‌ను ఆదర్శవంతమైన శిక్షణా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. యువత అభివృద్ధే జిల్లా అభివృద్ధికి బలమైన పునాది అనే నమ్మకంతో నిరంతరం కృషి చేస్తానన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారిని కొఠారి కుష్బూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### -తెలుగు తమ్ముళ్ల ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు

### -1040 మంది రక్తదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్





హిందూపురం శాసనసభ్యులు, ప్రముఖ అగ్ర కథానాయకులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు బుధవారం హిందూపురం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జై బాలయ్య, జై జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సైతం బాలకృష్ణ జన్మదిన వేడుకలను నిర్వహించారు. దీనికి తోడు హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సర్కిల్ వద్ద బాలయ్య జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అలాగే పట్టణంలోని పలు దేవాలయాల్లో బాలకృష్ణ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. దీనికి తోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. కార్యకర్తలు, అభిమానులు 1040 మంది రక్తదానం చేశారు. ఇకపోతే బాలకృష్ణ జన్మదిన సందర్భంగా ప్రజా సంఘాలు, అభిమాన సంఘాల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఎన్.బి.కె. అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నిర్వహణపై బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు శిక్షణ

### -జూన్ 15 నుంచి ఇంటింటి సర్వేకు సిద్ధం కావాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు హిందూపురంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బీఎల్‌వోలు, సూపర్ వైజర్లు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు విధానం, ఇంటింటి సర్వే నిర్వహణ, ఓటర్ల వివరాల ధృవీకరణ, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా





మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మాట్లాడుతూ జూన్ 15 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి బీఎల్‌వో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా, అనర్హుల వివరాలు తొలగించేలా క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ మహేష్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేయించాలని సూచించారు. ముఖ్యంగా 2002 సంవత్సరం తర్వాత జన్మించిన ఓటర్ల వివరాలు నమోదు చేసే సమయంలో అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలని బీఎల్‌వోలకు సూచించారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, వారి సహకారంతో ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు కృషి చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ చంద్రమ్మ, టీపీఓ అబ్దుల్ సత్తార్, ఎంపీడీవో దామోదరమ్మ, డిప్యూటీ ఎంపీడీవో నారాయణ, ఎన్నికల విభాగం సిబ్బంది సురేష్, బాబయ్య, నవీన్ తో పాటు పట్టణ, రూరల్ మండలాల పరిధిలోని సూపర్ వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## యం పి ఆర్ డ్యామ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



గార్లదిన్నె మండల పరిధిలోని ఎం పి ఆర్ డ్యాం మిడ్ పెన్నార్ (పెనకచర్ల డ్యాం) ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బుధవారం మధ్యాహ్నం పలు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డ్యాం వద్ద జరుగుతున్న గేట్ల మరమ్మతు పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ డ్యామ్ ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



పర్యాటకులకు వసతి కల్పన, రోడ్డు నిర్మాణం బోటింగ్ సౌకర్యం, వసతి సముదాయాలకు మరమ్మతులు ఇతర సుందరీకరణ పనులు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక అభివృద్ధి లో భాగంగా దీనికై ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా అనంతపురం నగరానికి దగ్గరగా ఉన్న ఈ జలాశయ ప్రాంతాన్ని అన్ని విధాల తీర్చిదిద్ది అభివృద్ధి చేసి పర్యాటకులకు ఉపయోగకరంగా ఉండే విధంగా చేస్తామన్నారు. ప్రజలు కూడా ఇలాంటి ప్రదేశాలను కుటుంబ సమేతంగా సందర్శించి ప్రకృతిని ఆస్వాదిం చాలన్నారు. జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్న ఈ ప్రాంతంలో రిసార్ట్ హోటల్ ఏర్పాటు అలాగే ప్రస్తుతం ఉన్న భవన సముదాయా గెస్ట్ హౌస్ లను పునరుద్ధిస్తామని తెలిపారు. డ్యాంలో పర్యాటకులకు అనుకూలంగా నీళ్లు ఉన్నాయని అందువల్ల పర్యాటకులు సులువుగా వచ్చే విధంగా రోడ్ల నిర్మాణం బోటింగ్ సౌకర్యం, గార్డెన్, వసతి గృహాలు నిర్మాణం ఇతర స్థానిక సంస్కృతిని కలగలిపి పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డాం అందాలను బ్యాక్ వాటర్ ను సురక్షితంగా ప్రజలు వీక్షించడానికి పర్యాటకులకు అనువైన అన్ని వసతులు ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్, టూరిజం, రోడ్లు భవనాలు, రెవెన్యూ, పోలీసు విద్యుత్తు, అటవీ పంచాయతీ తదితర శాఖ అధికారులు సమన్వయంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని రాబోయే రోజుల్లో ఈ డ్యాం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ సుధాకర్ రావు, జిల్లా పర్యటక శాఖ అధికారి ఓబులమ్మ, గార్లదిన్నె ఈరమ్మ, ఎంపీడీవో గోపాల్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## జలధారలో ప్రజాచైతన్య జలహారతి..

### - జన జాగృతికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జి.కొండూరు మండలం, పినపాక గ్రామంలో బుధవారం నిర్వహించిన "జలధార--జలహారతి" కార్యక్రమం ప్రజా భాగస్వామ్యానికి, చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. కొత్త అధ్యాయానికి పునాది అయింది. జిల్లాలో తొలిసారిగా పూర్తిగా ప్రజలు, రైతుల సహకారం, సామాజిక బాధ్యతతో ఫీడర్ ఛానల్ (పులివాగు) పునరుద్ధరణ చేపట్టి నీటి ప్రవాహానికి కొత్త జీవం పోశారు. గంగదేవి చెరువు ఫీడర్ ఛానల్ పూడిక తీసే పనులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ప్రభుత్వానికి ప్రజలు చేయికలిపితే మంచి ఫలితాలు సాధించవచ్చని నిరూపించిన ఈ ఘటన జల వనరుల సంరక్షణలో కొత్త మైలురాయిగా నిలిచింది. ఫీడర్ ఛానల్‌లో మేట వేయడం, కంప బాగా పెరిగిపోవడం వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో చెరువులోకి నీటి చేరిక బాగా తగ్గింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో పూర్తిస్థాయిలో నీరు నిలిచేలా జలధార జలహారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా 100 రోజుల కార్యాచరణతో వడివడిగా ముందుకుతీసుకెళ్తోంది. ఈ కార్యక్రమం స్ఫూర్తిగా తీసుకొని స్థానిక ప్రజలు మన చెరువు.. మన బాధ్యతగా భావించి, ప్రభుత్వంతో కలిసి ముందడుగు వేసి ఫీడర్ ఛానల్ పూడిక తీత పనులు ప్రారంభించారు. మనుషులు పనిచేయడానికి వీల్లేకపోవడం వల్ల యంత్రం సాయంతో పనులు ప్రారంభించారు. ఈ పనుల వల్ల దాదాపు 1,200 మీటర్ల ఛానల్ బాగయి.. వచ్చే వర్షాకాలంలో చెరువు బాగా నిండటానికి దోహదం చేస్తుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. జలవనరుల సంరక్షణలో ప్రజల చొరవ అత్యంత కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. పులివాగు ఫీడర్ ఛానల్ పునరుద్ధరణకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, ప్రజలు కలిసి చేసిన ఈ మంచి పని ఓ నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు.

జల వనరుల సంరక్షణ, రైతులకు సాగు నీరు, భూగర్భ జలాల పెంపు లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జలధార-జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోనూ 400కు పైగా చెరువుల్లో ఉపాధి హామీ అనుసంధానంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. పులివాగు ఫీడర్ ఛానల్ అభివృద్ధి పనులు శ్రామికులతో చేయడానికి వీల్లేకపోవడం వల్ల గౌరవ ఎమ్మెల్యే దార్శనికత, ఆలోచన మేరకు ప్రజాభాగస్వామ్యంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ఆయన కూడా భాగస్వామ్యమయ్యారని తెలిపారు. ఇదే స్ఫూర్తి మిగిలిని నియోజకవర్గాల్లోనూ కనిపించి జలధార-జలహారతి కార్యక్రమంలో జిల్లాను నెం.1గా నిలపాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, సమన్వయ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మన ఊరి కోసం సేవా సంస్థ ఆద్వర్యంలో వెల్లువిరిసిన మానవత్వం..

- బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న బాలుడికి రూ.57,859 ఆర్థిక సాయం..
- మరింత మంది దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి



ప్రజాభూమి, ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం గ్రామానికి చెందిన గుంటి ప్రసాద్--లక్ష్మిప్రియ దంపతుల పెద్ద కుమారుడు జై కైలాష్ (10) బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి వైద్య ఖర్చులు రోజురోజుకు పెరుగుతుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాలుడి పరిస్థితిని తెలుసుకున్న మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, దాతలు, మిత్రుల సహకారంతో విరాళాలు సేకరించి మొత్తం రూ.57,859ను బాలుడి తల్లి లక్ష్మిప్రియ ఫోన్‌పే ఖాతాకు మంగళవారం పంపించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, జై కైలాష్ చికిత్సకు ఇంకా భారీ మొత్తంలో నిధులు అవసరమవుతున్నాయని తెలిపారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు తమ వంతు సహాయం అందించి బాలుడి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. చిన్న మొత్తమైనా విరాళంగా అందిస్తే బాలుడి చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విరాళాలు పంపదలిచిన వారు మెటికల లక్ష్మిప్రియ అకౌంట్ నంబర్: 35368680192, ఫోన్‌పే: 8297278708 నెంబర్లకు పంపాలని సూచించారు. జై కైలాష్ త్వరగా కోలుకుని ఆరోగ్యవంతంగా తిరిగి ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ సంస్థ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్, సామల చెంగయ్య, ఉప్పల రామకృష్ణ, పుత్తా సుధీర్ రాయల్, జానపాటి సుబ్బరాయుడు, చింతగింజల సుధాకర్, పోలిచెర్ల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం-అభివృద్ధికి గీటురాయిగా నరేంద్ర మోదీ పాలన

## శ్రీ వల్లీ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా స్థానిక పట్టణంలోని శ్రీ వల్లీ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుదీర్ఘ పాలనలో 4399 రోజుల పాటు దేశానికి నిరంతర సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా కరోనా కష్టకాలంలో ఉచిత బియ్యం, కోవిడ్ వ్యాక్సిన్ అందించిందని తెలిపారు. అలాగే ట్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు, అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు వంటి చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. జన్ ధన్ యోజన, ముద్రా యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యంతో దేశ అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధి, జాతీయ రహదారుల విస్తరణతో పాటు కోవిడ్ సమయంలో 60 దేశాలకు వ్యాక్సిన్ పంపిణీ ద్వారా భారత్ అంతర్జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత, మంజుల, కీర్తన, విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు విశ్వనాథ రెడ్డి, దివాకర్, సురేష్, జయన్న, ఆలయ ప్రధాన అర్చకులు గిరిస్వామి, సింగనమల సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం

## రేపు జరగబోయేర్యాలీని విజయవంతం చేయండి

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

వైకాపా అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో శుక్రవారం నిర్వహిస్తున్న వెన్నుపోటు కు రెండేళ్ళు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం వైఫల్యాలని ప్రజలకు తెలియజేసేందు కు నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టో,సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా, అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిందన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు జరుగు తున్న ర్యాలీలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, కుల సంఘ నాయకులు, మాజీ కౌన్సిలర్లు , ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ప్రతిరోజు ఒక గంట యోగ సాధనతో దరి చేరని అనారోగ్యాలు - ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్



పులివెందుల జూన్ 10( ఆంధ్రప్రభ) ప్రతిరోజు ఒక గంట యోగా సాధన చేయడం వలన అనారోగ్యా లు దరి చేరవని ఆర్డిఓ చిన్నయ్య మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ లు అన్నారు. బుధవారం స్థానిక పాత సత్రం పాఠశాలలో మున్సిపల్ ప్రత్యేక అధికారి, ఆర్డీవో చిన్నయ్య మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఆధ్వర్యంలో యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ యోగా థీమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు శివారెడ్డి యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో యోగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ప్రతిరోజు ఒక గంట మొబైల్ ఫోన్ ప్రక్కన పెట్టి,ఒక గంట యోగా సాధన చేయడం వలన ఆరోగ్యాలు మెరుగుపడతాయని, ఆసుపత్రుల చుట్టూ తిరగవలసి ఉండదని ఆయన అన్నారు. ఈ గజిబిజి జీవితంలో ఎన్నో ఒత్తుడులు ఎదురవుతున్న నేపథ్యంలో మానసిక ప్రశాంతత కొరకు యోగా సాధన చేయాలన్నారు. అలాగే మనం రోజు తినే ఆహార విషయాలలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాకింగ్, యోగా, వ్యాయామం,ప్రాణాయామం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, మానసిక ఆరోగ్యం మెరుగుపడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది ,మెప్మా సిబ్బంది, ఆర్. పి లు పాల్గొన్నారు.

# హరిహరపుత్ర అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలు

## -ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపం లో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామా వళి,తదితర పూజ కైంకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భం గా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారా లతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతోందన్నా రు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంధులకు అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని ఎర్రిపల్లె గ్రామానికి చెందిన దివంగత బండి ఓబుల్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు బండి చంద్ర ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వీరనా రాయణ అందుల ఆశ్రమంలో బుధ వారం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయులకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా భోజన సదుపాయాన్ని కల్పించారు.ఈ సందర్భంగా బండి చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ, తన తండ్రి బండి ఓబుల్ రెడ్డి సమాజ సేవకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చేవారని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పేదలకు అన్నదానం చేయడం ద్వారా వారి ఆశీస్సులు పొందడం తన తండ్రికి నిజమైన నివాళిగా భావిస్తున్నట్లు తెలిపారు.ఆశ్రమ నిర్వాహ కులు రామ్మోహన్ మాట్లాడుతూ, వర్ధంతి సందర్భం గా మూడు పూటలా అన్నదానం ఏర్పాటు చేయ డం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్ర మాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తా యని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పులివెందుల యూట్యూబ్ హరి, రాఘవేంద్ర రెడ్డిలు ఆశ్రమంలోని వారికి భోజనాలు వడ్డించి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# భారత ప్రధానిగా నరేంద్ర మోడీ రికార్డు దేశ ప్రజల విశ్వాసానికి ప్రతీక - బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ




ప్రజాభూమి పోరుమామిళ్ల :

దేశంలో ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం పదవిలో ఉన్న ప్రధానిగా నరేంద్ర మోడీ బుధవారంనాడు రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచకమని సుప్రజ వ్యాఖ్యానించారు. మే 26, 2014న ప్రధానిగా ప్రమాణం స్వీకారం చేసిన మోడీ ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. ఇప్పటి వరకు దేశ ప్రధానులుగా చేసిన 11 మందిలో మొదటి ప్రధాని స్వర్గీయ నెహ్రూ 4,398 రోజులు పదవిలో ఉన్నారు. గత పన్నెండేళ్లలో ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో పలు రంగాల్లో అనూహ్యమైన, సానుకూలమైన, ప్రజోపకరమైన మార్పులు సంభవించాయని, ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా దేశ ఖ్యాతి ఇనుమడించిందని తెలిపారు. 2014 లోక్ సభ ఎన్నికలకు ముందు కొన్నేళ్లుగా దేశంలో నెలకొన్న అస్తవ్యస్థ పరిస్థితుల వల్ల నైరాశ్యానికి గురై సమర్ధవంతమైన నాయకుని కోసం ఉవ్విళ్లూరిన ప్రజలు నరేంద్ర మోడీని స్పష్టమైన మెజారిటీతో ప్రధానిగా ఎన్నుకున్నారని గుర్తు చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు వారు తనపట్ల ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సమర్ధ నాయకత్వం, సుపరిపాలన, సంస్కరణలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పటిష్ట అమలు ద్వారా మరో రెండు సార్లు ప్రధానిగా ఎన్నికవడం విశేషమని అన్నారు.

# ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## -జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

జనసేన పార్టీ అధ్యక్షులకు రాజకీయకార్యదర్శి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌కు పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి రవిశంకర్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆశయాల సాధన, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ను కలుపుకొని ముందుకు సాగే ఆయన నాయక త్వం ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ పుట్టినరోజు ఆయన జీవితంలో మరిన్ని విజయాలు, ఉన్నత పదవులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని దాసరి రవిశంకర్ కోరారు.

# మోడీ ప్రధానిగా 4,399 రోజులు..

## ఆలయంలో ప్రత్యేక పూజలు

## బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుష్మ



ప్రజాభూమి, వేంపల్లె

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా 4,399 రోజుల పాటు దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తూ చరిత్రలో నిలిచారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుష్మ పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ 12 సంవత్సరాల విజయవంతమైన పాలన ను పూర్తి చేసుకోవడం విశిష్టమైన మైలురాయిగా నిలిచింద న్నారు. బుధవారం స్థానిక పట్టణంలోని శ్రీ దుర్గమ్మ ఆలయంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుష్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ దేశ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. జీఎస్టీ అమలు, కోవిడ్-19 మహమ్మారి సమయంలో తీసుకున్న చర్యలు, చంద్రయాన్-3 విజయవంతమైన ప్రయోగం, ఆర్టికల్-370 రద్దు, డిజిటల్ చెల్లింపుల విస్తరణ, జాతీయ రహదారులు, రైల్వేలు, విమానా శ్రయాల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలను మోదీ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ముద్ర రుణాలు, పీఎం సూర్యఘర్, పీఎం విశ్వకర్మ వంటి పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, కడప జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం

## ఆలయ కార్యనిర్వహణాధికారి సుభాష్, ఛైర్మన్ పీవీ.రమణ



ప్రజాభూమి, వేంపల్లె

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం యోగా కార్యక్రమం నిర్వహించారు.



దేవాదాయ-ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సుభాష్, ఛైర్మన్ పీవీ రమణలు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం యోగా మాస్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో భక్తులు యోగాసనాలు చేశారు. అనంతరం ధ్యానం చేయించి, ధ్యానం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. నిత్యం యోగాసనాలు, ధ్యానం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు హరిప్రవీణ్, సహాయ అర్చకులు తిరుమల వేణుస్వామి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

## - హిజ్రాలకు పోలీసుల హెచ్చరిక



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై భాకరాపేట సమీపంలోని శ్రీ మందగిరి శనీశ్వర స్వామి ఆలయం వద్ద వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక పోలీసులు హిజ్రాలను హెచ్చరించారు. బుధవారం 100 డయల్‌కు ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందడంతో మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో హిజ్రాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. హైవేపై వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని, అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్సులు ప్రయాణిస్తుంటాయని పేర్కొంటూ వాహనాలను రోడ్డుపై నిలిపివేయవద్దని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# పైపు లీకేజీ మరమ్మత్తుల కోసం తవ్విన గోతులు..

## - రెండు నెలలుగా పూడ్చని అధికారులు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామంలో త్రాగునీటి పైపు లీకేజీ మరమ్మత్తుల కోసం రెండు నెలల క్రితం తవ్విన గోతులను ఇప్పటికీ పూడ్చకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయం-1 సమీపంలోని రహదారిపై ఉన్న గోతుల కారణంగా వృద్ధులు, వికలాంగులు, వాహనదారులు, వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే గోతులు పూడ్చి రహదారిని వినియోగానికి అనుకూలంగా మార్చాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, భారీ వాహనాల రాకపోకల వల్ల పైపులు దెబ్బతిని లీకేజీ ఏర్పడిందని, మరమ్మత్తుల కోసం గోతులు తవ్వామని తెలిపారు. మరో నాలుగు రోజుల్లో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులపై నియంత్రణ అవసరం: డేరంగుల శ్రీకాంత్



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, పుస్తకాల పేరుతో అదనపు వసూళ్లు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయని సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన పార్టీ యువ నాయకుడు డేరంగుల శ్రీకాంత్ విమర్శించారు. అడ్మిషన్ల సమయంలో ఒక విధంగా చెప్పి, విద్యార్థులు చేరిన తర్వాత వివిధ రకాల ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు. రోజువారీ కూలి పనులు చేసుకునే కుటుంబాలు తమ పిల్లలను చదివించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. తమిళనాడులో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రత్యేక జీవో తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని శ్రీకాంత్ సూచించారు.

# ఉద్యానవన అధికారినిగా బాధ్యతలు చేపట్టిన దీప



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల ఉద్యాన అధికారి కార్యాలయంలో బుధవారం ఉద్యానవన అధికారినిగా దీప బాధ్యతలు చేపట్టారు.గతంలో ఉద్యానవనాధి కారిగా విధులు నిర్వహిస్తున్న రాఘవేంద్రారెడ్డిని ఉన్నతాధికారులు వేంపల్లి కు బదిలీ చేయడంతో ఆయన పులివెందుల ఇన్చార్జిగా కూడా విధులు నిర్వహిస్తున్నారు. దీప ఏలూరు జిల్లాలో సాంకేతిక ఉద్యాన అధికారిణి గా పనిచేస్తూ బదిలీపై పులివెందుల రెగ్యులర్ ఉద్యాన అధికారిణి గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యానవన రైతులకు అందుబాటు లో ఉంటూ ప్రభుత్వ రాయితీలు, విత్తనాలు, ఎరు వులు, ఉద్యాన పరికరాలు అర్హులైన రైతులకు అందేలా చూస్తామని ఆమె తెలిపారు.చిని,అరటి ఎగుమతులను పెంచేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 11 జూన్ 2026

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

- జూన్ 25 నుంచి జూలై 3 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవ వైభవానికి ముస్తాబవుతున్న అప్పలాయగుంట
- భక్తులందరికీ మరపురాని ఆధ్యాత్మిక అనుభూతి కల్పించాలి - జేఈవో డా. ఎ. శరత్



ప్రజా భూమి ప్రతినిధి, వడమాల పేట

తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్నవెంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను జూన్ 25 నుండి జూలై 3 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ ఆదేశించారు.మంగళవారం సాయంత్రం ఆలయ పరిసరాలు, బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆలయ సమీపంలోని కల్యాణ మండపంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల వైభవాన్ని భక్తులకు చేరవేసేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిందూ ధర్మ ప్రచార



పరిషత్ ఆధ్వర్యంలో పరిసర గ్రామాల్లో ధర్మరథం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఎస్వీబీసీ ద్వారా బ్రహ్మోత్సవాల ప్రత్యేక ప్రోమోలు ప్రసారం చేయాలన్నారు.

భక్తులకు సౌకర్యాలే ప్రథమ ప్రాధాన్యం

బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, మజ్జిగ, ప్రసాదాల పంపిణీతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా జూన్ 28న కల్యాణోత్సవం, జూన్ 29న గరుడసేవ, జూలై 2న రథోత్సవం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**పరిశుభ్రత, భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు**

విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించాలని జేఈవో సూచించారు.

విద్యుత్, పుష్పాలంకరణలతో దివ్య శోభ

ఆలయ పరిసరాలను విద్యుద్దీపాలు, పుష్పాలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. భక్తులను అలరించనున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు. అన్నమాచార్య ప్రాజెక్టు, దాస సాహిత్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత కళాశాల, హెచ్‌డీపీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ**

జూన్ 24న అంకురార్పణ, జూన్ 25న ధ్వజారోహణం, జూలై 3న చక్రస్నానం, ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలను జేఈవో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సూర్య కుమారాచార్యులు, డిప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, శ్రీ సెల్వం, విజీవో శ్రీ గిరిధర్, ఎస్ఈ శ్రీ నరసింహమూర్తి, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్, సీఎంవో డా. కుసుమకుమారి, ఏఈవో శ్రీ దేవరాజులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మోహినీ రూపంలో మురిపించిన వేణుగోపాలుడు

## పల్లకిపై దివ్య విహారం... భక్తులకు కనుల పండువ -చెక్కభజనలు, కోలాటాల మధ్య భక్తి తరంగంగా వాహనసేవ

ప్రజా భూమి ప్రతినిధి కార్వేటినగరం

కార్వేటినగరం శ్రీ రుక్మిణి--సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం స్వామివారు మోహినీ అలంకారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చి అలరించారు. ఉదయం 7.30 గంటలకు పల్లకిపై గ్రామ వీధుల్లో విహరించిన స్వామివారు భక్తులను కటాక్షించారు. వాహనసేవకు ముందుగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో భక్తిరసాన్ని పంచగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణలతో స్వామివారిని దర్శించుకున్నారు.



అసురులను మోహింపజేసి దేవతలకు అమృతాన్ని అందించేందుకు శ్రీమహావిష్ణువు ధరించిన మోహినీ అవతారాన్ని పురాణాలు విశదీకరిస్తున్నాయి. మోహినీ అలంకారంలో స్వామివారిని దర్శించుకోవడం ద్వారా మాయను అధిగమించి ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని ఈ అవతారం సందేశం ఇస్తుంది.

రాత్రి గరుడవాహనంపై దివ్య దర్శనం

బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహన సేవ బుధవారం రాత్రి 7 గంటల నుండి జరగనుంది. ఈ సందర్భంగా స్వామివారు గరుడునిపై భక్తులకు దివ్య దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా దారులు నలుగురు అరెస్ట్



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

గంజాయి అక్రమ రవాణాను చేస్తుండిన నిందితులు నలుగురిని అరెస్ట్ చేసినట్లు రామచంద్రాపురం ఎస్సై భక్తవత్సలం చెప్పారు. పోలీస్ స్టేషన్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ తిరుపతి ఎస్పి ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్, సీఐ సురేష్ చేసిన సూచనలతో, ఈగల్ టీం పర్యవేక్షణ లో సిబ్బందితో నిఘా పెట్టారు .రామచంద్రా పురం మండల పరిధిలోని సి రామాపురం గ్రామం సమీపంలోని, అన్నసామి గండి చెరువు, అడ్డ కాల్వ వద్ద సోమవారం నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. సి రామాపురం,లోకమాతాపురంకు చెందిన పేట చంద్రశేఖర్ కుమారుడు మురళి(27),సి రామాపురం జగనన్న కాలనీకి చెందిన పల్లోల రాజా కుమారుడు మణికంఠ (28), గంగిరెడ్డిపల్లికి చెందిన పీలం పురుషోత్తం కుమారుడు అరుణ్ కుమార్ (23),తిరుపతి రూరల్ మండలం, అవిలాలకు చెందిన లేట్ బాబు కుమారుడు పాలే గార్ల సుభాన్ (30)గా గుర్తించారు. పోలీసులను చూసి రెండు మోటార్ సైకిళ్లను వదిలి పారిపోవుటకు ప్రయత్నించగా పోలీసులు చుట్టుముట్టి, అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మొత్తం 30,000/- రూపాయల విలువైన,3 కిలోల బరువు కలిగిన 2 ప్యాకెట్ల గంజాయిని,4 మొబైల్ ఫోన్లు మరియు 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.గంజాయి అక్రమ రవాణా దారులను పట్టుకోవడానికి కృషిచేసిన సిబ్బందిని పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శివయ్య, హెడ్ కానిస్టేబుళ్లు రాజశేఖర్, వెంకటేష్, ఓబుల్ రెడ్డి, మహేష్, శివ, రాజేష్ లు పాల్గొన్నారు

# కాలంగి నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట పట్టణంలోని చెంగలమ్మ ఆలయానికి దక్షిణ దిశలో ఉన్న కాలంగి నదిలో గుర్తు తెలియని మహిళా మృతదేహం బుధవారం లభ్యమైంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి వయస్సు సుమారు 55 నుండి 60 ఏళ్ల మధ్య ఉంటుందని అంచనా. ఆమె ఆకుపచ్చ రంగు జాకెట్, ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉన్నారు. బట్టలు ఉతకడానికి లేదా స్నానం చేయడానికి నదిలోకి దిగిన సమయంలో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మరణించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. స్థానిక పరిసరాల్లో విచారించినా ఆమె వివరాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలిని గుర్తించిన వారు లేదా ఆమె గురించి తెలిసిన వారు సూళ్ళూరుపేట పోలీసులను సంప్రదించాలని కోరారు. స్థానిక పరిసరాల్లో విచారించినా ఆమె వివరాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలిని గుర్తించిన వారు లేదా ఆమె గురించి తెలిసిన వారు సూళ్ళూరుపేట పోలీసులను సంప్రదించాలని కోరారు.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

# గంగ నీటిలో కొట్టుకుపోతున్న జింకను కాపాడిన అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం సిరణం బుదురు గ్రామానికి సమీపంలో గంగ నీటిలో పడిపోయి కొట్టుకుపోతున్న అటవీ జింకను స్థానిక అగ్నిమాపక, అటవీశాఖ అధికారులు కాపాడారు.సాయి గంగ కాలువలో పరవళ్ళు తొక్కుతున్న గంగా నీటిలో అటవీ జింక కొట్టుకుపోతున్న దృశ్యం బుధవారం ఉదయం గ్రామస్తులు కంటపడింది.ఈ నేపథ్యంలో సమాచారాన్ని అటవీ శాఖకు,అగ్నిమాపక అధికారులకు తెలియజేశారు.దీంతో అధికారులు, సంఘటన స్థలంకు చేరుకోవడం అదే సమయంలో గంగా జేఈ వెంకటేశ్వర్లు కూడా అక్కడకు చేరుకుని గంగా నీటిలో తల్లడిల్లుతున్న అటవీ జింకను వెలికి తీసి కాపాడారు.ఈ క్రమంలో జింక కాలుకు స్వల్పంగా గాయం అవడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అనంతరం అటవీలో వదిలిపెడతామని ఈ సందర్భంగా ఆటవిశాఖ అధికారులు పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

భక్తులు, ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ నందు పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి అధికారులకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా బుధవారం ఉదయం ఎర్ర మిట్ట, ఆర్టీసీ బస్టాండ్ లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుండి యాత్రికులు పెద్ద సంఖ్యలో తిరుపతికి వస్తుంటారని, వారు అడుగు పెట్టె ఆర్టీసీ బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పరిసరాలాత్ పాటు మరుగుదొడ్లు, డ్రైనేజి కాలువలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. దుకాణాల వద్ద చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి నిషేదించాలని దుకాణదారులను ఆదేశించారు. యర్రమిట్ట, గిడ్డంగి వీధి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి అన్ని కాలువల్లో చెత్తను, వీధుల్లో చెత్త పడకుండా తొలగించాలని సిబ్బందికి సూచించారు. పాదచారులకు ఇబ్బందికరంగా పుట్ పాత్ లపై ఉన్న వాటిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఆర్టిసి డి. పి.టి.ఓ, జగదీష్, డి.సి.టి.ఎం. విశ్వనాథ్, శానిటరీ సూపర్ వైజర్లు సుమతి, చెంచయ్య, నగరపాలక సంస్థ, ఆర్టీసీ పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

హైదరాబాద్ కు చెందిన శ్రీ మన్నెం వెంకట శ్రీకాంత్ అనే భక్తుడు బుధవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. 10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

# తిరుపతి జిల్లా ఓజిలి తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన మిట్టపల్లి అశోక్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి ఓజిలి

తిరుపతి జిల్లా ఓజిలి మండల నూతన తహసీల్దారుగా మిట్టపల్లి అశోక్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి చేరుకున్న ఆయనకు, మండల రెవెన్యూ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందించి, ఆయనకు అభినందనలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరవేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో పారదర్శకమైన పాలన అందించడమే తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ముగిసిన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి పర్యటన



ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి

తొండవాడలోని ముక్కోటి ఆలయంను దర్శించుకున్న ఎన్వీ రమణ శ్రీ ఆనందవల్లీ దేవీ సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న మాజీ సీజేఐ.ముక్కోటిలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో జస్టిస్ ఎన్వీ రమణ ప్రత్యేక పూజలు.ఆలయ మర్యాదలతో మాజీ ప్రధాన న్యాయమూర్తికి ఘనస్వాగతం పలికిన అర్చకులు.చారిత్రక నేపథ్యం ఉన్న అగస్త్యేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్న మాజీ సీజేఐ.ఆలయ విశిష్టతను, ఆధ్యాత్మికతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది .స్వామి వారి కృపతో దేశ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఆలయ అభివృద్ధికి, పరిసరాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎన్వీ రమణ పిలుపునిచ్చారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ సంఘటన బాధాకరం

## టీ యన్ టీ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ 4 ఇంచార్జ్ డా.అంబూరుసింధూజ..



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

విశాఖ స్టీల్ ప్లాంట్లో జరిగిన ప్రమాదంలో పలువురు కార్మికులు మరణించడం బాధాకరమని, టి ఎన్ టి యు సి రాష్ట్రప్రధానకార్యదర్శి, జోన్ 4 ఇంచార్జ్ డా. అంబూరుసింధూజ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కార్మిక కుటుంబాల తరపున విజ్ఞప్తిచేస్తున్నామన్నారు. బాధిత కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, కార్మికుల భద్రత కంటే ప్రభుత్వానికి ఏది ఎక్కువ కాదని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి దుర్ఘటన జరిగిన ప్రతిసారి బాధ పడుతున్నాం కానీ పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, సేఫ్టీ ఆడిట్లు జరపాలని, ఇవన్నీ నిరంతర ప్రక్రియగా ఉండాలన్నారు. జరిగిన సంఘటనపై టి.ఎన్.టి.యు.సి తరఫున తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని, ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కార్మికులకి స్టీల్ ప్లాంట్ తరపున రక్షణకల్పించే విధంగా సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని అదేవిధంగా గాయపడ్డ కార్మికులకు వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున ఆదుకున్నటువంటి ప్రధానమంత్రి మోడీకి, చంద్రబాబు నాయుడుకి ,పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ కి, టి ఎన్ టి యు సి తరపున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# ఓం సాయిరాం వసతి గృహంలో అన్నదానం నిర్వహించిన శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ వారి సతీమణి మహేశ్వరి...



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా గూడూరు 10/06/26 బుధవారం తేదీన శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు లిజీవన్ దాన్ డోనార్ లి(అవయవ దానం డోనార్ ) డాక్టర్ శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయిరాం వసతి గృహంలోని నిరాశ్రయలకు నెలలో వకరోజు



క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. లిమయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మీరందరూ వృద్ధులు కనుక ఎండ తీవ్రతగా ఉన్న కారణంగా మీ ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ డాక్టర్స్ సలహాలు పాటించి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండి మీ జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు . నేను చేయు సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు నా తల్లిదండ్రులు దివంగత బండి కృష్ణయ్య , బండి వనమ్మ గార్ల దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ , నేను చేయు సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తున్న నా సతీమణి మహేశ్వరి , వృద్దులు మరియు కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

# రేణిగుంటలో బీఎల్ఓలకు 'ఎస్ఐఆర్' యాప్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

తిరువతి జిల్లా రేణిగుంట మండల అభివృద్ధి కార్యాలయం నందు ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం లో ప్రభుత్వం విడుదల చేసిన యాప్ పైన ఎంపీడీవో రవిచంద్ర మరియు ఎమ్మార్వో సంతోష్ కుమార్ సంయుక్త అధ్యక్షతన బూత్ లెవెల్ ఆఫీసర్స్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ఎస్ ఐ ఆర్ ప్రోగ్రామ్ ను యాప్ ను ప్రత్యక్షంగా ప్రదర్శించి, ఓటర్ల నమోదు ప్రక్రియలో బిఎల్ఓలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను, టెక్నికల్ సమస్యలను సుదీర్ఘంగా చర్చించి వాటిని అక్కడికక్కడే నివృత్తి చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా సమగ్రంగా మరియు పారదర్శకంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చనిపోయిన వారి పేర్లు మరియు ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితా నుండి తొలగించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలంలోని బూత్ లెవెల్ అధికారులు అందరూ పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# బొజ్జల రిషితా రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన తెలుగుదేశం పార్టీ దళిత నాయకుడు కొప్పల రంగయ్య

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషిత రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు, ఘట్టమనేని శంకర్ నాయుడు, యువ నాయకుడు చిట్టతూరు బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో లింగం నాయుడు పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ దళిత నాయకుడు




కొప్పల రంగయ్య ఆధ్వర్యంలో సుమారు తెలుగుదేశం పార్టీకి చెందిన పదిమంది కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న కొప్పుల రంగయ్యను బొజ్జల బృందమ్మ అభినందించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఉండే మీలాంటి యువత ముందుండి రక్తదానం చేయడం చాలా అభినందనీయమని, అదేవిధంగా మా కుటుంబం కష్టపడ్డ ప్రతి కార్యకర్త ను గుర్తుపెట్టుకుంటామని తెలియజేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల పాలిట "అక్షయ పాత్ర" టీటీడీ నిత్యాన్నదాన కార్యక్రమం

- 15.8 టన్నుల బియ్యంతో నిత్యం మహాయజ్ఞంలా కొనసాగుతున్న అన్నప్రసాద సేవ
- రోజుకు దాదాపు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందిస్తున్న టీటీడీ
- 2026 జనవరి నుండి మే వరకు 4.40 కోట్లకు పైగా సర్వింగ్స్
- ఆధునీకరణతో విస్తరిస్తున్న అన్న ప్రసాద సేవలు
- అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.2,460 కోట్ల ఫిక్సిడ్ డిపాజిట్లు










ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో టీటీడీ నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఉచిత అన్నదాన కార్యక్రమం నిత్యం మహాయజ్ఞంలా కొనసాగుతోంది. దేశ విదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తూ టీటీడీ సేవాభావానికి ప్రతీకగా నిలుస్తోంది. 1985 ఏప్రిల్ 6న ప్రారంభమైన నిత్య అన్నదాన పథకం ప్రస్తుతం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నిర్వహించబడుతోంది. సాధారణ రోజుల్లో సుమారు 1.80 లక్షల నుంచి 1.90 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తుండగా, వారాంతాల్లో ఈ సంఖ్య 3 లక్షలకు మించి ఉంటుంది.

**రోజుకు 3 లక్షల సర్వింగ్స్**

గత మూడు నెలల సగటు గణాంకాల ప్రకారం రోజుకు సుమారు 70 వేల మందికి పాలు, టీ, కాఫీ వంటి పానీయాలు అందిస్తున్నారు. అలాగే 60,200 మందికి అల్పాహారం, 99,500 మందికి మధ్యాహ్న భోజనం, 56,700 మందికి రాత్రి భోజనం వడ్డిస్తున్నారు. ఈ విధంగా రోజుకు దాదాపు 3 లక్షల సర్వింగ్స్ భక్తులకు అందుతున్నాయి. ప్రధాన అన్నప్రసాద భవనం అయిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో రోజుకు 82 వేల మందికి పైగా భోజనాలు అందుతుండగా, శ్రీ అక్షయ కిచెన్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కాంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లు, క్యూ లైన్ల వెలుపల ఏర్పాటు చేసిన కేంద్రాలు, రాజా అన్నప్రసాద భవనాలు తదితర ప్రాంతాల్లో లక్షలాది మంది భక్తులకు ఆహారం, పానీయాలు అందిస్తున్నారు.

**15.8 టన్నుల బియ్యంతో భక్తులకు నాణ్యమైన ఆహారం**

భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు రోజుకు సుమారు 15,788 కిలోల బియ్యం వినియోగిస్తున్నారు. అదేవిధంగా 3,110 కిలోల సన్‌ఫ్లవర్ ఆయిల్, 2,861 కిలోల కందిపప్పు, 2,832 కిలోల సుజీ రవ్వ, 2,825 కిలోల గోధుమ రవ్వ, 1,729 కిలోల మినపప్పు, 1,436 కిలోల ఉప్పు, 1,276 కిలోల బెల్లం, 497 కిలోల చింతపండు వినియోగిస్తున్నారు. అలాగే రోజుకు 4,375 కొబ్బరికాయలు, 430 కిలోల చక్కెర, 309 కిలోల ఎండు మిర్చి, 209 కిలోల ధనియాలు తదితర ముడి పదార్థాలు ఉపయోగిస్తున్నారు.

**2026 జనవరి నుండి మే వరకు 4.40 కోట్లకు పైగా సర్వింగ్స్**

2026 జనవరి 1 నుండి మే 31 వరకు తిరుమలలోని వివిధ అన్నప్రసాద కేంద్రాల ద్వారా మొత్తం 4.40 కోట్ల సర్వింగ్స్ భక్తులకు అందించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో జనవరిలో కోటి, ఫిబ్రవరిలో 71.39 లక్షలు, మార్చిలో 84.85 లక్షలు, ఏప్రిల్‌లో 85 లక్షలు, అలాగే మే నెలలో 92 లక్షలకు పైగా భక్తులకు అన్నప్రసాదం, అల్పాహారం, పానీయాలు అందించారు.

**ఆధునికీకరణతో విస్తరిస్తున్న సేవలు**

అన్నప్రసాదం నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు టీటీడీ పలు ఆధునిక చర్యలు చేపట్టింది. చట్నీలు, కూరల తయారీలో తాజా కొబ్బరికాయల వినియోగాన్ని ప్రవేశపెట్టింది. 2024లో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ప్రారంభించి అదనంగా 28 ప్రాంతాలకు ఆహార పంపిణీ సేవలను విస్తరించింది. అదేవిధంగా నూతనంగా ప్రారంభించిన (వెంకటాద్రి నిలయం)లో సుమారు 1,500 మంది ఒకేసారి భోజనం చేసే సామర్థ్యంతో కొత్త డైనింగ్ హాల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రోజుకు 2 లక్షల మంది భక్తులకు ఆహారం తయారు చేయగల సామర్థ్యంతో కొత్త శాటిలైట్ ఆటోమేటెడ్ కిచెన్ నిర్మాణానికి చర్యలు కొనసాగుతున్నాయి. కిచెన్‌లో ఆధునిక వంట పరికరాల ఏర్పాటు, కోడ్ ఆధారిత విరాళాల సేకరణ కియోస్క్‌ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు కూడా చేపట్టారు.

**రూ.2,500 కోట్లకు పైగా ఫిక్సిడ్ డిపాజిట్లు**

భక్తుల విరాళాలతో నిర్వహించబడుతున్న శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ వద్ద ప్రస్తుతం రూ.2,500 కోట్లకు పైగా ఫిక్సిడ్ డిపాజిట్లు ఉన్నాయి. ఈ నిధుల ఆదాయంతో లక్షలాది మంది భక్తులకు నిత్యం ఉచితంగా నాణ్యమైన భోజనం అందిస్తూ టీటీడీ "అన్నదానం మహాదానం" అనే భారతీయ సనాతన సంప్రదాయాన్ని సమర్థవంతంగా కొనసాగిస్తోంది. శ్రీవారి సన్నిధిలో ఆకలితో వచ్చే ప్రతి భక్తునికి తృప్తికరమైన భోజనం అందించడం ద్వారా టీటీడీ అన్నప్రసాద సేవలు ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# పిల్లలకు చేతిరాతపై శిక్షణ..!

## - చేతిరాత మార్చుకో - జీవితాన్ని మార్చుకో..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులలో చదివే బాల బాలికలకు చేతిరాత ప్రముఖులు నిష్ణాతులైన పి. జి.డి. కృపాల్ ఆంగ్ల ఉపాధ్యాయులచే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమానికి సుమారు 60 మంది



బాలబాలికలు హాజరైనారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవంలో స్వమాక్స్ సీఈఓ సంగీతం విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో చదువుతున్న స్వమాక్స్ సభ్యుల పేద పిల్లల కొరకు ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలలో చేతి వ్రాతనైపుణ్యం,మెలకువలు,అందమైన అక్షరాలు, పదాలు నేర్పించడమే అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరొక గణిత ఉపాధ్యాయులు టీ.చంద్రముని మాట్లాడుతూ ఈ చేతిరాత శాస్త్రమును ప్రతి విద్యార్థి చక్కగా నేర్చుకోవాలని దాని ద్వారా పిల్లలలో ఆత్మస్థైర్యాన్ని నింపుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరడం జరిగినది. తదుపరి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాలను మరెన్నో చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ సిబ్బంది హరికృష్ణ, విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం,అంజి, రామనాథరెడ్డి,అలేఖ్య మేఘన, ఊహ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి కాదు.. ఒకప్రభంజనం: దేవరమనోహర్..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేవలం తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడం, రాజకీయ లబ్ధి పొందడమే లక్ష్యంగా వైసీపీ నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు, మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.కోట్లాది రూపాయల సంపదను, విలాసవంతమైన జీవితాన్ని వదులుకుని ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ ఎన్నో అవమానాలు, ఓటములు ఎదురైనా పదేళ్లపాటు సిద్ధాంతాల కోసం పోరాడి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ కేవలం ఒక వ్యక్తి కాదని, కోట్లాది మంది ప్రజల ఆశయాలకు ప్రతీకగా నిలిచిన ప్రభంజనమని దేవర మనోహర్ అన్నారు. ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ మరియు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో పవన్ కళ్యాణ్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తున్న అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల్లో వస్తున్న మార్పులు వైసీపీ నాయకులకు కనిపించడం లేదని ప్రశ్నించారు.అడవుల పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత కోసం పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని, అయితే వైసీపీ నాయకులు తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలకు దిగడం దురదృష్టకరమని అన్నారు. పవన్ కళ్యాణ్ పై చేసే ప్రతి విమర్శ వైసీపీ నైతిక పతనాన్ని బహిర్గతం చేస్తోందని వ్యాఖ్యానించారు. ఇకనైనా వైసీపీ నాయకులు విషప్రచారాలను, వ్యక్తిగత దూషణలను మానుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. లేనిపక్షంలో ప్రజలే రాబోయే రోజుల్లో వైసీపీకి తగిన రాజకీయ గుణపాఠం చెప్పి శాశ్వత రాజకీయ సమాధి కడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మండలాల అధ్యక్షులు హరి, కిషోర్, నాని, గురు, యువరాజ్, ఏఎంసీ డైరెక్టర్ ఆశతో పాటు పార్టీ నాయకులు రెడ్డి, మురళి, కోటేశ్వర నాయుడు, నాగరాజు యాదవ్, రాకేశ్, జనసేన సాయి, రాజశేఖర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు మతమార్పిడులకు పాల్పడవద్దు - ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,







భారతదేశంలో అన్ని మతాలకు సరియైన ఆదరణ ఉందని అయితే ఇటీవల కొంతమంది బలవంతంగా మతమార్పిడులకు పాల్పడటం అవాంఛనీయమని ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకాకుండా ఉండాలని ఆశిస్తున్నట్లు గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు . గూడూరు పట్టణ పరిధిలోని గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రైస్తవ ప్రార్థన మందిరం ను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు. గాంధీనగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రైస్తవ ప్రార్థనమందిరంలో నిర్వహించిన ప్రార్థనలలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మందిరం ఏర్పాటు చేసుకునేందుకు తనను కొందరు క్రిస్టియన్లు సంప్రదించారని వారికి అధికారుల సహకారంతో స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు . అయితే ప్రతి ఒక్క మతం వారు మిగిలిన మతాల వారిని గౌరవించడం మన సంప్రదాయమని దానిని కొనసాగించాలని సూచించారు . ఇటీవల మన గూడూరు పట్టణంలో ఒక దేవస్థానానికి సంబంధించిన కొట్టును బాడుగకు తీసుకున్న వ్యక్తి మతం విషయంలో కొంత ఇబ్బందులు తలెత్తేయని ఇలాంటివి పునరావృతం కాకూడదని ఎమ్మెల్యే సూచించారు . ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు , క్రిస్టియన్ పెద్దలు పాల్గొన్నారు .

# తమిళనాడు రిజిస్ట్రేషన్ వాహనాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పనులా..?

## రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతున్న వారెవరు..? సమాధానం చెప్పాలి : ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షుడు పొన్న రవికుమార్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వాహనాల పేరుతో తమిళనాడు రిజిస్ట్రేషన్ కలిగిన వాహనాలు "గవర్నమెంట్ వెహికల్", "ఆన్ డ్యూటీ" వంటి బోర్డులు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ కార్యకలాపాలకు వినియోగించబడుతున్నాయనే విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షుడు పొన్న రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ అనుబంధ సంస్థలు లేదా ప్రజాప్రతినిధుల వినియోగంలో ఉన్న వాహనాలు ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ అయి ఉంటే, వాటి ద్వారా చెల్లించే రిజిస్ట్రేషన్ పన్నులు, రోడ్డు పన్నులు, ఇతర రుసుములు ఆ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకే వెళ్తాయని తెలిపారు. అలాంటప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవసరాలకు వినియోగించే వాహనాలు తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఎందుకు తిరుగుతున్నాయో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. ప్రభుత్వ నిధులతో ఇంధనం, మరమ్మతులు, నిర్వహణ ఖర్చులు భరిస్తూ, పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని మరో రాష్ట్రానికి మళ్లించడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ వాహనాల పేరుతో ఇతర రాష్ట్రాల రిజిస్ట్రేషన్ వాహనాలను వినియోగించడం వెనుక ఉన్న కారణాలను వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో వినియోగంలో ఉన్న వాహనాల వివరాలను సేకరించి, ఇతర రాష్ట్రాల రిజిస్ట్రేషన్ కలిగిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, వాటిని ఏ ప్రాతిపదికన వినియోగిస్తున్నారు అనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రవాణా శాఖ, విజిలెన్స్ అధికారులు మరియు సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ వినియోగంలో ఉన్న వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాటి వినియోగాన్ని నిలిపివేయాలని ఆయన అన్నారు. ప్రజల సొమ్ముతో నడిచే ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత ఉండాలని, రాష్ట్ర ఆదాయానికి నష్టం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షుడు పొన్న రవికుమార్ హెచ్చరించారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్వర్గీయ సర్దార్ ఖాన్‌కు టైలర్ సంఘం ఘన నివాళి

ప్రజాభూమి ప్రతినిధి తొట్టంబేడు



శ్రీకాళహస్తి టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తొట్టాంబేడు బాలయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ సర్దార్ ఖాన్ ఆకస్మిక మృతిపట్ల టైలర్ సంఘం సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ హాజరై సంఘం తరపున మృతుడి కుటుంబానికి అండగా రూ.10,016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం సర్దార్ ఖాన్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలూరు శ్రీనివాసులు రెడ్డి (7 స్టార్ టైలర్), ఉపాధ్యక్షులు పటాన్ మౌలా, వెంకట ముని, చెంగయ్య, రమేష్, వెల్సన్ టైలర్, వాసు, గోపి, రాంబాబు, ఎస్. వెంకటరామయ్య, రాము టైలర్ తదితరులు పాల్గొని స్వర్గీయ సర్దార్ ఖాన్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

# పై చేయి వైకల్యం కలిగిన వారికి ఉచిత ఫంక్షనల్ కృత్రిమ చేతులు అందజేత -- "చేయూత" కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

ఎల్ఎన్4 హ్యాండ్ ప్రాజెక్ట్, రోటరీ ఇంటర్నేషనల్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "చేయూత" కార్యక్రమం ద్వారా నాలుగు సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల పై చేయి వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచితంగా ఫంక్షనల్ కృత్రిమ చేతులు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా



మేజిస్ట్రేట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా శాఖ అధ్యక్షులు డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. కృత్రిమ చేతుల చేయూత కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పై చేయి వైకల్యం కారణంగా రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఈ కార్యక్రమం ద్వారా అందించబడే కృత్రిమ చేతులు ఎంతో ఉపయోగకరంగా ఉండి, వారి స్వావలంబనను పెంపొందించడంతో పాటు జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. వికలాంగుల పునరావాసం, సాధికారత మరియు సమాజంలో వారి సమగ్ర భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా "చేయూత" కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారుఅర్హులైన అభ్యర్థులు తమ సమీప ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నమోదు మరియు మరిన్ని వివరాల కోసం ఐఆర్‌సీఎస్ తిరుపతి జిల్లా శాఖను 0877-2271854 లేదా 7386736019 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా శాఖ ఛైర్మన్ డా. డి. శ్రీహరి రావు, వైస్ ఛైర్మన్ ఎం.జి. మయూర్, కార్యదర్శి డా. ప్రతీత్ జి., మేనేజింగ్ కమిటీ సభ్యులు డా. భారతి టి., ఎన్.ఎస్. రవి, జీవిత సభ్యులు డా. యుగేందర్ పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు ప్రభుత్వం కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి - ఐ ఎఫ్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత విషాదకరమని, ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సైదాపురం లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల భద్రత విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని కోరారు. అలాగే గాయపడిన కార్మికులకు రూ.50 లక్షల పరిహారం చెల్లించి, పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఘటనపై న్యాయ విచారణ జరిపి నివేదికను ప్రజలకు వెల్లడించాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వంతో పాటు యాజమాన్యాల బాధ్యత అని పేర్కొన్న ఆయన, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కె చంగల్ రావు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు డి నవ కోటి,ఎం అనిల్,ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బిమమత,నాయకులువెంకటరమణయ్య, అన్నజయ్య లు పాల్గొన్నారు.

# గూడూరు లో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,







తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అయినటువంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఆనందంగా జరుపుకుంటున్నామని గూడూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు పులిని శ్రీనివాసులు అన్నారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హిందూపురం ఎమ్మెల్యే మరియు ప్రఖ్యాత సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు గూడూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో రాణిస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా కీర్తి గడించడంతోపాటు రాజకీయాల్లో తనదైన శైలిలో ప్రజలకు సేవ చేస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని అదేవిధంగా వైద్య రంగంలోఆయన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నేటితరం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి , ఇజ్రాయిల్ కుమార్, రహీం, పిల్లిళ్ల శ్రీనివాసులు నరసింహనాయుడు , వేముల సునీల్, శివ, అమరయ్య , పార్వతయ్య , అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు .

## ఆధార్ ధృవీకరణతోనే ఎరువులు.. ఏపీలో ఏపీఏఐఎంఎస్ 2.0 కొత్త విధానం అమలు-వ్యవసాయ అధికారి కే. షణ్ముగం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో మరో కీలక డిజిటల్ సంస్కరణకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో యూరియా, డీఏపీ వంటి రసాయన ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంచడంతో పాటు బ్లాక్ మార్కెట్ అరికట్టే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఏపీఏఐఎంఎస్ 2.0 అనే నూతన డిజిటల్ విధానాన్ని జూన్-2026 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే ఆధార్ ధృవీకరణతో పాటు మొబైల్‌లో వచ్చే ఒకసారి ఉపయోగించే రహస్య సంఖ్య నిర్ధారణ తప్పనిసరి కానుంది. ఈ కొత్త వ్యవస్థను రెవెన్యూ శాఖ వెబ్‌ల్యాండ్ భూమి రికార్డులతో అనుసంధానం చేశారు. రైతు ఆధార్ సంఖ్య నమోదు చేసిన వెంటనే అతని పేరుపై ఉన్న భూమి వివరాలు, గ్రామం, సర్వే నంబర్, భూమి విస్తీర్ణం వంటి సమాచారం స్వయంచాలకంగా యాప్‌లో కనిపిస్తుంది.





అనంతరం రైతు నమోదు చేసిన పంట వివరాలు, భూ వైశాల్యం ఆధారంగా అవసరమైన ఎరువుల మోతాదును శాస్త్రీయంగా లెక్కించి కోటాను నిర్ణయిస్తుంది. ప్రభుత్వం ఈ విధానం ద్వారా సబ్సిడీ ఎరువుల దుర్వినియోగం, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రైతులకు అవసరమైనంత మోతాదులోనే ఎరువులు అందించడం ద్వారా భూసారం పరిరక్షణకు కూడా ఇది దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు. డిజిటల్ రికార్డుల ద్వారా ఎరువుల విక్రయాల్లో పూర్తి పారదర్శకత ఏర్పడనుంది.

### ఎరువులు పొందే విధానం ఇలా..

రైతు ముందుగా ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌లో ఆధార్ ఆధారంగా ప్రవేశించాలి. అనంతరం వెబ్ ల్యాండ్ భూమి రికార్డులు ధృవీకరించబడతాయి. ప్రస్తుతం సాగు చేస్తున్న పంట వివరాలను ఈ-పంట విధానంలో నమోదు చేయాలి. వ్యవస్థ నిర్ణయించిన కోటా ప్రకారం ఎరువుల పరిమాణం తెలియజేయబడుతుంది. చివరగా అధీకృత డీలర్ వద్ద నమోదిత మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని సమర్పించి ఎరువులు కొనుగోలు చేయవచ్చు.

### కౌలు రైతులకు సవాళ్లు

రాష్ట్రంలో సుమారు 22 లక్షల మంది కౌలు రైతులకు ఈ విధానం కొంత ఇబ్బందిగా మారే అవకాశముంది. వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో వారి పేర్లు లేకపోవడంతో సాగుదారు హక్కు కార్డులు, ఈ-పంట నమోదు ఆధారంగా ఎరువులు అందజేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే భూయజమానుల అంగీకారం, సంతకాల సేకరణ వంటి అంశాలు కౌలు రైతులకు సవాలుగా మారే అవకాశం ఉందని రైతు సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

### రెండు జిల్లాలకు మినహాయింపు

కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రయోగాత్మక పథకం కొనసాగుతున్న నేపథ్యంలో కృష్ణా, కాకినాడ జిల్లాలకు ప్రస్తుతం ఏపీఏఐఎంఎస్ విధానం నుంచి తాత్కాలిక మినహాయింపు ఇచ్చారు. మిగిలిన 24 జిల్లాల్లో ఈ విధానం పూర్తి స్థాయిలో అమలవుతోంది. వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని పెంచుతూ రైతులకు న్యాయమైన పంపిణీ వ్యవస్థను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీఏఐఎంఎస్ 2.0 విధానం ఎరువుల పంపిణీలో కీలక మార్పులకు దారి తీస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మూడు మండలాల ఎంఈఓలకు వినతిపత్రం అందజేత

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్




ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం ఎంఈఓ బాలయ్య , బుచ్చినాయుడు కండ్రిగ మండలం ఎంఈఓ కె. రవీంద్ర నాయుడు , కె.వి.పురం మండలం ఎంఈఓ ఆర్. రవికుమార్ కి సిఎంఓ జి. సురేష్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కోగిలి. మునిచందు, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యే నాటికి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, బెంచీలు, పరిశుభ్రమైన తరగతి గదులు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

## పాకాల ఎంపీటీసీ సురేఖ మృతిపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంతాపం..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :



చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల పంచాయతీ,గాంధీనగర్‌కు చెందిన ఎంపీటీసీ సురేఖ ఆకస్మిక మృతి పట్ల చంద్రగిరి నియోజక వర్గం వైఎస్సార్ సీపీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి తలకు తీవ్ర గాయామై చికిత్స పొందుతూ ఆమె కన్నుమూయడం బాధాకరమని పేర్కొన్నారు. సురేఖ మృతి పాకాల మండలంలోనే కాకుండా పార్టీ శ్రేణులకు తీరని లోటు అన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా, పార్టీ కార్యకర్తగా ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ఆ కుటుంబానికి ప్రసాదించాలని కోరిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఈ క్లిష్ట సమయంలో వైఎస్సార్‌సీపీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పాకాల మండల బీసీసెల్ అధ్యక్షుడు మధు సోదరుడు గోపి సతీమణి అయిన సురేఖ మరణ వార్త తెలుసుకున్న పలువురు పార్టీ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. కాగా స్విమ్స్ ఆసుపత్రిలో ఆమె పరిస్థితి విషమం గా ఉందని తెలుసుకున్న మోహిత్ రెడ్డి మంగళవారం అక్కడకు వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## సీనియర్ పౌరులకు అర్ధ బద్ధ పద్మ పశ్చిమోత్తానాసన యోగా శిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ,





అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగ ఎంపీడీఓ కార్యాలయంలో 36 సంవత్సరాలు పైబడిన సీనియర్ వయో వర్గాల వారికి అర్ధ బద్ధ పద్మ పశ్చిమోత్తానాసన యోగా కార్యక్రమం ఎంపీడీఓ వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు సురేష్ నాయుడు పాల్గొని అర్ధ బద్ధ పద్మ పశ్చిమోత్తానాసన ఆసనాన్ని ప్రదర్శిస్తూ, దాని ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ యోగా ఆసనం శరీరానికి వంపుతనం పెంచడం, వెన్నెముకను బలపరచడం, కండరాల పనితీరును మెరుగుపరచడం, జీర్ణక్రియను సక్రమంగా ఉంచడం వంటి ప్రయోజనాలను అందిస్తుందని తెలిపారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని, ముఖ్యంగా మధ్య వయస్సు మరియు సీనియర్ పౌరులు యోగాను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ వెంకటరత్నమ్మ మాట్లాడుతూ, యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, సీనియర్ పౌరులు, యోగా సాధకులు పాల్గొని ఉత్సాహంగా యోగా ఆసనాలను అభ్యసించారు.

## వైజాగ్ స్టీల్ మృతులకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన తలపా దామోదరం రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

వైజాగ్ స్టీల్ ప్లాంట్ నందు మృతి చెందినటువంటి కార్మికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ మరుగుతున్న స్టీల్ పడటంతో 9 మంది కార్మికులు సజీవ దహనం అయ్యారని మృతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శంకర్, గిరీష్, దిలీప్, అరుణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బుచ్చినాయుడు కండ్రిగలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### 500 మందికి చికెన్ బిర్యానీ పంపిణీ - అభిమానులు, టీడీపీ నాయకుల సందడి




ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ పురస్కార గ్రహీత నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఎం. సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి చికెన్ బిర్యానీ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలకృష్ణ సినీ రంగంలో 110కి పైగా చిత్రాల్లో నటించి నటసింహంగా ప్రత్యేక గుర్తింపు పొందడమే కాకుండా, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాది మంది పేద రోగులకు సేవలు అందిస్తున్నారని నాయకులు కొనియాడారు. అలాగే హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తూ, తన వద్దకు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించేందుకు కృషి చేసే నాయకుడు బాలకృష్ణ అని పలువురు ప్రసంగించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సేవా కార్యక్రమాలతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, మునిచంద్ర నాయుడు, రవి నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు భాస్కర్ యాదవ్, బాలాజీ నాయుడు, మహేష్, రాజేష్, సురేంద్ర, బాబు, శ్రీనివాసులు తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## దేశ చరిత్రలో అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా మోదీ రికార్డు

### -రేపే నరేంద్ర మోడీ పేరున అభిషేకాలు, రాహుకేతు పూజలు

### -నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోలా ఆనంద్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



లిభారతదేశ చరిత్రలో నిరంతరాయంగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పరిపాలించిన ఘనతను నేటితో 4,399 రోజులు పూర్తి చేసుకుని “దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ చరిత్రను” సృష్టించారు. గతంలో నెహ్రూ పేరున ఉన్న 4,398 రోజుల రికార్డును నరేంద్ర మోడీ అధిగమించారు. ఈ శుభ సందర్భంగా రేపు ఉదయం 6.00 గంటల నుంచి శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి ఆశీస్సులు ఎల్లవేళలా నరేంద్ర మోడీ కి ఉండాలని సంకల్పంతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కోలా ఆనంద్ నేతృత్వంలో మోడీ పేరున అభిషేకాలు, రాహుకేతు పూజలను నిర్వహించడం జరుగును. కావున భారతీయ జనతా పార్టీ ఒ ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ కలిసి సకాలంలో హాజరై ప్రోగ్రామ్ లను విజయవంతం చేయాలని మనవి. సూచన : అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనవలెను.

## అక్షయక్షేత్రంలో అనాథల మధ్య, నెల్లూరు సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.





రేణిగుంట ఎయిర్ పోర్ట్ రోడ్లో ఉన్న అక్షయ క్షేత్రంలో నెల్లూరు సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్భంగా, స్నేహితులు కేకులు కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియ చేశారు , అనాథలకు కేకులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నెల్లూరు సుబ్రహ్మణ్యం , మాట్లాడుతూ అనాథలు ,వికలాంగులు వృద్ధులు,దివ్యాంగులు మధ్య తన జన్మదినంజరుపుకోవడంఆనందంగా ఉందని అన్నారు. అనంతరం సుబ్రహ్మణ్యం చేతుల మీదగా, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, టిడిపి నాయకులు, ట్రాన్స్పోర్ట్ యూనియన్ సభ్యులు, స్నేహితులు ,గజేందర్ రెడ్డి, శివ గౌడ్, గంగా, అభి, లారీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భగుడి పునఃనిర్మాణానికి రూ.50,116 విరాళం..!



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి పట్టణంలో కొలువైన శ్రీ మిట్టమీద గంగమ్మ దేవాలయ గర్భగుడి పునఃనిర్మాణ పనులకు భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం చంద్రగిరిలోని భారతీ నగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోటి శ్రీనివాసుల నాయుడు, భారతి దంపతులు ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయంగా రూ. 50,116/- లు నగదును విరాళంగా అందజేశారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ విరాళం మొత్తాన్ని ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డికి అందించారు. దేవాలయ గర్భగుడిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు భక్తులు ఇలా ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా ధర్మకర్త కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి, విరాళం అందించిన దాతలకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

## వాకాడులో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### - టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను వాకాడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని ఇరిగేషన్ ఇన్‌స్పెక్షన్ బంగ్లా ఆవరణలో టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, మండల టీడీపీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు బాలకృష్ణ జన్మదిన కేక్‌ను కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం బాలకృష్ణ సినీ ప్రస్థానం, తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు, హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ ప్రజలకు వరంలా ‘వీబీజీ రామ్-జీ’ పథకం

### బీజేపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు దొంతు సుమన్

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వీబీజీ రామ్-జీ పథకం గ్రామీణ ప్రజలకు వరంలా నిలుస్తుందని బీజేపీ కడప జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు దొంతు సుమన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాములూరు గుట్ట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, అక్కడి ఉపాధి హామీ కార్మికులకు కొత్త పథకం గురించి వివరించారు. ఈ సందర్భంగా దొంతు సుమన్ మాట్లాడుతూ, ప్రస్తుతం అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వీబీజీ రామ్-జీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల ఆర్థిక పరిస్థితుల మెరుగుదలే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పథకం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుష్మ, బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు సునీల్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీను, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలు మురుగునీటితో ఇబ్బందులు

ప్రజాభూమి ప్రతినిధి:శ్రీకాళహస్తి టౌన్

స్థానిక సబ్ జైలు వెనుక భాగం నుంచి మురుగు నీటిని గాండ్ల వీధిలోకి విడుదల చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి పేర్కొన్నారు.



సీపీఎం నాయకులు బుధవారం గాండ్ల వీధిలో పర్యటించారు. సబ్ జైలు నుంచి వచ్చే మురుగు నీరు వీధిలోనే నిల్వ చేరి ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నట్లు వాపోయారు. వాహనాలు వెళ్లే సమయంలో మురుగునీరు స్థానికులపై పడుతోందనివిచారంవ్యక్తంచేశారు. సదరు విషయాన్ని సబ్ జైలు అధికారికి విన్నవించినా పట్టించుకోలేదని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు గురవయ్య,వెలివేంద్రం, గురునాథం పాల్గొన్నారు.

# స్నాతకోత్సవం జ్ఞానం, పట్టుదల, విజయాల వేడుక

### డ్రోన్ టెక్నాలజీ, నానో శాటిలైట్ పరిశోధన - ఎస్ వి యులో కొత్త శిఖరాలు

### గౌరవ డాక్టరేట్ గ్రహీతలకు అభినందనలు -- జాతీయ అభివృద్ధికి వారి సేవలకు గుర్తింపు

### ఎస్ వి యు -- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా, పరిశోధనలో నిరంతర విజయాలు సాధించాలని ఆకాంక్ష

### గౌ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్



ప్రజా భూమి ప్రతినిధిలితిరుపతి,
విద్యార్థుల కఠోర శ్రమ, అంకితభావం, పట్టుదల మరియు నిబద్ధత ఫలితమే డిగ్రీ సాధించడానికి ప్రధాన కారణమని, స్నాతకోత్సవం కేవలం ఒక ఉత్సవ కార్యక్రమం మాత్రమే కాదని, జ్ఞానం, పట్టుదల, క్రమశిక్షణ, ఆశయాలు మరియు విజయాల వేడుక అని గౌ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. బుధవారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎస్ వి ఆడిటోరియం నందు నిర్వహించిన 63 నుండి 68 వ ఉమ్మడి స్నాత కోత్సవం గౌ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పాల్గొని విద్యార్థులకు పథకాల ప్రధానంతో పాటు డిగ్రీ లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విసి టాటా నరసింగారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ప్రొఫెసర్ లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆచార్య అజయ్ కుమార్ సూద్, భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారులు, డాక్టర్ సి.మాండే, భారత జాతీయ విజ్ఞాన అకాడమీ అధ్యక్షులు, శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధన మండలి (సియస్.ఐ.ఆర్.) మాజీ డైరెక్టర్ జనరల్, డాక్టర్ కృష్ణ యం.ఎల్ల, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, భారత బయోటెక్ ఇంటర్నేషనల్ లకు గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్లు ప్రధానం చేశారు .వీరితో పాటు తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ఎస్వీ యూనివర్సిటీ స్నాతకోత్సవం లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఎస్వీ యూనివర్సిటీలోని ఎకనామిక్స్ విభాగంలో "ఎకనామిక్ కండిషన్స్ ఆఫ్ టెనెంట్ ఫార్మర్స్: ఎ కేస్ స్టడీ ఇన్ చిత్తూరు డిస్ట్రిక్ట్" (చిత్తూరు జిల్లాలోని కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులు) అనే కీలకమైన అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఈ స్నాతకోత్సవంలో 502 మంది విద్యార్థులు బంగారు పథకాలు, 260 మంది ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. మొత్తం 2713 మంది విద్యార్థులు నేరుగా, 719 మంది హాజరు మినహాయంపు పద్ధతిలో, 12,141 మంది ముందస్తు విధానం ద్వారా పొందారన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ 1954లో స్థాపించబడినప్పటి నుంచి భారతదేశంలో ఉన్నత విద్యా, పరిశోధనా రంగాలలో ప్రముఖ విద్యా సంస్థలలో ఒకటైన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతిలో నిర్వహిస్తున్న 63వ నుండి 68వ ఉమ్మడి వార్షిక స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించడం గౌరవకరమైన విశేష అవకాశంగా భావిస్తున్నానన్నారు. స్నాతకోత్సవం కేవలం ఒక ఉత్సవ కార్యక్రమం మాత్రమే కాదని, జ్ఞానం, పట్టుదల, క్రమశిక్షణ, ఆశయాలు మరియు విజయాల వేడుక అన్నారు. యువ పట్టభద్రుల జీవితంలో ఒక ముఖ్యమైన దశ విజయవంతంగా పూర్తి కావడాన్ని, అలాగే అవకాశాలు, బాధ్యతలు మరియు సమాజ సేవతో నిండిన ఒక కొత్త ప్రయాణానికి నాంది పలుకుతుందన్నారు. ఈ చిరస్మరణీయ సందర్భంలో, విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ, పతకం మరియు పురస్కారం అందుకుంటున్న ప్రతి విద్యార్థికి, పరిశోధక విద్యార్థికి నేను అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. విద్యార్థుల కఠోర శ్రమ, అంకితభావం, పట్టుదల మరియు నిబద్ధత ఫలితమే డిగ్రీ సాధించడానికి ప్రధాన కారణం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు మార్గదర్శకుల త్యాగాలు, ప్రోత్సాహం, అచంచలమైన మద్దతును ప్రతిబింబిస్తాయన్నారు. తమ పిల్లలకు సాధ్యమైనంత ఉత్తమ విద్యను అందించడానికి తమ కష్టార్జితాన్ని వెచ్చించి, సొంత జీవితాలను త్యాగాలు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఇది నిజంగా గర్వించదగిన రోజన్నారు. నాణ్యమైన విద్యను అందించడానికి, విలువలను పెంపొందించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్యాపక బృందం, పరిశోధన మార్గదర్శకులు, అధికారులు మరియు సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు.



జ్ఞానమే వివేకం అనే విశ్వవిద్యాలయ అధికారిక ధ్యేయ వాక్యం, జ్ఞాన సముపార్జన మరియు అత్యుత్తమ ప్రమాణాల సాధనలో తరతరాలుగా విద్యార్థులకు మరియు విద్వాంసులకు మార్గనిర్దేశం చేస్తూనే ఉందని, గత ఏడు దశాబ్దాలుగా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఒక ప్రముఖ విద్యాసంస్థగా అంచెలంచెలుగా ఎదుగుతూ గొప్ప స్థాయికి చేరుకుందన్నారు. ఉన్నత విద్యా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి 'రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్' కింద లభించిన అవకాశాలను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు నేను ప్రత్యేకంగా సంతోషిస్తున్నానన్నారు. ప్రతి విద్యార్థి ధైర్యంగా కలలు కాణాలని, చిత్తశుద్ధితో పని చేయాలని, నిస్వార్థంగా సేవ చేయాలన్నారు. స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ (హోనోరిస్ కాసా) అందుకున్న ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్, డాక్టర్ కృష్ణ ఎల్లా మరియు డాక్టర్ శేఖర్ సి.మాండేలకు నేను అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. విజ్ఞానశాస్త్రం, ఆరోగ్య సంరక్షణ, పరిశోధన, ఆవిష్కరణ మరియు జాతీయ అభివృద్ధికి వారు చేసిన సేవలకు ఇది ఒక గుర్తింపన్నారు. అంకితభావం, పట్టుదల మరియు శ్రేష్ఠత సమాజానికి, దేశానికి ఏ విధంగా అర్థవంతంగా దోహదపడగలవో వారి విజయాలు నిరూపిస్తున్నాయన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యా నైపుణ్యం, ఆవిష్కరణ, పరిశోధనలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలతో నిరంతర విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నానన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి మాట్లాడుతూ, స్నాతకోత్సవం కేవలం పట్టాలు ప్రదానం చేసే కార్యక్రమం మాత్రమే కాకుండా, విద్యార్థుల జ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు కృషికి గుర్తింపుగా నిలిచే మహోత్సవమని పేర్కొన్నారు. 1954లో స్థాపించబడిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం "జ్ఞానం సమ్యగవేక్షణం" అనే ఆదర్శంతో విద్యా, పరిశోధన మరియు సామాజిక అభివృద్ధి రంగాలలో విశేష సేవలందిస్తోందన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రముఖ బహుళ విభాగాల విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇటీవల ఎన్ ఎ ఎ సి ద్వారా 3.31 సి జి పి ఏతో ఎ ంగ్రేడ్‌ను సాధించిందని, జాతీయ విద్యా విధానం--2020 అమలులో భాగంగా డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, క్లౌడ్ టెక్నాలజీస్ వంటి ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. పరిశోధన రంగంలో విశ్వవిద్యాలయం విశేష పురోగతి సాధించింది. నాచురల్ ఇండెక్స్--2026 లో దేశవ్యాప్తంగా 234వ స్థానం, విద్యా సంస్థల విభాగంలో 183వ స్థానం, ఎర్త్ అండ్ అన్వలోర్ మెంట్ సైన్స్ విభాగంలో 34వ స్థానం సాధించడం గర్వకారణమని తెలిపారు.

# జిల్లాలో అక్రమంగా సాగిస్తున్న మైనింగ్ వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం

### జిల్లాలో మైనింగ్ ను అభివృద్ధి పరచి పూర్వ వైభవం తీసుకొస్తాం


### పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తాం: గనులు, భూగర్భశాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:లి జిల్లాలో మైనింగ్ ను అభివృద్ధి పరచి పూర్వ వైభవం తీసుకొస్తాం అని క్వారీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని గనులు, భూగర్భశాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని మైనింగ్ పురోగతి, జిల్లాలో నెలకొన్న మైనింగ్ సమస్యలపై గనులు, భూగర్భశాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్తూరు ఎం.ఎల్ ఏ గురుజాల్ జగన్ మోహన్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.రాజేంద్రన్, జిల్లా భూ గర్భ మరియు గనుల శాఖ అధికారులు, మైనింగ్, గ్రానైట్ క్వారీల యజమానులు, వడ్డెర సంఘాల నేతలతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గనులు, భూగర్భశాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో మైనింగ్ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నదని, అనేక అసాధారణ జరిమానాలు, పరిపాలనా సమస్యల కారణంగా పరిశ్రమలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి మైనింగ్ రంగంలో గణనీయమైన వృద్ధి సాధించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర మైనింగ్ ఆదాయం సుమారు రూ.3 వేల కోట్లకు చేరుకోగా, దాదాపు 40 శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. రాష్ట్రంలో లైమ్ స్టోన్, ఐరన్ ఓర్, బీచ్ శాండ్ మినరల్స్ వంటి ఖనిజ వనరుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఉన్న రేర్ ఎర్త్ మినరల్స్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తోందన్నారు. ఇప్పటికే 12 బ్లాక్‌లను గుర్తించి దశలవారీగా వేలం నిర్వహించి ఉత్పత్తిలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో మొత్తం 682 మైనింగ్ లీజులు ఉండగా, వాటిలో సుమారు 50 శాతం మాత్రమే కార్యకలాపాల్లో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 500 నుండి 600 వరకు ఖనిజ ఆధారిత పరిశ్రమలు ఉన్నప్పటికీ, అనేక పరిశ్రమలు వివిధ కారణాలతో నిలిచిపోయాయని చెప్పారు. వాటి సమస్యలను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర అధ్యయనం చేపడతామని వెల్లడించారు. కలర్ గ్రానైట్ రంగంలో రాయల్టీ తదితర కారణాల వల్ల పరిశ్రమలు నష్టపోతున్నాయని ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చారని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల విధానాలను కూడా పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందిస్తామని తెలిపారు. నిలిచిపోయిన లీజులు, పరిశ్రమలను తిరిగి కార్యకలాపాల్లోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వడ్డెర సంఘాల ప్రతినిధులతో కూడా సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వడ్డెరలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. వడ్డెర సహకార సంఘాలకు 50 శాతం రాయితీతో క్వారీ లీజులు అందించే చర్యలు కొనసాగుతున్నాయని, జిల్లాలో అర్హత కలిగిన సంఘాలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. మైనింగ్ రంగానికి సంబంధించిన అటవీ అనుమతులు, రెవెన్యూ, ఎన్‌వోసీ మంజూరు వంటి అంశాల్లో ఉన్న సమస్యలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. పరిశ్రమల కార్యకలాపాలు పెరిగి ఉపాధి అవకాశాలు విస్తరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వ్యవసాయం తర్వాత చిత్తూరు జిల్లాలో మైనింగ్ రంగం కీలకమైనదని పేర్కొన్న మంత్రి, గతంలో నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టి జిల్లాను మైనింగ్ రంగంలో మళ్లీ అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో చుడా చైర్మన్ కటారి హేమలత, మైనింగ్ డిడి , ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు

# కృష్ణా తరంగాల పవిత్ర యోగా సంగమం..

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
మన పూర్వీకులు వారసత్వంగా ఇచ్చిన వెలకట్టలేని గొప్ప సంపద యోగా అని.. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతిఒక్కరూ తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకొని.. సుసంపన్న, ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్రను సాకారం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. యోగాంధ్ర-2026లో భాగంగా బుధవారం జిల్లా ఆయుష్, పర్యాటకం, వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పర్యాటకం, విద్య, మునిసిపల్ తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వీటీపీఎస్ భాగస్వామ్యంతో ఇబ్రహీంపట్నం, పవిత్ర సంగమం వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కొండపల్లి మునిసిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు.. వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలను అభ్యసించారు. చిన్నారుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా ప్రజా రాజధాని అమరావతితో విద్యార్థులు ప్రదర్శించిన మానవహారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాభ్యసన జరుగుతోందన్నారు. పర్యాటక థీమ్ యోగాలో భాగంగా పవిత్ర సంగమం వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆయుష్ డిపార్టుమెంట్ రూపొందించిన 45 నిమిషాల కామన్‌యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాను ప్రతి వర్గానికీ చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. మన పూర్వీకులు వారసత్వ సంపదగా ఇచ్చిన యోగా విశిష్టతను తెలుసుకొని ప్రతిఒక్కరూ యోగాను ఆచరించాలని సూచించారు. శరీరాన్ని, మనసుకు వారధిగా యోగా నిలుస్తోందని, ప్రపంచం నలుమూలలకూ యోగా విశిష్టతను చేరువచేసేందుకు గౌరవ ప్రధాని కృషిచేస్తున్నారని. గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పర్యాటక ప్రాంతాలపై అవగాహన, వాటి విశిష్టతను చాటిచెప్పడంతో పాటు యోగాపైనా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కొండపల్లి, మూలపాడు వంటి ప్రాంతాలు నవ్య రాజధాని ప్రాంతానికి ఊపిరితిత్తులు వంటివని.. ఇలాంటి వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. గౌరవ ప్రధాని, గౌరవ సీఎం ప్రతిరోజూ యోగాను ఆచరిస్తారని.. ప్రజలను జాగ్రతం చేసేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యకర, ఆనందకర జీవితాన్ని సొంతం చేసుకోవాలని శాసనసభ్యులు వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో వీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ పి.శివరామాంజనేయులు, ఎన్‌టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం, జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, రవాణా శాఖ అధికారి ఎం.పురేంద్ర, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. జె.ఇందుమతి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యోగా ఔత్సాహికులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వీటీపీఎస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రత వైఫల్యం వల్లనే విశాఖ ఉక్కు ప్రమాదం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్



ప్రజాభూమి పోరుమామిళ్ల :
విశాఖ స్టీల్ ప్లాంట్ లో ప్రమాదానికి కారణం భద్రత వైఫల్యమైనని దీనికి పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ పేర్కొన్నారు. భారతదేశంలోని పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే తలమానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ లో ప్రమాదం కారణంగా 9 మంది దుర్మరణం పాలవడం తీవ్రంగా కలిచి వేసిందని దీనికి భద్రత వైఫల్యమే పూర్తిగా కారణమనే విషయం స్పష్టంగా కనబడుతుందని ఆయన అన్నారు. భద్రతా చర్యలకు తిలోదకాలిచ్చి పాత మిషనరీని ఇంకా వాడుతూ కార్మికుల యొక్క ప్రాణాలతో యాజమాన్యం చెలగాట మాడుతుందని దీని కారణంగానే దాదాపు ఇటీవల కాలంలోనే 7వేల మందికి పైగా కార్మికులు పని ఒత్తిడి తట్టుకోలేక పనులను పూర్తిగా చాలించుకున్నారని ఆయన గుర్తు చేశారు. కార్మికులు ఉపాధిని కోల్పోయే విధంగా విశాఖ స్టీల్ యాజమాన్యం తన యొక్క నిర్వహణ చేస్తుందని దీనికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ లోపం కూడా కారణం కావచ్చని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉత్పత్తి ఆధారిత వేతనం విశాఖ స్టీల్ ప్లాంట్ లో జరుగుతుందని దీనివల్ల కూడా కార్మికుల సంఖ్య తగ్గి పాత మిషనరీలను నిర్వహణ లోపం సకాలంలో వాటి నిర్వహించే దానికి కార్మికులు సరిగా లేకపోవడం ఇలా అనేక సమస్యలతో విశాఖ ఉక్కు కొట్టుమిట్టాడు తుందని, ఇకనైనా కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపైన చర్య తీసుకొని సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పోరాటానికి కూడా సిద్ధపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## తిరుమలలో అన్నిప్రాంతాల్లో సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.
అఖిలాండం నుండి రామ్ బకిచ్చ గెస్ట్ హౌస్ రామ్ బకిచ్చా బస్టాండ్ కళ్యాణకట్ట ఇవి అఖిలాండం కి అత్యంత సమీపంలో ఉన్న సూచిక బోర్డులు లేక పోవడంతో దారి తెలియకుండా స్వామి వారి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు ఆర్టీసీ బస్సులు వేసవి సెలవుల భక్తుల రద్దీకి తగినన్ని లేకుండా శ్రీవారి భక్తులు చాలా ఇబ్బంది పడ్డారు టీటీడీ ఉన్నత అధికారులు ఇలాంటి సమస్యలు చూసుకోవాల్సిన పనిలేదా అఖిలాండము నుండి వివిధ ప్రాంతాలకు భక్తులు వెళ్లేందుకు నాలుగు భాషల్లో సూచిక బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలి తిరుమల కు ఆర్టీసీ బస్సులను రద్దుచేసి టీటీడీ నే సొంత బస్సులను ఏర్పాటు చేయాలి స్వామి వారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడవలసిన బాధ్యత తీసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు..

## భాకరాపేటలో టీడీపీ మండల స్థాయి సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి భాకరాపేట.
చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట లోని టీడీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండల, జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ సభ్యులు, గ్రామ కమిటీ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం, ఓటరు జాబితా పరిశీలన, ఓటర్ల వివరాల సవరణ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని నాయకులు సూచించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని బెల్లంకొండ మురళి పిలుపునిచ్చారు.

## ప్లాస్టిక్ రహిత పంచాయతీకి సహకరించాలి


### ఈ నెలాఖరు నాటికి ప్లాస్టిక్ కవర్ల నిల్వలను పూర్తిగా విక్రయించాలని అధికారుల సూచన



ప్రజాభూమి, వేంపల్లె
వేంపల్లె గ్రామ పంచాయతీని ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి వ్యాపారస్తుడు సహకరించాలని పంచాయతీ స్పెషల్ అధికారి వెంకటసుబ్బయ్య, పంచాయతీ ఇన్‌చార్జి ఈవో రమణయ్యలు కోరారు. బుధవారం స్థానిక పంచా యతీ కార్యాలయంలో టిడిపి కూటమి నాయకుల తో కలిసి ప్లాస్టిక్ నిర్మూలనపై సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి వేంపల్లెలోని దుకాణదారులు తమ వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్ల నిల్వలను పూర్తిగా విక్రయించి, అనంతరం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్ల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు దుకాణదారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జూలై 1 నుంచి దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు లేదా వినియోగం కొనసాగిస్తే సంబంధిత దుకాణ యజమానులపై జరిమానాలు విధించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత వేంపల్లి లక్ష్య సాధనకు ప్రతి దుకా ణదారుడు సహకరించాలని కోరారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడు తూ మన ఊరు -- మన వేంపల్లె నినాదంతో ప్రతి ఒక్కరూ వేంపల్లె అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మొండేడు గౌస్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్‌తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరి మండలం అనంతగుర్రప్పగారిపల్లి గ్రామానికి చెందిన రియల్టర్ వినోద్ కుమార్ మృతి

### వినోద్ కుమార్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పులివర్తి నాని..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:
చంద్రగిరి మండలం పరిధిలోని అనంతగుర్రప్ప గారిపల్లి గ్రామానికి చెందిన రియల్టర్ వినోద్ కుమార్ నిన్న గుంతగాదంకి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వినోద్ కుమార్ మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక స్థానిక నాయకులతో కలిసి వినోద్ కుమార్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
గురువారం, జూన్ 11, 2026


# చంద్రబాబు , లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం

## పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## సాదర స్వాగతం పలికిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, కె డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం





జగ్గయ్యపేట, ప్రజాభూమిపెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మ వారిని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యుల తో కలసి బుధవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, వారి కుమారుడు రాజ్యసభ సభ్యులువిజయ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకునిప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి చేరుకున్న స్పీకర్ కుటుంబ సభ్యులకు జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులుదర్శనం ప్రత్యేక పూజల అనంతరం వేద ఆశీర్వచనాన్ని వేద పండితులు అందించారు.

ఆలయం మర్యాదలతో స్పీకర్ అయిన పాత్రుడు కుటుంబ సభ్యులను అమ్మవారి ప్రసాదాలను అధికారులు అందించారు.దర్శనానంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడు తూ ఎంతోకాలంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకోవాలని ఆకాంక్షిం చానని, నేడు కుటుం బ సమేతంగా అమ్మవారిని దర్శించుకునే అదృష్టం కలగ డం ఆనందంగా ఉందని తెలి పారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలం దరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మ వారిని ప్రార్థిం చినట్లు చెప్పారు.అన్న నందమూరి తారక రామారావు ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చా నని, అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ ప్రజల ఆదరణతో ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతోం దని అన్నారు.

ప్రజాస్వామ్యం లో అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పనిచే యాలని, రాష్ట్ర ప్రయోజనాల విష యంలో రాజకీయాలకు అతీతంగా సహకారం అవసర మని స్పీకర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రం లోని పలు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరిస్తున్నాయని తెలిపారు.అలాగే, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో తమ వంతు కృషి చేస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు విజయ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

తెలుగు చలనచిత్ర రంగానికి అగ్ర నటుడు, హిందూ పురం ఎమ్మెల్యే, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ట్రస్ట్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ పార్ల మెంట్ కార్యాలయంలో అత్యంత వైభ వంగా జరిగాయి. నందమూరి అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి: వీరంకి వెంకట గురుమూర్తిఈ సంద ర్భంగా కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి కేక్ కట్ చేసి, బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ..త్రిపాత్రాభినయం: బాలకృష్ణ కేవలం వెండితెరకే పరిమితం కాకుం డా.. సినీ, రాజకీయ, సేవా రంగాల్లో త్రిపాత్రాభి నయం చేస్తూ విశిష్ట సేవలు అంది స్తున్నారని కొనియాడారు.క్యాన్సర్ బాధితులకు అండ: బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా వేలాది మంది పేద బాధితులకు కార్పొరేట్ వైద్యం అందిస్తూ బాలయ్య నిజమైన 'నాయ కుడు' అనిపించుకున్నారని పేర్కొన్నారు.ప్రజాసేవే పరమా వధి: నిరంతరం ప్రజలకు అందు బాటు లో ఉంటూ, సేవాభావంతో దూసుకుపోతున్న బాలకృష్ణకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. విశేషం: సామాజిక సేవతో పుట్టినరోజుకేవలం హంగామాకే పరిమితం కాకుండా, బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలో సామాజిక సేవా కార్యక్రమం చేపట్టారు.

## బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి



### డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం
### స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 44 శాతానికి పెంచాలి
### కులగణన, క్రిమిలేయర్ రద్దు, ప్రమోషన్లలో రిజర్వేషన్లపై బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక సంస్థల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యంపై అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా బుధవారం కృష్ణా జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పి.జి.ఆర్.ఎస్. సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా, టౌన్ కమిటీల ఆధ్వర్యంలో ఆయనను కలిసి ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. బీసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మరియు రక్షణ పరంగా వెనుకబడి ఉన్నారని, జనాభా దామాషా ప్రకారం వారికి న్యాయం చేయాలని సందర్భంగా కమిషన్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో శాశ్వత రిజర్వేషన్లు ఇవ్వాలి: శేకుబోయిన సుబ్రహ్మణ్యంఅనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 52 శాతానికి పైగా ఉన్న బీసీల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు సమర్పించిన వినతిపత్రంలో ప్రధానంగా కింది డిమాండ్లను పొందుపరిచినట్లు ఆయన వివరించారు:

రిజర్వేషన్ల పెంపు: 52 శాతం జనాభా కలిగిన బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను 44 శాతానికి పెంచాలి.శాశ్వత రిజర్వేషన్లు: బీసీలకు చట్టసభల్లో శాశ్వత రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి.

క్రిమిలేయర్ రద్దు: కేవలం బీసీలకు మాత్రమే వర్తింపజేస్తున్న 'క్రిమిలేయర్' విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి.

ఉద్యోగాలలో ప్రమోషన్లు: బీసీ ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులలో (ప్రమోషన్లలో) రిజర్వేషన్లు అమలు చేయాలి.

రక్షణ చట్టం: బీసీల రక్షణ కోసం ప్రత్యేకంగా 'బీసీ రక్షణ చట్టాన్ని' తీసుకురావాలి.

కులగణన: దేశంలో, రాష్ట్రంలో చేపట్టే జనగణనలోనే కులగణనను కూడా భాగం చేయాలి.

ఫీజు రీయింబర్స్‌మెంట్: బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి చట్టబద్ధత కల్పించి సకాలంలో నిధులు విడుదల చేయాలి.

కార్పొరేషన్ చైర్మన్ల నియామకం: అన్ని బీసీ కులాలకు కార్పొరేషన్ చైర్మన్లను నియమించి, వారికి పూర్తిస్థాయి నిధులు, అధికారాలు కేటాయించాలి.డెడికేటెడ్ కమిషన్ క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలను వివరించాం. ఈ కమిషన్ నివేదిక ద్వారా బీసీలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం.శేకుబోయిన సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా మరియు టౌన్ కమిటీలకు చెందిన పలువురు ముఖ్య బీసీ నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలిపారు.

## బందరు బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

### మజ్జిగ పంపిణీ చేసిన డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ
### ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### జనసేన పార్టీ ఇంచార్జ్ పిలుపు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

వేసవి కాలంలో పెరిగిపోతున్న ఎండ తీవ్రత, వడగాల్పుల నేపథ్యంలో ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. విజయ పాల డైరీ అధినేత జొన్నల ప్రసాద్ ఆధ్వర్యంలో, బెల్లం టీ స్టాల్ పక్కన ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని జనసేన పార్టీ ఇంచార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ప్రారంభించి, ప్రజలకు, ప్రయాణికులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు.ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు: జాగ్రత్తలు తప్పనిసరిఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుత వేసవిలో ఎండ వేడిమి, వడగాల్పుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మరో వారం, పది రోజుల పాటు ఇదే రీతిలో ఎండల తీవ్రత కొనసాగడమే కాకుండా వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాబట్టి ప్రజలంతా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. బండి రామకృష్ణ, డీసీఎంఎస్ చైర్మన్ప్రజలకు ముఖ్య సూచనలుఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రాకపోవడం మంచిది.రక్షణ చర్యలు: ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే ఎండ వేడిమి నుండి రక్షణ కోసం తలపై టోపీ, గొడుగు ధరించాలి. తప్పనిసరిగా మంచినీళ్ల బాటిల్ వెంట ఉంచుకోవాలి.ప్రత్యేక శ్రద్ధ: పిల్లలు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు మధ్యాహ్న సమయంలో ఎండలో తిరగకుండా నీడపట్టునే ఉండాలి.వడదెబ్బ లక్షణాలు - వైద్య సహాయం:తీవ్రమైన ఎండల వల్ల తలనొప్పి, వాంతులు, నీరసం, తల తిరగడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే సమీపంలోని వైద్యశాలకు వెళ్లి తగిన చికిత్స పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ సేవా కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రముఖ నాయకులు:గడ్డం రాజు, మహమ్మద్ సమీర్, కర్రి మహేష్జొన్నల సూర్య, విన్నకోట శ్రీకాంత్, తోట రాజేష్వడ్డి చిరంజీవి, బొద్దుల పవన్, చలమలశెట్టి రమేష్తోట భాస్కర్, గణేషన్ రామారావువీరితో పాటు చలివేంద్ర నిర్వాహకులు జొన్నల ప్రసాద్ కుటుంబ సభ్యులు, జనసైనికులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## యువ న్యాయవాదుల బార్ ఎగ్జామ్ ను రద్దు చేయాలి

### రద్దయిన పాత చట్టాలపై ప్రశ్నలు అడగడం నిర్వాహకుల నిర్లక్ష్యమే
### లంకిశెట్టి బాలాజీ డిమాండ్



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే యువ న్యాయవాదుల కోసం దేశవ్యాప్తంగా జూన్ 7న నిర్వహించిన "ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్" (AIBE) ను తక్షణమే రద్దు చేయాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. బుధవారం మచిలీపట్నంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రధాన అభ్యంతరాలు - ముఖ్యాంశాలు:రద్దయిన చట్టాలపై ప్రశ్నలా?: దేశవ్యాప్తంగా గత రెండేళ్లుగా పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలు అమలవుతున్నాయి. కానీ, జూన్ 7న జరిగిన పరీక్షలో మాత్రం రద్దయిపోయిన ఐ.పీ.సీ (IPC), సి.ఆర్.పి.సి (CrPC), ఎవిడెన్స్ యాక్ట్ ల నుంచే ప్రశ్నలు అడగడం నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనం.యువ న్యాయవాదులకు అన్యాయం: కొత్త చట్టాలను చదువుకుని పరీక్షకు వెళ్లిన యువ న్యాయవాదులు, పాత చట్టాలపై ప్రశ్నలు రావడంతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.నిర్వాహకులకే అవగాహన లేదా?: దేశంలో మారుతున్న చట్టాల పట్ల యువ న్యాయవాదులకు దిశా నిర్దేశం చేయాల్సిన పరీక్షా బోర్డుకే సరైన అవగాహన లేకపోవడం దురదృష్టకరం.బాలాజీ ప్రధాన డిమాండ్లు:గందరగోళంగా మారిన ప్రస్తుత ఆల్ ఇండియా బార్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలి.ఒకవేళ రద్దు చేయని పక్షంలో, పాత చట్టాల నుండి అడిగిన ప్రశ్నలన్నింటికీ యువ న్యాయవాదులకు పూర్తి మార్కులు (గ్రేస్ మార్కులు) కలపాలి.ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు వెంటనే స్పందించి, ఈ విషయంపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (BCI) తో చర్చలు జరపాలి.

## కూటమి రెండేళ్ల వెన్నుపోటుపై వైఎస్ఆర్ సీపీ నిరసన

### ఈనెల 12న 'చలో మచిలీపట్నం.. జయప్రదం చేయాలని పిలుపు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి




ఎన్నికల హామీలను విస్మరించి రాష్ట్ర ప్రజలను వంచించిన కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 12వ తేదీన మచిలీపట్నంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మచిలీపట్నం వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జి పేర్ని కిట్టు, మాజీ మంత్రి పేర్ని (నాని) నాయకత్వంలో నిర్వహించబోయే చలో మచిలీపట్నం కార్యక్రమానికి ప్రజలు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని వైఎస్ఆర్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఉత్తర మండల రైతు విభాగం అధ్యక్షుడు గడిదేసి రాజు మాట్లాడారు.ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ చెప్పిన మాయమాటలు నమ్మి ఓట్లేస్తే.. అధికారం దక్కాక రెండు సంవత్సరాలు దాటుతున్నా రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటే మిగిలింది.గడిదేసి రాజు, వైఎస్ఆర్ సీపీ రైతు విభాగం అధ్యక్షుడుకూటమి పాలనలో అన్ని రంగాలకూ వెన్నుపోటుఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ సహా మరో 143 వాగ్దానాలు గుప్పించి, ఇప్పుడు వాటి అమలులో కూటమి పూర్తిగా విఫలమైందని గడిదేసి రాజు మండిపడ్డారు. సమాజంలోని ప్రతి వర్గాన్ని ఈ ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు.రైతాంగం & ఆక్వా రంగం పెట్టుబడి సాయం, సబ్సిడీల ఊసే లేదు.విద్య, వైద్య రంగాలు: గత ప్రభుత్వ పథకాలను అటకెక్కించి పేదలకు నాణ్యమైన సేవలను దూరం చేశారు.మహిళా సంక్షేమం: ఉచిత బస్సు ప్రయాణం, 'తల్లీ వందనం' వంటి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి.సామాజిక పెన్షన్లు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇస్తానన్న పెన్షన్ల ఊసే లేదు.యువత & ఉద్యోగులు: నిరుద్యోగ భృతి లేదు, కొత్త ఉద్యోగాల భర్తీ లేదు.పేదల ఇళ్లు: నూతనంగా ఇల్లు నిర్మించుకోవాలనుకునే లబ్ధిదారులను నట్టేట ముంచారు.ప్రజా పక్షాన పోరాటానికి కలిసిరండి!చంద్రబాబు నాయుడు తక్షణమే తన హామీలను గుర్తుతెచ్చుకుని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై మచిలీపట్నం నియోజకవర్గ కేంద్రంలో చేపట్టే ఈ నిరసనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ సీపీ ఉత్తర మండల పార్టీ అధ్యక్షుడు మట్టా నాంచారయ్య, దక్షిణ మండల పార్టీ అధ్యక్షుడు జొన్న రాఘవరావు, మాజీ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గడిదేశి బాలయేసుతో పాటు పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల నిలయంగా తాళ్లపాలెం పంచాయతీ

### వీధిలైట్లు లేవు.. చెత్తాచెదారంతో పాముల భయం
### అడిగితే సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యం..
### తాళం వేస్తామంటున్న గ్రామస్థులు
### మొరపెట్టుకున్న బాధితులు గరికపాటి వెంకటేశ్వరమ్మ, సుబ్బారావు



మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం వస్తే తమ కష్టాలు తీరుతాయని ఆశించిన ఆ గ్రామానికి నిరాశే ఎదురవుతోంది. స్థానిక సచివాలయం అధి కారుల నిర్లక్ష్యం, సిబ్బంది బాధ్యతారాహిత్యంతో కృష్ణా జిల్లా మచిలీపట్నం పరిధిలోని తాళ్లపాలెం పంచాయతీ సమస్యల సుడిగుం డంలో కొట్టుమిట్టాడుతోంది. పారిశుధ్య లోపం, కారుచీకట్లు, అప్రకటిత విద్యుత్ కోతలతో గ్రామ స్థులు నరకయాతన అనుభవిస్తున్నారు.చీకటి సామ్రాజ్యం.. నిలిచిన చెత్త' బండిగ్రామానికి చెందిన గరికపాటి వెంకటేశ్వరమ్మ మీడియాతో మాట్లాడుతూ తమ గ్రామంలో ఎదుర్కొంటున్న నరకాన్ని వివరించారు. మా ఊర్లోకి చెత్త సేకరించే అబ్బాయి అసలు రావడం లేదు. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో దోమలు, ఈగలు పెరిగిపోయి రోగాల బారిన పడుతున్నాం. ఇళ్ల చుట్టూ జంగిల్ పెరిగిపోవడంతో పాములు వస్తున్నాయి. వీధిలైట్లు వెలగక నెల రోజులు దాటిపోయింది. రాత్రి అయితే చాలు ఊరంతా చీకటిమయంగా మారుతోంది. బయటకు రావాలంటేనే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సి వస్తోంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మా ఓట్లతో గెలిపించాం.. మాకే దిక్కులేదు సుబ్బారావు మరో గ్రామస్థుడు సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గెలవడానికి ఒక కార్యకర్తగా తాను రాత్రింబవళ్లు శ్రమించానని గుర్తుచేశారు. కానీ, ప్రభుత్వం మారాక కూడా తమ గ్రామానికి ఒరిగిందేమీ లేదని వాపోయారు. రాత్రి వేళల్లో విపరీతంగా కరెంట్ తీసేస్తున్నారు. చంటిపిల్లలతో రాత్రంతా నిద్రలేకుండా గడపాల్సి వస్తోంది. వీధిలైట్ల గురించి, విద్యుత్ కోతల గురించి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే లేడు. చివరకు మీడియాకు చెబుతామన్నా సచివాలయం సిబ్బందిలో చలనం లేదు అని మండిపడ్డారు.పన్నులు కట్టించుకోవడంలో ఉన్న శ్రద్ధ.. సమస్యలు తీర్చడంలో లేదా?ఇంటి పన్ను కట్టకపోతే మైకుల్లో అనౌన్స్ చేస్తూ పరువు తీస్తున్నారు. ప్రజలమైన మేము కట్టే పన్నుల డబ్బుల నుంచే కదా వీళ్లకు జీతాలు వస్తున్నాయి? మరి సమస్యలపై మాట్లాడటానికి సచివాలయానికి వెళ్తే కనీస మర్యాద లేకుండా సమాధానం చెబుతున్నారు. అసలు మా పంచాయతీకి సెక్రటరీ ఉన్నాడా లేడా? అధి కారులు స్పందించకపోతే సచివాలయానికి తాళం వేసి నిరసన తెలుపుతాం. బాధితులు, తాళ్లపాలెంసచివాలయం ఖాళీ.. అధికారుల పర్యవేక్షణ శూన్యంసచివాలయంలో ఎప్పుడు చూసినా సిబ్బంది సరిగ్గా ఉండటం లేదని, ఉన్నా ప్రజల సమస్యల పట్ల బాధ్యతగా సమాధానం చెప్పడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు సచివాలయం చుట్టూ తిరిగినా సరైన స్పందన కరువైందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు ప్రజాభూమి విజ్ఞప్తితాళ్లపాలెం గ్రామస్థుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే క్లీన్ చేయించి, వెలగని వీధిలైట్లను పునరుద్ధరించాలి. రాత్రి సమయాల్లో అప్రకటిత విద్యుత్ కోతలను అరికట్టి, రక్షణ కల్పించాలి. అలాగే ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్న సచివాలయ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఢిల్లీలో ఎన్డీయే పక్షాల సమావేశానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఢిల్లీ: భారత మండపంలో పవన్ కళ్యాణ్‌ను కలిసిన వల్లభనేని బాలశౌరిఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఎన్డీయే (NDA) పక్షాల సమావేశానికి జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు (ఎంపీ) వల్లభనేని బాలశౌరి హాజరయ్యారు ఈ సందర్భంగా ఇరు నేతలు ప్రస్తుత రాజకీయ పరిణామాలు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారి మధ్య కొద్దిసేపు చర్చ సాగింది.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

## ఆర్టీసీ బస్టాండ్ సిసి రోడ్డు నిర్మాణం



ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం

మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం మొత్తం బురదమయం అవుతున్న సందర్భంలో స్థానికంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణము తన భుజాల మీద వేసుకొని అక్కడ ఉన్న సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న ప్రస్తుత ప్రజా ప్రతినిధులను నాయకులతో కలిసి వారి చొరవతో మండా రాజు ముందుకు వెళ్లి మన ఆర్టీసీ బస్టాండ్ కు 4,77,000 రూపాయలు సిసి రోడ్డు తీసుకురావడం జరిగింది ఈరోజు సంబంధిత ఆర్టీసీ అధికారులు శేషగిరిరావు (డిఈ )కాంట్రాక్టర్ రాజేంద్రప్రసాద్ వారి సిబ్బంది అలాగే స్థానిక మండల టిడిపి మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కరరావు వారి మిత్ర బృందంతో కలసి సిసి రోడ్డు నిర్మాణానికి ముగ్గు పోయటం జరిగింది కాంట్రాక్టర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వారు తెలియజేశారు అలాగే మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆర్టీసీ బస్టాండ్ తుదిమెరుగును దించుకుంటుందని అలాగే మన ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణను తన సొంత ఇంటిలా చూసుకుంటున్న మండా రాజు ని వారు అభినందించారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆస్తులను తన సొంత ఆస్తులాగా చూసుకోవాలని అప్పుడే మనము ముందుకు వెళ్లగలుగుతామని వారు తెలియజేశారు.

## వ్యసనాలు, అప్పులు, అనారోగ్యంతో డాక్యుమెంట్ రైటర్ ఆత్మహత్య

ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు



నూజివీడు పట్టణంలో సంచలనం కలిగించిన సబ్ రిజిస్టర్ ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ షేక్ మహబూబ్ సుభాని ఆత్మహత్య సంఘటన వ్యసనాలు, అనారోగ్య కారణంగానే జరిగినట్లు నూజివీడు రూరల్ సీఐ ఐవీ నాగేంద్ర కుమార్ తెలిపారు. నూజివీడులో ఆయన బుధవారం సాయంత్రం మాట్లాడుతూ ఆత్మహత్య సంఘటన సమాచారం అందగానే ఘటనా స్థలానికి చేరుకున్నామన్నారు. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు విచారించినట్లు చెప్పారు. సుభానికి అప్పులు కూడా ఉన్నాయన్నారు.

## నూజివీడు పట్టణ ఎస్సై1గా లక్ష్మణ బాబు బాధ్యతలు



ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడు పట్టణ ఎస్సై1గా ఎన్ లక్ష్మణ బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. లక్ష్మణబాబు ఇప్పటి వరకు నూజివీడు రూరల్ ఎస్సై1గా విధులు నిర్వర్తించారు. సబ్ఇన్స్పెక్టర్ల బదిలీలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశంతో లక్ష్మణబాబు నూజివీడు రూరల్ స్టేషన్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీపై రావడం జరిగింది. ఎస్సై లక్ష్మణ బాబు మాట్లాడుతూ శాంతిభద్రతలు, మహిళల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు.

## ప్రతి రోజు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

రోజూ క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభించి, సంపూర్ణ ఆరోగ్యం మీ సొంతమవుతుందనీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇమ్మానియేల్ అన్నారు. పోలవరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "యోగాంధ్ర-2026" లో భాగంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద మండల స్థాయి యోగా కార్యక్రమాన్ని యోగా ట్రైనర్ల సమక్షంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయుష్ వైద్యులు ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ, "యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు ఇది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని సమన్వయం చేసే ఒక పురాతన జీవన విధానం. 'యోగ' అనే పదం సంస్కృత ధాతువు 'యుజ్' అంటే 'కలయిక' నుండి వచ్చింది. ఇది వ్యక్తిగత చైతన్యాన్ని విశ్వచైతన్యంతో అనుసంధానం చేస్తుందని" తెలిపారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, "ప్రతిరోజూ యోగా సాధన వలన ఒత్తిడి తగ్గుతుంది, శారీరక దృఢత్వం పెరుగుతుంది, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, శ్వాసకోశ వ్యవస్థ మెరుగుపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, యోగా ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేయని ప్రధాన తపాలా కార్యాలయం



ప్రజాభూమిప్రతినిధి - కూనవరం

మండలంలోని ప్రధాన తపాలా కార్యాలయం లోని ప్రధాన అధికారి (పోస్ట్ మాస్టర్) వారు బదిలీపై వెళ్లడంతో కొత్తగా బాధ్యతలు తీసుకున్న వారు గత కొద్ది రోజుల నుండి తరచూ తపాలా శాఖ కార్యాలయంలో ఏదో ఒక సాగుతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు నేడు తపాలా కార్యాలయంలో ప్రధానాధికారి లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారు ఎండ శాతం లెక్కచేయకుండా మళ్ళీ వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది సంబంధిత ప్రధాన కార్యాలయంలో ప్రధానాధికారి లేని వెడల క్రింద సిబ్బందికి తమ బాధ్యతలను అప్పజెప్పి వెళ్లాల్సిన ప్రధాన అధికారి నేడు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది తపాలా ప్రధాన అధికారి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# టీడీపీ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే అభివృద్ధి, ఎన్టీఆర్ అంటే సంక్షేమం

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ప్రజలకు నమ్మకం, చంద్రబాబు పేరు వినగానే అభివృద్ధి గుర్తుకు వస్తుందని, స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) పేరు చెబితే సంక్షేమం గుర్తుకొస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆత్రేయపురం మండలం వాడపల్లిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, గత రెండేళ్లలో కొత్తపేట నియోజకవర్గంలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.



నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అన్ని రంగాల్లో వేగవంతమైన పురోగతి సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా లొల్లలాకుల ఆధునీకరణ పనులు, వాడపల్లి దేవస్థానం అభివృద్ధి, పర్యాటక రంగ ప్రోత్సాహక చర్యలు, విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు, ఎంఎస్ఎంఈల ద్వారా పారిశ్రామిక వాడల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీలు, వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ పనుల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు భరోసా, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మెగా డీఎస్సీ, ముఖ్యమంత్రి

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

సహాయనిధి వంటి సంక్షేమ కార్యక్రమాలపై లబ్ధిదారులను నేరుగా అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలు పొందుతున్న ప్రయోజనాలను గుర్తించి, వాటి అమలును మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల అవసరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్ పై మండల స్థాయి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ప్రతి నెల రెండవ బుధవారం నిర్వహించే మండల సమావేశంలో భాగంగా తాళ్లపూడి మండల కేంద్రంలో బుధవారం సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) పై మండల స్థాయి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధా దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ సర్ ప్రక్రియ 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడుతుందని, చివరిసారిగా 2002లో నిర్వహించగా ప్రస్తుతం 2026లో మరోసారి చేపడుతున్నట్లు తెలిపారు. 2002 ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను సరిపోల్చి వలస వెళ్లిన వారు, ఆచూకీ లేని వారు, మరణించిన వారు, నకిలీ ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. అదే సమయంలో 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లను, గతంలో జాబితాలో చేరని అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చడం కూడా సర్ లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి బూత్ లెవల్ ఇన్‌చార్జి, బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకొని ప్రతి ఓటరును తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీ సభ్యులు, బూత్ లెవల్ ఏజెంట్లు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఆర్ పురంలో జరిగిన టీడీపీ మండల ముఖ్య సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాలకు, రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ప్రతినెల రెండో బుధవారం నిర్వహించాల్సిన టీడీపీ మండల ముఖ్య సమావేశంనీ విఆర్ పురం టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ ఇంటివద్ద నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మొదటి బుధవారం జరిగిన యూనిట్లు వారీగా జరిగిన సమావేశాల్లో పలు రకాల సమస్యలపై, రెండవ బుధవారం మండల సమావేశంలో తెలియపరచారు. కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ వెన్నంటూ ఉంటూ అండగా ఉంటుందని తెలియపరిచారు. అలానే పోలవరం నిర్వాసితుల సమస్యలపై చర్చించారు, పెద్దమట్టపల్లి టు నర్సింగపేట ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం కొరకై చర్చా, మండల కేంద్రంలో రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు పంపిణీ గురించి ప్రస్తావించారు. జూలై ఆగస్టు నెలలో వచ్చే వరదల గురించి



ముందస్తు చర్యలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 1వ యూనిట్ ఇన్చార్జ్. బోర్ర నరసింహారావు, 2వ యూనిట్ ఇంచార్జ్ ముత్యాల చంద్ర శేఖర్, 3వ యూనిట్ ఇంచార్జ్ సవలం రాజేంద్రప్రసాద్, 4వయూనిట్ ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, సీనియర్ నాయకులు కోట్ల బాలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్. వడ్డిగూడెం ఆలయ కమిటీ చైర్మన్ బోర్ర ఆదినారాయణ. బూత్ ఇన్చార్జ్ రేపు సింహాచలం, టీడీపీ కన్వీనర్ ఆకోజు భాగ్యలక్ష్మి, హై స్కూల్ చైర్మన్ ముత్యాల శంకరరావు. టిడిపి ఎమ్మార్పీఎస్ నాయకులు మోదుగు. వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు బోర్ర సూరి, అప్పాజీ, బూత్ కన్వీనర్ ఆకోజ్ రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో మంత్రి సుభాష్‌చే చెత్తను సేకరించే ట్రై సైకిళ్లు పంపిణీ

- ఇరుకు సందుల్లో చెత్త సేకరణకు ట్రై సైకిల్ ఉపయోగం
- తడి పొడి చెత్త సేకరణతో గ్రామాల శుభ్రం ఆరోగ్యం పదిలం
- సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికిన ఎంపిడివో రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

కాజులూరు మండల పరిధిలోని గల గ్రామాల్లో చెత్త సేకరణ కోసం ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన మూడు చక్రాల రిక్షాలు తోపాటు చెత్త బుట్టలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదగా అందజేశారు. ఈమేరకు బుధవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈకార్యక్రమం జరిగింది. ఈ మూడు చక్రాల రిక్షా (ట్రై సైకిల్స్) గ్రామ పంచాయతీల్లో డోర్-టు-డోర్ చెత్త సేకరణకు ఇవి ప్రధాన ఆధారంగా ఉపయోగించుకోవచ్చు అని మంత్రి సుభాష్ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుకైన వీధులు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాక్టర్లు వెళ్లలేని చోట్లకు ఇవి సులభంగా చేరుకుంటాయని అదేవిధంగా ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయ



కుండా చెత్త బుట్టలను ఉపయోగించి ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తగా విడి విడిగా సేకరించడం ద్వారా గ్రామాలు శుభ్రంగా, ప్రజలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చెత్తను తిరిగి రీ సైక్లింగ్ చేయడానికి, ఎరువులుగా మార్చడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి సుభాష్ ఈసంధర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. రాంబాబు , తహసిల్దార్ జి.ఆర్.ఠాగూర్ , డిప్యూటీ యం.పి.డి.ఒ యం. సత్యనారాయణ మూర్తి, ఆర్. పద్మలత, ఎ.ఒ వి.అశోక్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది. పలు గ్రామ సచివాలయాల కార్యదర్శులు క్లాప్ మిత్రలు తదితరులు హాజరయ్యారు .

## వైద్య ఖర్చులకే మానవతా ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

పాము కాటుతో కాలికి ఇన్ఫెక్షన్ అయ్యి మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న తాళ్ళపూడి గ్రామ వాసి ఒంటరి మహిళ పసుపులేటి వెంకటలక్ష్మికు మానవత సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తంలో విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పెడుతుందని తెలిపారు. అప్పన వీరహనుమంతురావు మాట్లాడుతూ కష్టాల్లోనూ ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి గారి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి శ్రీనివాస్, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతు రావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, కొప్పాక వెంకటేశ్వరరావు, భుక్యా శ్రీను, భుక్యా సోమేశ్వరి, చెరుకూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం

### రైతులకు ఖేత్ బచావో అభియాన్ ద్వారా అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి - అగిరిపల్లి

అగిరిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఉషాకుమారి మాట్లాడుతూ, జూన్ 1 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా పొలం సంరక్షణ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను సమతుల్యంగా వినియోగించడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సేంద్రియ, జీవ ఎరువుల వినియోగంతో రసాయన ఎరువుల అవసరం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు కూడా తగ్గుతాయని, పచ్చిరొట్ట ఎరువులను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. రైతులందరూ రైతు నమోదు వేదికలో పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు రైతు సేవల దరఖాస్తు వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలను తెలుసుకోవాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి జె. భవాని ఎరువుల పంపిణీ, రైతు సంక్షేమ పథకాలు, వ్యవసాయ యాంత్రీకరణ తదితర ప్రభుత్వ కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## మామిడి తోటల్లో నవధాన్యాల సాగుతో భూసారం పెంపు.. ప్రకృతి వ్యవసాయానికి బలోపేతం



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం సీతారాంపురం గ్రామంలో (కౌలు రైతు )బొలిగర్ల సాంబశివరావు బుధవారం 10 ఎకరాల మామిడి తోటలో పీఎండీఎస్ నవధాన్యాల విత్తనాలు చల్లారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి. వెంకటేష్ ఆదేశాలు, డివిజనల్ ఇన్‌చార్జి ఎన్ఎఫ్ఏ సి. హెచ్. పద్మనాభం సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నవధాన్యాల సాగు వల్ల భూమి పచ్చదనంతో కప్పబడి కలుపు మొక్కల నియంత్రణ, సేంద్రియ కార్బన్ పెరుగుదల, భూసారం మెరుగుదల, నీటి నిల్వ సామర్థ్యం వృద్ధి చెందుతాయని తెలిపారు. అలాగే పురుగులు, తెగుళ్ల ప్రభావం తగ్గడంతో పాటు జీవవైవిధ్యం పెరిగి పంటల దిగుబడి, నాణ్యత మెరుగుపడి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని వివరించారు. బాలాజీ, వడ్డీ కాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నీటితోట్టి బీటలు పడటంతో మూగజీవాల గొంతులు ఎండుతున్నాయి

ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.



మండలంలోని రేఖపల్లి పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో ఇండియన్ గ్యాస్ గోడం దగ్గరలో ఉన్న బోరింగ్ దగ్గర పశువులకు నీళ్లతోట్టి నిర్మించారు, అనిటితొట్టి బీటలు పడటంతో, మూగజీవాల గొంతులు ఎండుతున్నాయి. ఈ సందర్భంగా స్తానిక రైతు మోడెం నరేష్ మాట్లాడుతూ నిర్మించిన పశువుల నీటితోట్టిని ఎంత క్వాలిటీ అంటే కనీసం ఒక బింద నీళ్ళు కూడా అందులో ఆగే పరిస్తితి లేదని, మొత్తం బీటలు బాసి చుక్క నీళ్లు కూడా ఆగకుండా మొత్తం లీక్ అవుతున్నాయని, దాహం తీర్చాల్సిన నీళ్ల తోటి ఖాళీగా దర్శనమిస్తుంది దాని అనుకొని బురద నీళ్లు పశువులు తాగాల్సి వస్తుందనీ, దీనివలన మూగజీవాలకు అనేక వింత రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయనీ కనుక తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఈ నీళ్లతోట్టిలను పశువులకి ఉపయోగపడేలా పరిష్కరించాలని స్తానిక రైతులు, రైతు మోడెం నరేష్ సంబంధిత అధికారులను కోరారు.

# స్థానిక సంస్థల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యంపై అంకిత కమిషన్ క్షేత్రస్థాయి పరిశీలన

- మచిలీపట్నంలో వినతులు, సూచనలు స్వీకరించిన కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా
- హాజరైన కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్
- రాజకీయ రిజర్వేషన్లు పెంచాలని, కులగణన చేపట్టాలని బీసీ సంఘాల డిమాండ్



ప్రజాభూమి బ్యూరో – కృష్ణాజిల్లా

స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రాజకీయ ప్రాతినిధ్యం, రిజర్వేషన్ల ప్రభావం, వారి సామాజిక–ఆర్థిక పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంకిత (డెడికేటెడ్) కమిషన్ ముమ్మరంగా అభిప్రాయ సేకరణ చేపట్టింది. బుధవారం ఉదయం మచిలీపట్నం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార సమావేశ మందిరంలో వివిధ వర్గాల నుంచి కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేరుగా వినతిపత్రాలు, లిఖితపూర్వక నివేదికలను స్వీకరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీసీ సంఘాలు, సామాజిక సంస్థలు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను కమిషన్ ముందు ఉంచారు. అందిన వినతులను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా స్పష్టం చేశారు. అనంతరం ఆయన క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం కంకిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. ముదిరాజ్ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొమటి శ్రీనివాసరావు చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. ముదిరాజ్ కులస్తులకు జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. ప్రస్తుతం ఉన్న బీసీ–డీ గ్రూపు నుంచి బీసీ–ఏ గ్రూపులోకి మార్చాలి. ఉచిత విద్య, భూమి, ఉచిత విద్యుత్, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు.. 'ముదిరాజ్ కార్పొరేషన్' ఏర్పాటు చేసి రుణాలు, బ్యాటరీ వాహనాలు అందించాలి. 2. 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలి: బీసీ సంక్షేమ సంఘం. బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రమణ్యం కమిషన్ చైర్మన్‌ను కలిసి పలు ప్రతిపాదనలు చేశారు. చట్టసభల్లో బీసీలకు శాశ్వత రిజర్వేషన్లు ఇవ్వాలి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 44 శాతానికి పెంచాలి. క్రీమీ లేయర్ విధానాన్ని రద్దు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలి. బీసీల రక్షణ చట్టం, కుల గణన, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు చట్టబద్ధత కల్పించాలి. బీసీ కులాలకు కార్పొరేషన్ చైర్మన్ల నియామకం చేపట్టాలి. బైండ్ల కుల ధ్రువీకరణ పత్రాల జారీ సులభతరం చేయాలి. ఏపీ బైండ్ల సంఘం ప్రతినిధులు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వినతిపత్రం ఇచ్చారు. గతంలో ఎస్సీ కమిషనర్‌గా ఉన్న సమయంలో బైండ్ల కులానికి ప్రత్యేక గుర్తింపు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 8 లక్షల మంది బైండ్ల కులస్తుల పిల్లల విద్య, ఉద్యోగాల కోసం ఎస్సీ బైండ్ల కుల ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా జారీ చేయాలని, పాత సర్టిఫికెట్ల మార్పిడి ప్రక్రియను సులభతరం చేసేలా అధికారులకు సిఫార్సు చేయాలని కోరారు. నూర్‌బాషా/దూదేకుల వర్గాన్ని బీసీ–ఏ లోకి మార్చాలి. ఏపీ రాష్ట్ర నూర్‌బాషా/దూదేకుల సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ షేక్ బాలాజీ కమిషన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన నూర్‌బాషా/దూదేకుల వర్గాన్ని బీసీ–బీ నుంచి బీసీ–ఏ (అత్యంత వెనుకబడిన వర్గం)లోకి మార్చాలి. అంతరించిపోతున్న సంప్రదాయ వృత్తుల రక్షణకు ప్రత్యేక ఆర్థిక సహాయం, సబ్సిడీ రుణాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వాలి. స్థానిక సంస్థలు, రాజకీయ వేదికల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. ఈ సమావేశంలో డీఆర్వో (ఇన్‌చార్జి) పి పోతురాజు, జిల్లా బీసీ సంక్షేమ సాధికారిత అధికారి జి. రమేష్, జడ్పీ సీఈవో డాక్టర్ జే అరుణ, డిపిఓ ధనలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్రబాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షేక్ షాహిద్ బాబు, మచిలీపట్నం నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఎంపీడీవోలు మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొత్తపేట ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన జీవీవీ సత్యనారాయణ

ఆర్డీఓని కలిసి అభినందనలు తెలిపిన టీడీపీ నాయకులు.



ప్రజాభూమిప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన జీవీవీ సత్యనారాయణను బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు సాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. జీవీవీ సత్యనారాయణ గతంలో కూడా కొత్తపేట ఆర్డీవోగా విధులు నిర్వహించి ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులకు సుపరిచితులైన అధికారి అని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన ఆయన తిరిగి కొత్తపేటకు బదిలీపై రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, ధర్నాల రామకృష్ణ, మిద్దె ఆదినారాయణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ, గుబ్బల మూర్తి తదితరులు పాల్గొని ఆర్డీవోకు అభినందనలు తెలియజేశారు.

## కళా వేదిక ప్రాంతం వద్ద ఇంత అపరిశుభ్ర వాతావరణమా?

- పారిశుద్ధ్యం సిబ్బంది నిర్లక్ష్యంపై దుర్గగుడి ఈవో శీన నాయక్ ఆగ్రహం
- పారిశుధ్యం పై ఇక ప్రతివారం నివేదిక ఇవ్వాలని ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి – విజయవాడ

పవిత్రమైన ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు అత్యంత పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం కల్పించడమే ప్రథమ ప్రాధాన్యత అని ఆలయ కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆయన ఆలయ ప్రాంగణాల్లో పారిశుద్ధ్య (శానిటేషన్) నిర్వహణ తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. రాజగోపురం ప్రాంగణం, మహా మండపం మెట్ల మార్గం, ప్రధాన ఆలయ పరిసరాల్లోని ఉపాలయాల ప్రాంగణాలన్నింటినీ పూర్తి స్థాయిలో పరిశీలించారు భక్తులు నడిచే క్యూ లైన్లు, మెట్ల మార్గాల పక్కన పాత మ్యాట్లు, వాడేసిన పైపులు, ఇనుప వస్తువులు మరియు ఇతర వ్యర్థ సామాగ్రి ఎక్కడికక్కడ పడి ఉండటాన్ని గమనించారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఇంజినీరింగ్,శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు భక్తుల కంటికి ఏమాత్రం అసౌకర్యం కలగకుండా, ఆ వ్యర్థాలన్నింటినీ తక్షణమే అక్కడి నుండి తరలించి, ఆయా ప్రాంతాలను కెమికల్స్ మరియు నీటితో పూర్తిగా కడిగి శుభ్రం చేయాలని ఆదేశించారు. ఉపాలయాల ప్రాంగణాలలో భక్తులు విశ్రాంతి తీసుకునే చోట నిరంతరం పారిశుద్ధ్య కార్మికులు అందుబాటులో ఉండాలని, డస్ట్ బిన్లను ఎప్పటికప్పుడు ఖాళీ చేయాలని ఈవో ఆదేశించారు. ఆలయంలో పరిశుభ్రతను చూసి మానసిక ప్రశాంతత పొందాలి. క్యూ లైన్లలో కానీ, మెట్ల మార్గంలో కానీ ఎక్కడా చెత్తాచెదారం కనిపించకూడదు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు ఉంటాయి" అని ఈవో హెచ్చరించారు. ఇకపై ప్రతి వారం పారిశుద్ధ్య నిర్వహణపై తనకు నివేదిక సమర్పించాలని శానిటేషన్ విభాగాన్ని ఆదేశించారు.

## దివ్యాంగులకు అండగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్

- దివ్యాంగుల ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- వృత్తి నైపుణ్యం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలి
- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం



దివ్యాంగులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అన్నివేళలా అండగా ఉంటుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం నియోజకవర్గంలో దివ్యాంగులకు భరోసా ఇచ్చారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం టౌన్ హాల్‌లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవంలో సత్యం పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా ఇతర అవకాశాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సరైన శిక్షణ, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం ఉంటే దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచి విజయాలను సాధించగలరని పేర్కొన్నారు.ఫౌండేషన్ ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా దివ్యాంగుల సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పాల్గొనే దివ్యాంగులు వివిధరంగాల్లో ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు, చిన్న స్థాయి వ్యాపారాలు ప్రారంభించి స్వావలంబన సాధించగలరనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఏడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణలో ఎస్ డబ్ల్యు ఎ టి అనాలిసిస్, ఫైనల్ థెరపీ, సాఫ్ట్ థెరపీ, విఐఎం బ్లిస్ట్ థెరపీ, వ్యాపార నిర్వహణలో మెళకువలు, వ్యక్తిత్వ వికాసం మరియు ఆత్మవిశ్వాస పెంపు అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.దివ్యాంగుల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది అని, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు ఎంవీఆర్ గ్రూప్ వినూత్న అడుగు




ప్రజాభూమి ప్రతినిధి – వీ.కోట:

పి–4 కార్యక్రమంలో భాగంగా మహిళల ఆర్థిక సాధికారత, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా ఎంవీఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్స్ ఆధ్వర్యంలో "ఉచిత శిక్షణ – ఉపాధి కల్పన" కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె. లలిత కుమారి మాట్లాడుతూ, మహిళలు ఇంటి వద్దనే శిక్షణ పొంది చేతివృత్తుల ఆధారంగా ఉపాధి పొందడం ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాభివృద్ధితో పాటు సమాజాభివృద్ధికి కూడా దోహదపడగలరని అన్నారు. ప్రతి మహిళ తన సొంత కాళ్లపై నిలబడి ఆత్మవిశ్వాసంతో జీవించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంవీఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్స్ వ్యవస్థాపకుడు మొల్లేటి వెంకటరావు మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళలకు వివిధ చేతివృత్తులపై ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి ఇంటి వద్దే ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, తయారీకి అవసరమైన ముడిసరుకును సంస్థ అందజేసి, వారు తయారు చేసిన ఉత్పత్తులను తిరిగి సంస్థే మార్కెటింగ్ చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి ద్వారానే గ్రామాలు, పట్టణాలు మరియు రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – అనంతపురం




నందమూరి అందగాడిగా తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుని, ప్రజానాయకుడిగా హిందూపురం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, తండ్రికి తగ్గ తనయుడిగా సేవా మార్గంలో ముందుకు సాగుతున్న మా అన్నయ్య పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను బుధవారం అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించాము. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తూ, ప్రజాసేవతో పాటు సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్న బాలయ్య బాబు కోట్లాది తెలుగు ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా బాలయ్య బాబుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, ఆనందాలు, విజయాలతో నిండి ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బంధువుకు రాజా, లవ్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ దర్శకుడు భారతీరాజా మృతి చలనచిత్ర రంగానికి తీరని లోటు

- సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి
- గ్రామీణ చిత్రాలకు ప్రాణం పోసిన 'దర్శక శిఖరం' భారతీరాజా అని మంత్రి దుర్గేష్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

ప్రముఖ దర్శకులు భారతీరాజా మరణం భారతీయ చలనచిత్ర రంగానికి తీరని లోటు అని మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ.. గ్రామీణ నేపథ్య చిత్రాలకు సరికొత్త ప్రాణం పోసిన మహోన్నత దర్శకుడు భారతీరాజా అని కొనియాడారు.ఎందరో నూతన నటీనటులను, సాంకేతిక నిపుణులను సినీ పరిశ్రమకు పరిచయం చేసిన 'దర్శక శిఖరం' భారతీరాజా అన్నారు. చిత్రసీమలో ఒక అద్భుత శకం ముగిసిందని, ఆయన మరణంతో చలనచిత్ర పరిశ్రమ ఒక గొప్ప మార్గదర్శకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'సినిమా అంటే కేవలం గ్లామర్ కాదు.. అచ్చమైన మట్టి వాసన' అని నిరూపించిన సృజనశీలి భారతీరాజా అని గుర్తుచేసుకున్నారు. తరాలు మారినా తెలుగు, తమిళ ప్రేక్షకుల గుండెల్లో భారతీరాజా ముద్ర చెరిగిపోనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ భగ వంతున్ని ప్రారంభించారు

## కూటమిది ప్రజారంజక పాలన



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహించిన రావుల పాలెం మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో కూటమి పాలనపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పి శెట్టి ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తోందని పేర్కొన్నారు. గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్‌రాజు, జక్కంపూడి బాలాజీ, గురవయ్య నాయుడు, పోలవరపు శ్రీనివాస్, పసుపులేటి రాధాకృష్ణ, మానే ప్రసాద్, పడాల బుల్లి కొండారెడ్డి, చిట్టూరి శ్రీను, కుసుమే సురేష్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం, ఎన్నికల సన్నద్ధతపై మండల టీడీపీ సమావేశ నిర్వహణ : తొండూరు మండల టిడిపి ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి

ప్రజాభూమి – పులివెందుల



తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి నివాసంలో మండల పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, కార్యకర్తల సమన్వ యం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై నాయ కులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మండ లంలోని వివిధ గ్రామాల్లో హౌసింగ్, తాగునీటి సరఫరా, గ్రావెల్ రోడ్ల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన సమస్యలను సమీక్షించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని గండికోట జలాశయం నుంచి పైడిపాలెం రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసి స్టోరేజ్ ను పెంచాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సాగునీటి అవసరాలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు.రానున్న ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని, బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని సమావేశంలో సూచించారు. ముఖ్యంగా బీఎల్‌ఏలు ఓటరు జాబితాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలలో కీలక పాత్ర పోషించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంలో అప్రమత్తంగా వ్యవహరించాలని నాయకత్వం సూచించింది.పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి మార్గదర్శకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకు లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొండూరు, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ కంచిరెడ్డి, గంగయ్య ,క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్‌లు బుత్ కమిటీల కన్వీనర్లు, మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.